జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 4 జనవరి 2026 | సంపుటి: 18 | సంచిక: 300 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత ఋతువు , సూర్యోదయం : 06:41 AM , సూర్యాస్తమయం : 06:07 PM. దిన ఆనందాది యోగము : ధ్వజ యోగము, ఫలితము: కార్యజయం , స్త్రీ సౌఖ్యము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

- ప్రభుత్వ తీరుపై మండిపడ్డ తలసాని
- దమ్ముంటే హైదరాబాద్ పేరు మార్చాలని డిమాండ్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): హైదరాబాద్ మహా నగరాన్ని అడ్డగోలుగా విభజిస్తున్నారని అసెంబ్లీలో బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్

మిగతా1 2లో..

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

- సవరణ బిల్లును ఆమోదించిన తెలంగాణ అసెంబ్లీ
- బిల్లుల ఆవశ్యకతను వివరించిన మంత్రి సీతక్క

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయం తీసుకుంది. పంచాయతీరాజ్ చట్టంలోని 21వ

మిగతా 2లో..

# ప్రజలకు వాస్తవాలు తెలియాలి

తెలంగాణలో ప్రస్తుతం పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ వివాదం తారా స్థాయికి చేరింది. దీనిపై బీఆర్ఎస్ , కాంగ్రెస్ ల మధ్య మాటల యుద్ధం నడుస్తొంది. ఇప్పటికే కేసీఆర్ పాలమూరు ప్రాజెక్ట్ ల విషయంలో కాంగ్రెస్ పూర్తిగా నెగ్లిజెన్సీగా ప్రవర్తించిందని ఆరోపణలు చేశారు. దీనిపై రంగంలోకి దిగిన సీఎం రేవంత్ ఇటీవల పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్ట్ ల విషయంలో మాజీ సీఎం కేసీఆర్ , హరీష్ రావులను ఉరితీసిన తప్పులేదన్నారు. కేసీఆర్ ను కసబ్ తో పోల్చారు.ఈ వ్యాఖ్యలతో తెలంగానలో మరోసారి నీళ్ల మంటలురాజుకున్నాయి. ఇక తెలంగాణ లో అసెంబ్లీ సమావేశాలు నడుస్తున్నాయి.

- కృష్ణా జలాలపై చర్చకు తెరలేపింది కేసీఆర్
- కేసీఆర్ సభకు రాకుంటే ప్రజలకు తీవ్రనష్టం
- ఏపీకి ఆయుధంగా కేసీఆర్ సంతకం
- సీఆర్ తెలంగాణకు మరణశాసనం రాశారు
- రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి పోరాడాలి
- చచ్చినా, బతికినా తెలంగాణ కోసమే
- తెలంగాణ నీటి హక్కుల కోసం పోరడతాం
- తెలంగాణ ప్రజలకు మేలు చేయాలనేదే నా సంకల్పం
- చిన్న వయసులోనే నాకు దేవుడిచ్చిన మంచి అవకాశం
- కృష్ణా నది ప్రాజెక్టులపై చర్చకు పిలిచాం
- సెంబ్లీకి వచ్చి సలహాలు ఇస్తారని భావించాను
- కానీ కేసీఆర్ మాత్రం సభకు రాలేదు
- రెండేళ్లుగా సభకు రాకపోవడం విచారకరం
- రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై స్వల్పకాలిక చర్చ
- ఎమ్మెల్యేల ప్రవర్తనపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్



హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నదీ జలాల గురించి మాట్లాడితే, ఆయన సభకు వచ్చి రాష్ట్రానికి ఉపయోగపడే సలహాలు ఇస్తారని భావించానని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. నదీ జలాలపై కేసీఆర్ మాట్లాడిన వెంటనే అసెంబ్లీలో చర్చకు పెట్టామని, కానీ ఆయన మాత్రం సభకు రాలేదని అన్నారు. శాసనసభలో 'నీళ్లు-నిజాలు'పై జరిగిన స్వల్పకాలిక చర్చలో భాగంగా ముఖ్యమంత్రి మాట్లాడారు . కృష్ణా నది ప్రాజెక్టులపై ప్రజలకు వాస్తవాలు తెలియవాల్సి ఉందని ఆయన అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో, గత పదేళ్లలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాకు అన్యాయం జరిగిందని తెలిపారు. అందుకే అనుభవం కలిగిన నాయకుడిగా కేసీఆర్ సభకు వచ్చి సలహాలు, సూచనలు చేస్తారని భావించానని అన్నారు. బయట సభల్లో, కార్యాలయాల్లో మాట్లాడే మాటల కంటే అసెంబ్లీలో మాట్లాడే మాటలకు విలువ ఉంటుందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవడం విచారకరమని ఆయన అన్నారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినా కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారని తెలిపారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకపోతే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కృష్ణా జలాలపై చర్చను తెరపైకి తెచ్చిందే కేసీఆర్ అని గుర్తుచేశారు. కానీ ఆయనకు చట్టసభలంటే చిన్నచూపు అని విమర్శించారు. ఎంతో అనుభవం ఉన్న మాజీ సీఎం కేసీఆర్

మిగతా 2లో..

## బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

- శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా తరలింపు
- రోజుకు 13 టీఎంసీల నీరు తరలించుకుపోయిన ఏపీ
- పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పట్టించుకోని బీఆర్ఎస్
- చోద్యం చూస్తూ కూర్చున్న నాటి సీఎం కేసీఆర్
- కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చలో మంత్రి ఉత్తమ్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): బిఆర్ఎస్ హయాంలోనే ఎపి నీటి దోపిడీ జరిగిందని, అందుకు నాటి సిఎం కెసిఆర్ చూస్తూ ఊరుకున్నారని అసెంబ్లీలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శ్రీశైలం బ్యాక్ వాటర్ నుంచి అక్రమంగా నీరు తరలిస్తుంటే బీఆర్ఎస్ సర్కారు చోద్యం చూసిందన్నారు. ఏపీ ప్రభుత్వం రోజుకు 13 టీఎంసీలు తరలించుకుపోయేలా ప్రాజెక్టును విస్తరించింది.

మిగతా 2లో..



## పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం



హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): పేద, బడుగు వర్గాలు ఆత్మగౌరవంతో జీవించడమే ప్రభుత్వ లక్ష్యమని డిప్యూటి సిఎం భట్టి విక్రమార్క తేల్చిచెప్పారు. పార్టీలు, వర్గాలకు అతీతంగా అర్హులందరికీ గృహ జ్యోతి వర్తిస్తుందన్నారు. తెలంగాణ అసెంబ్లీలో ప్రశ్నోత్తరాల సమయంలో రాష్ట్రంలోని వివిధ అంశాలపై

మిగతా 2లో..

- అర్హులందరికీ గృహ జ్యోతి పథకం వర్తింపు
- అసెంబ్లీలో డిప్యూటి సీఎం భట్టి వెల్లడి
- అందెశ్రీ కుటుంబానికి ప్రభుత్వం అండ
- కొడుకుకు ప్రభుత్వం ఉద్యోగం కల్పిస్తాం
- అసెంబ్లీలో సవరణ బిల్లు ప్రవేశపెట్టిన భట్టి

## ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా..?

- రోడ్లు గుంతలు, ప్రమాదాలపై చర్యలేవి?
- పొన్నం ప్రభాకర్ పై మండలి చైర్మెన్ గుత్తా ఫైర్

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): మంత్రి పొన్నం ప్రభాకర్ పేరును ప్రస్తావిస్తూ, మంత్రి గారూ.. నావి కూడా రెండు మూడు సలహాలు వినండి . రాష్ట్రంలో మేజర్ యాక్సిడెంట్స్ కావడానికి కారణం ఆర్ అండ్ బి రోడ్లపైన గుంతులు అంటూ మొదలుపెట్టారు. ఇంతలో పొన్నం కల్పించుకుని మీ జిల్లా మంత్రికి క్లాస్ పీకండి అంటుండగా,ఇది అసెంబ్లీ కాబట్టి చెబుతున్నానంటూ సమాధానమిస్తూ కొనసాగించారు

మిగతా 2లో..

## అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

గత పదేళ్లలో ఇళ్ల నిర్మాణంలో నిర్లక్ష్యం

అసెంబ్లీలో మంత్రి పొంగులేటి వెల్లడి



హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై

మిగతా 12లో..

## వెనెజులాపై అమెరికా దాడి

- వెనెజులా రాజధాని కరాకస్ పై భీకర దాడులు
- అమెరికా చెరలో వెనిజులా అధ్యక్షుడు మదురో
- భీకర దాడులతో మదురోను అదుపులోకి తీసుకున్న అమెరికా
- వెల్లడించిన అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్
- బంధించే ఆపరేషన్ ను లైవ్ లో వీక్షించాను
- ఆపరేషన్‌ను లైవ్‌లో వీక్షించినట్లు తెలిపిన ట్రంప్
- భగ్గుమన్న రష్యా, ఇరాన్, క్యూబా దేశాలు
- ఇది సార్వభౌమాధికారంపై దాడిగా అభివర్ణణ
- ఐరాస సమావేశం ఏర్పాటు చేయాలని డిమాండ్

కరాకస్,జనవరి3(ప్రజాజ్యోతి): అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. వెనెజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను, ఆయన భార్య సిలియా ఫ్లోరెస్ ను అమెరికా దళాలు బందీలుగా పట్టుకున్నాయని వెల్లడించారు. శనివారం జనవరి 3, 2026 తెల్లవారుజామున వెనెజులాపై అమెరికా నిర్వహించిన భారీ సైనిక దాడిలో భాగంగా ఈ పరిణామం చోటుచేసుకుందని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై భారత కాలమానం ప్రకారం

మిగతా 12లో..



## కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

- ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు
- పలు అభివృద్ధిపనులకు పవన్ శంకుస్థాపన
- పోటీచేయడం అలవాటు చేసుకోవాలి
- గెలుపోటములు సహజమైనవని గుర్తించాలి
- కార్యకర్తలతో భేటీలో పవన్ కళ్యాణ్



జగిత్యాల,జనవరి3(ప్రజాజ్యోతి): జిల్లాలో నిర్వహించిన జనసేన నాయకులు, కార్యకర్తల సమావేశంలో పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజకీయాల్లో గెలుపు,ఓటములు సహజమని, అయితే పోటీ చేయడం అలవాటు చేసుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. రాజకీయ జీవితంలో తనకు పోరాట పటిమ, చైతన్యం, తెగింపు అన్నీ తెలంగాణ నుంచే వచ్చాయని పవన్ కళ్యాణ్ వెల్లడించారు. తెలంగాణ నేల తనకు పోరాడే ధైర్యాన్ని ఇచ్చిందని, ఈ ప్రాంత ప్రజల స్ఫూర్తే తనను ముందుకు నడిపించిందని చెప్పారు. అంజన్న సన్నిధి తనను కాపాడిందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు.

మిగతా 12లో..

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

ఎదురు కాల్పుల్లో 12మంది నక్సల్స్ హతం

రాయపూర్,జనవరి3(ప్రజాజ్యోతి): ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో మరో భారీ ఎన్‌కౌంటర్ జరిగింది. శనివారం మావోయిస్టులకు, భద్రతా బలగాలకు మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. ఈ ఘటనలో 12 మంది మావోయిస్టులు తమ ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మృతుల్లో కొంటా ఏరియా కమిటీ కార్యదర్శి మంగడు ఉన్నారు. ఘటనా స్థలం నుంచి ఏకే-47, ఇన్సాస్ రైఫిల్స్, ఇతర

మిగతా 12లో..

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

పోలీసు తనిఖీల్లో పట్టుబడ్డ సుధీర్ రెడ్డి

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): నగరంలోని నానక్‌రామ్‌గూడలో శనివారం ఈగల్ టీమ్ ప్రత్యేక తనిఖీలు నిర్వహించింది. ఈ సోదాల్లో బీజేపీ జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి కుమారుడు సుధీర్‌రెడ్డి డ్రగ్స్ తీసుకున్నట్లు అధికారులు గుర్తించారు. ఈ క్రమంలో సుధీర్‌రెడ్డిని అదుపులోకి తీసుకుని చెక్ చేశారు. ఈ పరిశీలనలో

మిగతా 12లో..

## అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి

- సిఎం రేవంత్ తీరు అధ్వాన్నం
- అందుకు అసెంబ్లీకి వెళ్లడం లేదు
- మాజీమంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి



హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరిని తెలంగాణ సమాజం గమనించిందని మాజీ మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ప్రశ్నోత్తరాల సమయంలో సుదీర్ఘ ప్రసంగం చేయడం శాసనసభ చరిత్రలో ఇప్పటివరకు లేదని తెలిపారు. ప్రశ్నోత్తరాల సమయంలో సీఎం రేవంత్ గంటన్నర పాటు మాట్లాడడం శాసనసభ నిబంధనకు విరుద్ధమని తెలిపారు. రాష్ట్రం ఆర్థికంగా దివాళా తీసిందని చెబుతూనే.. మూసీ ప్రక్షాళనకు వేల కోట్లు ఎట్లా ఖర్చు చేస్తారని హరీశ్‌రావు అడిగారని.. దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమాధానం చెప్పకుండా అడ్డగోలుగా మాట్లాడారని మండిపడ్డారు. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి గంటన్నర పాటు మా సభ్యులపై అసభ్యంగా మాట్లాడటం దారుణమని వేముల ప్రశాంత్ రెడ్డి మండిపడ్డారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## పులులతోనే అడవులకు మనుగడ !

పర్యావరణానికి పులలకు అవినాభావ సంబంధం ఉంది. అడవులను రక్షించుకోవాలంటే జంతువుల మనుగడ సాగాలి. జంతువులను కాపాడుకుంటేనే అడవులు పచ్చగా ఉంటాయి. ప్రకృతిని విధ్వంసం చేస్తున్న ప్రజలు అడవులను, కొండలను ధ్వంసం చేయడంతో అక్కడక్కడా ఉన్న పులులు నగరాల మీదకు వస్తున్నాయి. వాటిని చూసి వామ్మో పులి అంటూ పరుగెడుతున్నాయి. అడవులు చక్కగా ఉన్నంత కాలం అవి అక్కడే మనగుడ సాగించాయి. ఒక్క పులులే కాదు. సమస్య జంతుజాలంనకు అడవులే ఆవాసం. వాటిని సంరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిది. అవి ఉంటేనే అడవులు, ప్రకృతి పచ్చగా ఉంటాయి. అలాంటి అడవులను యధేచ్ఛగా నరికేస్తున్నాం. కొండలను ధ్వంసం చేస్తున్నాం. దీంతో పులులు, చిరుతలు అడపాదడపా అడవుల శివారు గ్రామాల్లోకి వస్తున్నాయి. ఆహారం, నీరు కోసం తంటాలు పడుతున్నాయి. ఇప్పటికే కోతులు మనుషలను మించి గ్రామాల్లో సంచరిస్తున్నాయి. వీటిని తరిమికొట్టే చర్యలు తీసుకోవడం లేదు. దీంతో ఇవి ప్రజల ఆస్తులను, పంటలను ధ్వంసం చేస్తున్నాయి. మనుషులపై పడి కరుస్తున్నాయి. ఇకపోతే తెలుగు రాష్ట్రాల్లో ఈ మధ్య పులుల, చిరుతల సంచారం అడపదడపా కనిపిస్తోంది. నల్లమల, తిరుమల కొండలతో పాటు తెలంగాణ జిల్లాల్లోని అటవీ ప్రాంతంలో వీటి సంచారాం పెరిగింది. అటవీ అధికారుల లెక్కల ప్రకారం ఉభయ రాష్ట్రాల్లో పులుల సంచారం ఎక్కువైంది. ఓ వైపు మహారాష్ట్రలోని తాడోబా నుంచి, మరో వైపు నల్లమల నుంచి టైగర్లు కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ సరిహద్దుల్లోని పలు జిల్లాల్లో తిరుగుతున్నాయి. తాడోబాలో పులుల సంతతి పెరిగిపోవడం.. అంతర్గత సంఘర్షణల వల్లే పులులు గోదావరి దాటి ఆసిఫాబాద్ జిల్లాలోకి అడుగుపెడుతున్నాయని, అక్కడి నుంచి ఉమ్మడి ఆదిలాబాద్ మీదుగా జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. మహారాష్ట్ర లేదా ఛత్తీస్‌గఢ్ నుంచి ఓ పులి గోదావరి దాటి వచ్చినట్టు అనుమానిస్తున్నారు. పులుల సంచారం పెరగడంతో వీటు అప్రమత్తం అయ్యారు. స్థానికులు, వేటగాళ్ల నుంచి ముప్పు పొంచి ఉండడంతో ప్రత్యేక బృందాల ద్వారా గస్తీ కాస్తున్నారు. సోమశిల పరిధిలో ఓ పులి సంచారంతో యంగంపల్లితండా దాని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కంటి మీద కునుకు లేకుండా గడుపుతున్నారు. నాగార్జునసాగర్, శ్రీశైలం టైగర్ రిజర్వ్ వైపు నుంచి కృష్ణా నదిని ఈదుకుంటూ వచ్చిన ఓ పెద్దపులి తమ ప్రాంతంలో సంచరిస్తోందని స్థానికులు భయాందోళన చెందుతున్నారు. గ్రామస్తుల సమాచారంతో అప్రమత్తమైన అటవీశాఖ అధికారులు ఆ ప్రాంతాన్ని జల్లెడ పట్టగా.. వ్యవసాయ పొలాల్లో పులి పాదముద్రలు కనిపించాయి. ఇకపోతే ఇటీవల గుర్తు తెలియని వాహనం ఢీకొని ప్రకాశం జిల్లాలో ఓ పులి మృత్యువాత పడింది. సాధారణంగా వేసవి కాలంలో పులులు రిజర్వ్ ఫారెస్ట్ వైపు నుంచి అమ్రాబాద్ వైపు సంగమేశ్వర ప్రాంతం గుండా నదిని దాటుతుంటాయి. రెండు రాష్ట్రాల సరిహద్దులు దగ్గరగా ఉండటం, అక్కడ నీటి లోతు తక్కువగా ఉండడంతో పులులు కొల్లాపూర్ ఫారెస్ట్ లిమిట్స్‌లోని మార్గాన్ని ఎంచుకుంటాయని అధికారులు చెబుతున్నారు. గతంలో మహారాష్ట్ర నుంచి వచ్చే ఒకటో రెండో పులులను కాపాడేందుకే అష్టకష్టాలు పడ్డ ఫారెస్ట్ ఆఫీసర్లకు ఇప్పుడు పెద్దసంఖ్యలో వస్తున్న పులులను రక్షించడం పెను సవాల్‌గా మారింది. టైగర్ కారిడార్‌లోని అడవుల్లో ఇటీవలి కాలంలో సీసీ కెమెరాలు ఏర్పాటుచేసి పులులను ట్రాక్ చేస్తున్నారు. వాటి కదలికలను నిత్యం గమనించేందుకు టైగర్ ట్రాకర్లను సైతం నియమించారు. అధికారులు ఎన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నా వేటగాళ్ల రూపంలో పెద్దపులులు ప్రాణాలు కోల్పోతున్నాయి. ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో 36 నుంచి 45 వరకు పులులు ఉన్నాయని చెబుతున్నారు. పులులు సంచరిస్తున్న అటవీ ప్రాంతాల్లో ఎలాంటి ఉచ్చులు బిగించకూడదని, పులి కదలికలు కనిపిస్తే వెంటనే సమాచారం ఇవ్వాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. మహారాష్ట్ర లోని తాడోబా టైగర్ రిజర్వ్ నుంచి పులులు తెలంగాణ వైపు క్యూ కడుతున్నాయి. అక్కడి టైగర్ రిజర్వ్‌లో పులుల సంఖ్య గణనీయంగా పెరిగిపోవడంతో కొత్త ఆవాసాలను వెతుక్కుంటూ ప్రాణహిత నది దాటి ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవేశిస్తున్నాయి. ఈ సీజన్‌లో తాడోబా నుంచి సుమారు 3-4 పులులు రాష్ట్రంలోకి ప్రవేశించాయని, దీంతో కాగజ్‌నగర్, ఆసిఫాబాద్ అటవీ ప్రాంతాలు ఇప్పుడు 'టైగర్ జోన్'గా మారిపోయిందని చెప్తున్నారు. కాగా ఈ పులుల్లో కొన్ని వెనక్కి వెళ్లిపోతుండగా, మరికొన్ని తిర్యాణి, పెంచికల్‌పేట రేంజ్‌లలో ఆవాసం కోసం ప్రయత్నిస్తున్నట్లు పేర్కొంటున్నారు. కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లాలోకి వస్తున్న పులులు రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లోకి ప్రవేశిస్తున్నాయి. ఇటీవల ఆసిఫాబాద్ నుంచి మొదలైన ఓ టైగర్ జర్నీ మంచిర్యాల, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి జిల్లాల మీదుగా సాగి సిద్దిపేట జిల్లాలోకి చేరింది. తొగుట, మిరుదొడ్డి, కొండాపూర్ మండలాల్లో పులి పాదముద్రలు కనిపించాయని, సిద్దిపేట పట్టణానికి దగ్గరగా కూడా వచ్చిందని స్థానికులు చెబుతున్నారు. సిద్దిపేట జిల్లాలో పులి కనిపించడం ఇదే తొలిసారి. కొత్త ఆవాసం కోసమో.. తోడు కోసమో ఈ పులి దాదాపు 300 కిలోమీటర్లకుపైగా నడిచి ఉంటుందని ఆఫీసర్లు భావిస్తున్నారు. ఈ పులి రాష్ట్రంలోని 14 జిల్లాలో సంచరిస్తున్నట్లు గుర్తించారు. తాజాగా భూపాలపల్లి జిల్లాలోనూ పులి సంచారం కలవరపెడుతోంది. ఇటీవల భూపాలపల్లి అడవి నుంచి జకారం వద్ద రోడ్డు దాటుతుండగా ఓ అంబులెన్స్ డ్రైవర్ చూసినట్టు స్థానికులు చెబుతున్నారు. ములుగు,అబ్బాపూర్, జాకారం, పందికుంట బీట్లలో పులి పాదముద్రలను గుర్తించారు.

## ప్రజల ప్రాణాలు పోతుంటే పట్టించుకోరా..?

మొదటిపేజీ తరువాయి..

. రోడ్లపై గుంతల వద్దకు రాగానే వాహనాలు షడన్ బ్రేకే వేస్తున్నారు, వెంటనే వెనుక నుండి వేగంగా వస్తున్న వాహనాలు ఢీకొంటున్నాయి. చాలా వాహనాలు చట్టవిరుద్దంగా, నడిరోడ్డుమీదనే ఆపేస్తున్నారు. దాంట్లో మీ ఆర్టీసీ బస్సులున్నాయి, లారీలున్నాయి. ఆగి ఉన్న లారీకే గుద్దుకుని చనిపోయిన వారి సంఖ్య ఎక్కువ.



అలాగే ఆగి ఉన్న బస్సులను గుద్దుకుని చనిపోయిన వారి సంఖ్య కూడా ఎక్కువే. కావాలంటే మీరు ప్రతీ ఏడాది ప్రమాదాల సంఖ్యను బయటకు తీయండి. ముఖ్యంగా సైరన్స్, నెంబర్ ప్లేట్లు అయితే ఇష్టానుసారంగా నిబంధనలు ఉల్లంఘిస్తున్నారు. ముఖ్యంగా కార్లపై సైరెన్లు అయితే ఎవరి ఇష్టమొచ్చినట్లు వాళ్లు పెడుతున్నారు. వాహనాల నెంబర్ ప్లేట్లపై ఎమ్మెల్యే, పోలీసు అని రాసుకున్నా ఎవరూ పట్టించుకున్న పరిస్థితులు లేవు. మీ శాఖలో వెహికల్ ఇన్స్పెక్టర్లు తనిఖీలు చేస్తున్నారా, చేస్తే ఎందుకు పట్టించుకోవడంలేదు. దయచేసి ఇలాంటి విషయాలను ఖచ్చితంగా పట్టించుకోవాలని కోరారు. పోలీస్ , ఆర్ అండ్ బీ, ట్రాన్స్ పోర్ట్ సమన్వయంతో పనిచేస్తే రోడ్డు ప్రమదాలు తగ్గుతాయి. అలాగే మల్కాపూర్ ఫిట్నెస్ సంటర్ ను వీరు నేను కలసి విజిట్ చేశాము. అది ప్లాన్ లో రాలేదు. వర్కవుట్ అవ్వట్లేదు. కేంద్రం 7కోట్లు ఇచ్చి తయారు చేసింద, నిరుపయోగంగా ఉంది. మరో ఎనిమిది కోట్లు పెడితే అది అప్డేట్ కాదు. ఆ ఎనిమిది కోట్లు పెద్ద సమస్యకాదు. మీరు సీరియస్ గా తీసుకుంటే ఆ ఫిట్ నెస్ సెంటర్ ను అందుబాటులోకి తేవచ్చు. వేగం కన్నా.. ప్రాణం మిన్న.. ఇలా అనేక రకాల స్లోగన్స్ ఉన్నాయి. ప్రమాదాల నియంత్రణకు మీరు ఈ స్లోగన్స్ ఎందుకు ప్రచారం చేయడంలేదు.లారీల వెనక , బోర్డులు మెయిన్ రోడ్లపై ఈ స్లోగన్స్ పెట్టొచ్చు. ప్రమాదాలపై ప్రజల్లో అవగాహాన కల్పించొచ్చు. కానీ అలా ఎందుకు చేయడంలేదు. అది మీరు చేస్తారా, ఆర్ అండ్ బీ చేస్తారా, లేక పోలీసులు చేస్తారా అనేది మీరు వెంటనే ఓ నిర్ణయం తీసుకోవాలని కోరారు.

# ప్రజలకు వాస్తవాలు తెలియాలి



మొదటిపేజీ తరువాయి..


సభకు వచ్చి సలహాలు, సూచనలు ఇస్తారనుకున్నానని రేవంత్ రెడ్డి అన్నారు. సభల్లో మాట్లాడిన దానికంటే అసెంబ్లీలో ప్రసంగించిన వాటికి విలువ ఉంటుందన్నారు. రెండేళ్లుగా ప్రతిపక్ష నాయకుడు సభకు రాకపోవటం విచారకరమని తెలిపారు. గతంలో బీఆర్ఎస్ నేతలు అవమానించినప్పటికీ కాంగ్రెస్ నేతలు సభకు వచ్చి మాట్లాడేవారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. ప్రతిపక్ష నేతలు అసెంబ్లీలో మాట్లాడకుంటే అంతిమంగా ప్రజలకే అన్యాయం జరుగుతుందని వివరించారు. సుదీర్ఘ అనుభవం ఉన్న కేసీఆర్ కూడా సభకు రాకుంటే రాష్ట్ర ప్రజలకు తీవ్ర నష్టం జరుగుతుందన్నారు. చట్ట సభలంటే వారికి(కేసీఆర్) చిన్నచూపు అని రేవంత్ రెడ్డి అన్నారు. కృష్ణా జలాల అంశంపై చర్చను తెరపైకి తీసుకువచ్చిందే కేసీఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయాల్లో మాట్లాడితే ప్రజల్లో గందరగోళం నెలకొంటుందన్నారు. అందుకే కేసీఆర్ మాట్లాడగానే తాము అసెంబ్లీ సమావేశాలు నిర్వహించామన్నారు. రాష్ట్ర నీటి హక్కులను కాపాడేందుకు ప్రజలు ప్రత్యేక తెలంగాణ ఏర్పాటు చేశారని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. కృష్ణా జలాల్లో ట్రిబ్యునల్ ఏర్పడి ఉమ్మడి ఏపీకి 811 టీఎంసీలు కేటాయించిందన్నారు. బ్రిజేశ్ కుమార్ ట్రిబ్యునల్ తీర్పుపై 2010 నుంచి పంచాయతీ ఇంకా కొనసాగుతోందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఇవాళ కర్ణాటక ప్రభుత్వం మళ్లీ ఆల్మట్టి ప్రాజెక్టు ఎత్తు పెంచేందుకు సిద్ధమైందన్నారు. రెండు తెలుగు రాష్ట్రాలు కలిసి కర్ణాటకపై పోరాడాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. మన మధ్య(ఏపీ, తెలంగాణ) పంచాయతీలు ఉన్నప్పటికీ కలిసిమెలిసి కర్ణాటకపై పోరాడాలని అన్నారు. అన్నదమ్ముల మధ్య విభేదాలు ఉన్నప్పటికీ బయటి శత్రువు వస్తే కలిసి పోరాడాలన్నారు. ఉమ్మడి ఏపీలోనే మక్తల్ -నారాయణపూర్ ఎత్తిపోతలకు జీవో జారీ అయ్యిందని గుర్తుచేశారు. రాష్ట్రం విడిపోయే ముందు జారీ అయిన చివరి జీవో మక్తల్ -నారాయణపూర్ ఎత్తిపోతలకు సంబంధించిందేనన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో మంజూరైన మక్తల్ -నారాయణపూర్ ప్రాజెక్టు పదేళ్లపాటు నిర్లక్ష్యానికి గురైందని రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి ఏపీలో తెలంగాణ ప్రాజెక్టుల కోసం 490 టీఎంసీలు కేటాయించారని గుర్తుచేశారు. కృష్ణా బేసిన్ లోనే తెలంగాణ ప్రాజెక్టులకు 490 టీఎంసీల కేటాయింపు ఉండేదని, రాష్ట్రం విడిపోయే ముందు కిరణ్ కుమార్ ప్రభుత్వం 299 టీఎంసీలు అని పేర్కొన్నదని వివరించారు. ఆనాడు ఈఎన్ సీగా ఉన్న మురళీధర్ రావు 299 టీఎంసీలు అని తప్పుడు నివేదిక ఇచ్చారని రేవంత్ రెడ్డి మండిపడ్డారు. 490 టీఎంసీల కోసం పోరాడాల్సిన కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకుంటూ సంతకం చేశారని విమర్శించారు. 490 టీఎంసీల కోసం పోరాడాల్సిన కేసీఆర్ 299 టీఎంసీలకు ఒప్పుకుంటూ సంతకం చేశారని రేవంత్ రెడ్డి ఆరోపించారు. కేసీఆర్ , హరీశ్ రావు 299 టీఎంసీలకు ఒప్పుకుంటూ తెలంగాణకు మరణశాసనం రాశారని ఆక్షేపించారు. తెలంగాణ శాసనసభ సమావేశాల సందర్భంగా కాంగ్రెస్ ఎమ్మెల్యేల ప్రవర్తనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్ గా స్పందించారు. ఈ సందర్భంగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ జరుగుతున్న సమయంలో పలువురు ఎమ్మెల్యేలు సభలో ఉండకుండా లాబీల్లో తిరగడంపై సీఎం రేవంత్ సీరియస్ గా స్పందించారు. ప్రభుత్వం కీలక అంశాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరిస్తున్న సమయంలో.. కొందరు ఎమ్మెల్యేలు సభకు గైర్హాజరు కావడం సరైంది కాదని అభిప్రాయపడ్డారు సీఎం రేవంత్ రెడ్డి. ఇది ప్రభుత్వ ప్రతిష్టకు భంగం కలిగించే అంశమనిపేర్కొన్నారు. ప్రజలు అసెంబ్లీ సమావేశాలను గమనిస్తున్న వేళ ఎమ్మెల్యేలు మరింత బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. సభలో లేని ఎమ్మెల్యేల తీరు.. పార్టీ క్రమశిక్షణకు విరుద్ధమని వ్యాఖ్యానించారు. ప్రభుత్వ కార్యక్రమాలు, విధానాలపై చర్చ జరుగుతున్నప్పుడు ఎమ్మెల్యేలు తప్పనిసరిగా సభలో ఉండాలని, ప్రజలకు జవాబుదారీతనం చూపించాల్సిన అవసరం ఉందని సూచించారు సీఎం రేవంత్ రెడ్డి. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ విప్ లకు ముఖ్యమంత్రి కీలక ఆదేశాలు జారీ చేశారు. వెంటనే లాబీల్లో ఉన్న ఎమ్మెల్యేలందరినీ సభలోకి పిలిపించాలని, భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని విప్ లను ఆదేశించారు. శాసనసభలో క్రమశిక్షణ, హాజరు తప్పనిసరని స్పష్టం చేశారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు, అభివృద్ధి ప్రణాళికలు ప్రజల ముందుకు తీసుకెళ్లే బాధ్యత ఎమ్మెల్యేలపై ఉందని సీఎం గుర్తు చేశారు. అలాంటి సమయంలో సభకు దూరంగా ఎమ్మెల్యేలు ఉండటం సరైన పద్ధతి కాదని చెప్పుకొచ్చారు. ప్రతి ఎమ్మెల్యే పార్టీకి, ప్రభుత్వానికి జవాబుదారుడుగా ఉండాలని సీఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈ అంశం ప్రస్తుతం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. భవిష్యత్తులో శాసనసభ వ్యవహారాల్లో ఎమ్మెల్యేల హాజరుపై మరింత కఠినంగా వ్యవహరించే అవకాశముందని తెలుస్తోంది.

# బీఆర్ఎస్ హయాంలో ఏపీ కృష్ణాజలాల జలదోపిడీ

మొదటిపేజీ తరువాయి..

జగన్ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతలు ప్రాజెక్టు నిర్మిస్తుంటే బీఆర్ఎస్ కనీసం అభ్యంతరం చెప్పలేదన్నారు. తెలంగాణ అసెంబ్లీలో కృష్ణా నదీ జలాల హక్కులపై లఘు చర్చ ప్రారంభమైంది. ఈ సందర్భంగా రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. కృష్ణా నదీ జలాల విషయంలో గొప్పగా చేశామంటూ బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోందని విమర్శించారు. కృష్ణా నదీ జలాల్లో ఒక్క నీటి చుక్క కూడా వదులుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. తెలంగాణ హక్కులను కాపాడటంలో ఎక్కడా రాజీపడబోమని తేల్చిచెప్పారు. మా ప్రభుత్వం అధికారంలోకి రాగానే రాయలసీమ ఎత్తిపోతలపై కేంద్రానికి ఫిర్యాదు చేశాం. పనులు నిలిపివేయించాం. 2024-25 సీజన్‌లో కృష్ణా జలాల్లో ఎక్కువ నీటిని వాడుకున్నాం. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇరిగేషన్ ప్రాజెక్టులకు రూ.1.80 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. కృష్ణా జలాల్లో తెలంగాణకు 299 టీఎంసీలకు అంగీకరించి కేసీఆర్ తీవ్ర అన్యాయం చేశారు. కృష్ణా నదీ పరివాహకం ప్రకారం మనకు అధిక వాటా రావాల్సి ఉంది. మేం వచ్చాక 550 టీఎంసీలు కావాలని వాదించాం. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టు కింద ఇంకా 39 వేల ఎకరాల భూ సేకరణ పెండింగ్‌లో ఉందని ఉత్తమ్ తెలిపారు. పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుపై కేవలం 30 శాతం నిధులు మాత్రమే ఖర్చు పెట్టారని తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. శాసనసభలో సాగునీటి ప్రాజెక్టులపై జరిగిన చర్చలో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్టుకు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2015లో జీవో ఇచ్చి 2022లో డీపీఆర్ సమర్పించిందని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టు అనుమతుల కోసం పెట్టిన శ్రద్ధ పాలమూరు ప్రాజెక్టుపై పెట్టలేదని విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు వాటర్ సోర్సును మార్చడం వల్ల తీవ్ర నష్టం జరిగిందని పేర్కొన్నారు. కాళేశ్వరంపై రూ.90వేల కోట్లు ఖర్చు చేసినవారు.. పాలమూరుకు రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పాలమూరు ప్రాజెక్టులో ఒక మోటార్ ఆన్ చేసి జాతికి అంకితం చేశామని ప్రకటించారు. కేసీఆర్ మోటార్ ఆన్ చేసిన తెల్లారే.. మళ్లీ ఆఫ్ చేశారు. కృష్ణా నది ప్రాజెక్టులను బీఆర్ఎస్ ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం చేసింది. గత ప్రభుత్వం రూ. 40 వేల కోట్ల బిల్లులు పెండింగ్ పెట్టింది. కాళేశ్వరం ప్రాజెక్టుపై అధిక మోజు చూపి.. పాలమూరును నిర్లక్ష్యం చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టు నుంచి రోజుకు 3 టీఎంసీలు తరలించేలా అంచనాలు పెంచుకుంటూ పోయారు. పాలమూరులో మాత్రం 1.5 నుంచి ఒక టీఎంసీకి తగ్గించారు. జూరాల నుంచి అయితే రోజుకు 2.8 టీఎంసీలు తరలించే అవకాశం ఉండేది. 60 రోజుల్లో 121 టీఎంసీలు తీసుకునేవాళ్లం. వాటర్ సోర్స్‌ను జూరాల నుంచి శ్రీశైలానికి మార్చడం వల్ల 68 టీఎంసీల స్థాయికి పడిపోయింది. ఆయకట్టు కాల్వల ప్రస్తావన, భూసేకరణ లేకుండానే డీపీఆర్ రూపొందించారు. ప్రాణహిత - చేవెళ్లను తుమ్మిడిహట్టి నుంచి మార్చి గోదావరిలో అన్యాయం చేశారు. జూరాల నుంచి అయితే 22 పంపుల ఏర్పాటుతో ప్రాజెక్టు పూర్తయ్యేది. 414 మీటర్ల లోతు నుంచి నీరు తీసుకొనేవాళ్లం. శ్రీశైలానికి మార్చడం వల్ల పంపుల సంఖ్య 37కి పెరిగింది. దాదాపు 560 మీటర్ల లోతు నుంచి నీటిని ఎత్తిపోయాల్సిన పరిస్థితి వచ్చిందని ఉత్తమ్ వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలోనే కృష్ణా జలాలపై తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఆరోపించారు. తెలంగాణకు 299 టీఎంసీలు, ఆంధ్రప్రదేశ్‌కు 512 టీఎంసీలుగా నీటి వాటాలపై బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోనే సంతకాలు చేశారని గుర్తుచేశారు. అంతేకాదు తెలంగాణకు కేవలం 34 శాతం నీళ్లు సరిపోతాయని కేసీఆర్, హరీష్ రావులు అంగీకరించారని విమర్శించారు. పదేళ్ల పాలనలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇరిగేషన్ పేరుతో రూ.1.80 లక్షల కోట్లకు పైగా ఖర్చు చేశారని వెల్లడించారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 299 టీఎంసీలకు ఒప్పుకుని తెలంగాణకు మరణశాసనం రాసినట్లయ్యిందని మంత్రి మండిపడ్డారు. బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ ముందు కృష్ణా నదీ జలాల్లో తెలంగాణకు 783 టీఎంసీలు కేటాయించాలంటూ ప్రభుత్వం బలమైన వాదనలు వినిపిస్తోందని స్పష్టం చేశారు. కృష్ణా నదీ పరివాహక ప్రాంతంలో దాదాపు 73 శాతానికి పైగా భూభాగం తెలంగాణలోనే ఉందని పేర్కొన్నారు. పాలమూరు - రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుకు రూ.83 వేల కోట్లకు పైగా ఖర్చు అవుతోందన్నారు. ఇప్పటికీ మట్టి, కాంక్రీట్ పనులు మిగిలి ఉనన్నాయన్నారు. మూడేళ్లలో పూర్తి కావాల్సిన ప్రాజెక్టులో కేవలం 35 శాతం పనులే జరిగాయని విమర్శించారు. కుర్చీ వేసుకుని కూర్చుంటా అని కేసీఆర్ అన్నారని, ఆ కుర్చీ ఎక్కడ పోయిందో, కేసీఆర్ ఎక్కడికి వెళ్లారో చెప్పాలని ఎద్దేవా చేశారు. మూడేళ్లలో పూర్తి చేస్తానని చెప్పి ప్రజలను మోసం చేశారని మంత్రి ఆరోపించారు. కృష్ణా బేసిన్ ప్రాజెక్టులకు రూ.41 వేల కోట్లు, గోదావరి బేసిన్ ప్రాజెక్టులకు రూ.1.20 లక్షల కోట్లను గత బీఆర్ఎస్ ప్రభుత్వం ఖర్చు పెట్టిందని ఉత్తమ్ వెల్లడించారు.

# పేదలకు అండగా నిలవడమే సర్కార్ లక్ష్యం



మొదటిపేజీ తరువాయి..

సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రులు సమాధానాలు ఇచ్చారు. ప్రధానంగా గృహ జ్యోతి పథకం, ఇంద్రమ్మ ఇళ్లు, వ్యవసాయ పథకాలు, సోయా కొనుగోలు వంటి ముఖ్య సమస్యలపై చర్చలు జరిగాయి. ముందుగా గృహ జ్యోతిపై ఎమ్మెల్యేలు మధుసూదన్ రెడ్డి, ఆది శ్రీనివాస్, నాగరాజు పలు ప్రశ్నలు సంధించారు. సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ గృహ జ్యోతి పథకం కొనసాగింపుపై సభలో డిప్యూటీ సీఎం స్పష్టతనిచ్చారు. కొత్త దరఖాస్తులు, మార్పులు ? చేర్పులకు ప్రజా పాలన కార్యాలయాల్లో అవకాశం ఉందని చెప్పారు. రాష్ట్ర వ్యాప్తంగా 52.82 లక్షల కుటుంబాలకు గృహ జ్యోతి ద్వారా ఉచిత విద్యుత్ లబ్ది చేకూరుతోందని తెలిపారు. గృహ జ్యోతి కోసం ఇప్పటి వరకు రూ.3,593 కోట్లకు పైగా ప్రభుత్వం చెల్లింపులు చేసిందని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వ్యవసాయం రంగంపై సభ్యులు అడిగిన ప్రశ్నలకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సమాధానిమిస్తూ.. వ్యవసాయ రంగంలో ఆగిన పథకాలను పునరుద్ధరణ చేపడుతున్నామని చెప్పారు. సోయాను రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసినా, కేంద్రం కొనడం లేదని అన్నారు. ఈ విషయంపై బీజేపీ రాష్ట్ర నాయకులు కేంద్రంపై ఒత్తిడి తేవాలని మంత్రి సూచించారు. తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. ప్రముఖ కవి అందెశ్రీ కుటుంబానికి అండగా నిలవాలని భావించింది. ఇందులో భాగంగా అందెశ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడానికి వీలుగా 1994 ప్రభుత్వ ఉద్యోగుల నియామకాలు, వేతన నిర్మాణ చట్ట సవరణ బిల్లును రాష్ట్ర శాసన సభలో శనివారం బిల్లు ప్రవేశపెట్టింది. ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కఈ బిల్లును ప్రవేశ పెట్టారు. ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం సభలో మాట్లాడారు. అందె శ్రీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని తమ ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందుకోసం చట్టపరమైన మద్దతు అవసరమని చెప్పుకొచ్చారు. ఈ క్రమంలో 1994పబ్లిక్ సర్వీస్ కమిషన్ చట్టంలోని నిబంధనలు సవరించాల్సి ఉందని తెలిపారు. అందె శ్రీ కుమారుడికి ఉద్యోగ అవకాశం కల్పించడం కోసం చేసిన సవరణ బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టామని వెల్లడించారు. 1994 చట్టంలోని సెక్షన్ 2 ప్రకారం 7991 మంది తాత్కాలిక ఉద్యోగులను రెగ్యులరైజ్ చేశామని తెలిపారు. అందులో కొందరు ఉద్యోగులు కోర్టుకు వెళ్లి గతం నుంచి రెగ్యులరైజ్ చేయాలని ఆర్డర్ తెచ్చారని ప్రస్తావించారు మల్లు భట్టి విక్రమార్క. గతంలో ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వులు 573/225, 1.1.1995కి ఇది విరుద్ధమని చెప్పుకొచ్చారు. వెనుక తేదీ నుంచి రెగ్యులరైజ్ చేస్తే రాష్ట్ర ప్రభుత్వంపై రూ.20వేల కోట్ల అదనపు భారం పడుతుందని వివరించారు. ఏపీలో ఇలాంటి సమస్య వచ్చినప్పుడు ప్రాస్పెక్టివ్‌గా చట్ట సవరణ చేశారని గుర్తుచేశారు. తెలంగాణ ప్రభుత్వం 25.11.2025న ప్రాస్పెక్టివ్ రెగ్యులరైజేషన్ కోసం ఆర్డినెన్స్ 88 తెచ్చిందని తెలిపారు. ఈ ఆర్డినెన్సును బిల్ నంబర్ 7ద్వారా సభ ఆమోదం కోరుతున్నామని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

## అడ్డగోలుగా హైదరాబాద్ విభజన

మొదటిపేజీ తరువాయి..

తలసాని శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గూగల్ మ్యాప్ ఆధారంగా హైదరాబాద్‌ను విభజించినట్లు ఉన్నారని ఆయన ఎద్దేవా చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో కేపీ వివేకానందతో కలిసి తలసాని మీడియాతో మాట్లాడారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలకు చారిత్రకంగా ఎంతో ప్రాముఖ్యం ఉందని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. కానీ ఎంతో చరిత్ర ఉన్న సికింద్రాబాద్‌ను ఇష్టమొచ్చినట్లు విభజిస్తున్నారని మండిపడ్డారు. దీనికి వ్యతిరేకంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వేస్టేషన్, ఇతరత్రా ప్రాంతాల్లో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ప్రకటించారు. మద్దతిచ్చే పార్టీలతో కలిసి నిరసన తెలుపుతామని పేర్కొన్నారు. టెక్నికల్ స్టడీ లేకుండానే ప్రాంతాలను విభజిస్తున్నారని అన్నారు. జంట నగరాల ఉనికి లేకుండా కుట్ర చేస్తున్నారని తలసాని ఆరోపించారు. సికింద్రాబాద్ చరిత్రను, సంస్కృతిని నాశనం చేసేందుకు కుట్ర పన్నుతున్నారని విమర్శించారు. సికింద్రాబాద్ కార్పొరేషన్ ను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ధైర్యం ఉంటే హైదరాబాద్ పేరు మార్చి చూడమని సీఎం రేవంత్ రెడ్డికి సవాలు విసిరారు. మహానగర విభజన పై కాంగ్రెస్ నాయకులకు కనీసం అవగాహన లేదని తలసాని విమర్శించారు. డివిజన్లను కూడా సరిగా విభజించలేదని అన్నారు. 24 నియోజకవర్గాలు ఉన్న మహానగరాన్ని విభజిస్తున్నప్పుడు ప్రజాప్రతినిధుల అభిప్రాయాలు తీసుకోలేదని తెలిపారు. ప్రజలకు



పరిపాలన సౌలభ్యం కోసం బిఆర్ఎస్ హయాంలో 150 డివిజన్లు చేశామని అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహానగరాన్ని ఇష్టమొచ్చినట్లు విభజిస్తుందని మండిపడ్డారు. ప్రభుత్వ పనుల కోసం ప్రజలు నగరం మొత్తం తిరిగే పరిస్థితి తీసుకొస్తున్నారని తెలిపారు. దీనిపై చట్టపరంగా, న్యాయపరంగా పోరాడతామని తెలిపారు. అసెంబ్లీలో కూడా ఇష్టమొచ్చినట్లు వ్యవహరిస్తున్నారని తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఎంతోమంది ముఖ్య మంత్రులను, స్పీకర్లను చూశాం.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రి, స్పీకర్‌ను చూడలేదని అన్నారు. స్పీకర్ కనీసం ప్రతిపక్ష సభ్యుల వైపు చూడటం లేదని మండిపడ్డారు. ప్రజా సమస్యలపై పోరాడడం ప్రతిపక్ష పార్టీ పని అని.. కానీ ప్రతిపక్ష పార్టీని స్పీకర్ నిలువరిస్తున్నారని అన్నారు. గంటన్నర పాటు రేవంత్ రెడ్డి బూతు పురాణం మాట్లాడుతున్న స్పీకర్ అడ్డు చెప్పలేదని మండిపడ్డారు. శాసనసభ వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు కూడా వత్తాసు పలికేలా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి మాటలకు చేతలకు పొంతనలేదని విమర్శించారు. అందరి అభిప్రాయాలు తీసుకుంటామని చెబుతూనే? అభిప్రాయం చెప్పకుండా అడ్డుపడుతున్నారని మండిపడ్డారు.

## స్థానిక ఎన్నికల్లో ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత

మొదటిపేజీ తరువాయి..

సెక్షన్‌ను సవరిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు రాష్ట్ర అసెంబ్లీ శనివారం అధికారికంగా ఆమోదం తెలిపింది. ఈ సవరణ ద్వారా, గత కొన్ని దశాబ్దాలుగా అమలులో ఉన్న 'ఇద్దరు పిల్లల నిబంధన'ను ప్రభుత్వం పూర్తిగా తొలగించింది. అంటే, ఇకపై ఇద్దరి కంటే ఎక్కువ మంది సంతానం ఉన్న వ్యక్తులు కూడా సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ వంటి స్థానిక ఎన్నికల్లో అభ్యర్థులుగా పోటీ చేయడానికి చట్టపరంగా అర్హత సాధించారు. ఈ బిల్లును పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క అసెంబ్లీలో ప్రవేశపెడుతూ, మారుతున్న కాలానికి , రాష్ట్ర అభివృద్ధి పరిణామాలకు అనుగుణంగా జనాభా పెరుగుదల రేటును సమతుల్యం చేసుకోవాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. గత ఎన్నికల సమయంలోనే ఈ నిబంధన తొలగింపును రాజకీయ పక్షాలతో పాటు సాధారణ ప్రజలు కూడా స్వాగతించారని ఆమె గుర్తు చేశారు. గతంలో ఈ నిబంధనపై ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేయగా, ఇప్పుడు దానికి చట్టబద్ధత కల్పిస్తూ అసెంబ్లీలో బిల్లును ఆమోదింపజేశారు. ఈ నిర్ణయం వల్ల గ్రామీణ స్థాయి రాజకీయాల్లో నాయకత్వం వహించాలని ఆశపడే ఎంతో మంది అభ్యర్థులకు ఉన్న ప్రధాన అడ్డంకి తొలగిపోయినట్లయింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై ఈ ప్రభావం స్పష్టంగా కనిపిస్తుందని విశ్లేషకులు భావిస్తున్నారు.

## మెదక్ జిల్లాలో దారుణ ఘటన

మెదక్,జనవరి3(ప్రజాజ్యోతి): మెదక్ జిల్లా శివంపేట మండలం తిమ్మాపూర్ లో దారుణం చోటు చేసుకుంది. వివాహేతర సంబంధానికి అడ్డు వస్తున్నాడని ప్రియుడితో కలిసి భర్తను హత్య చేసింది భార్య.. మద్యం మత్తులో భర్త స్వామి (35) చెరువులో పడి చనిపోయినట్టుగా నమ్మించేందుకు ప్రయత్నం చేసింది. ఇక, పోలీసుల విచారణలో భార్య మౌనిక(28) అక్రమ సంబంధం బాగోతం బయటపడింది. అయితే, 12 ఏళ్ల క్రితం స్వామి, మౌనికలకు పెళ్లి జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఇక, తనకంటే తక్కువ వయస్సున్న సంపత్(23) అనే యువకుడితో ఆమె వివాహేతర సంబంధం పెట్టుకుంది. విషయం తెలియడంతో పంచాయితీ పెడతానని భర్త హెచ్చరించాడు. దీంతో ఎలాగైనా భర్తను చంపేయాలని మౌనిక ఎ÷-లాన్ వేసింది. గత నెల డిసెంబర్ 22వ తేదీన మద్యం తాగి ఇంటికి వచ్చి నిద్రపోయిన స్వామి.. ఇదే అదనుగా భావించి ప్రియుడిని ఇంటికి పిలిచి ఇద్దరు కలిసి భర్త గొంతు నొక్కి చంపేశారు. ఇక, భర్త స్వామి చనిపోయిన తర్వాత బైక్ పై మృతదేహాన్ని తీసుకెళ్లి నెరేళ్లకుంటలో పడేసి మద్యం మత్తులో పడి చనిపోయినట్టు కిలేడి మౌనిక నమ్మించింది. అయితే, భార్య ప్రవర్తనలో మార్పు రావడంతో తమ స్టైల్లో పోలీసులు విచారించగా నేరం ఒప్పుకుంది.

## పొనకల్ లో ఉచిత వైద్య శిబిరం

జన్నారం,జనవరి3(ప్రజాజ్యోతి)
ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు శనివారం రోజున జన్నారం మండలంలోని పూనకల్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు, జ్వరం మరియు పొగాకు కు



సంబంధించిన పదార్థాలను వాడేవారు, 60 సంవత్సరాలు పైబడిన వారందరికీ ఎక్స్రేలు తీసి రిపోర్టులు అందజేశారు. పాజిటివ్ కేసులు ఉన్నవారికి రిజిస్ట్రేషన్ చేసి ప్రభుత్వం అందించే వెయ్యి రూపాయల పోషణ బత్యాన్ని అందించడం జరుగుతుందని మండల వైద్యాధికారిని డాక్టర్ ఉమాశ్రీ తెలిపారు. కార్యక్రమంలో భాగంగా సుమారు 110 మందికి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ లక్ష్మి , గ్రామ సర్పంచ్ జక్కు సుష్మ భూమేష్ ,ఎంఎల్ హెచ్పి పల్లవి, హెల్త్ సూపర్వైజర్ రాంబాబు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పిహెచ్ సి ఆకస్మిక తనిఖీ

మంచిర్యాలరూరల్ జనవరి 03(ప్రజాజ్యోతి )
మంచిర్యాల్ పట్టణంలోని పాత మంచిర్యాల అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. ఎస్.అనిత గారు ఈరోజు ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా వైద్యులు, వైద్య సిబ్బంది అందిస్తున్న వైద్య సేవలపై సమగ్ర సమీక్ష నిర్వహించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సమయపాలన కచ్చితంగా పాటించాలని,ఓపీ సమయాల్లో వైద్యులు,వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని డీఎంహెచ్వో ఆదేశించారు.ఓపీ సమయంలో వైద్యులు,సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని సూచించారు. వ్యాక్సినేషన్ కార్యక్రమంలో భాగంగా వ్యాక్సిన్ నిల్వలు, ఐఎల్ఆర్,డీప్ ఫ్రీజర్లను పర్యవేక్షించారు. ప్రీరోజుగా ఉష్ణోగ్రతలు నమోదు చేయాలని,వ్యాక్సిన్ రవాణా సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. వ్యాక్సిన్ క్యారియర్లు,ఐస్ బ్యాంకులను సరైన





స్థలాల్లో భద్రపరచాలని ఆదేశించారు. ఈ అంశాలపై అవగాహన కల్పించే కరపత్రాలను కూడా విడుదల చేశారు. అత్యవసర మందులు ఎప్పటికప్పుడు అందుబాటులో ఉంచాలని, కుక్క కాటు,పాము కాటు కేసులకు సంబంధించిన వ్యాక్సిన్లు తప్పనిసరిగా నిల్వలో ఉండాలని సూచించారు.ఉష్ణోగ్రతలు తగ్గుతున్న నేపథ్యంలో వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున వృద్ధులు, గర్భిణీలు, బాలింతలు, చిన్నపిల్లలు తగిన జాగ్రత్తలు పాటించేలా ప్రజల్లో అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే జాతీయఆరోగ్య కార్యక్రమాల కింద అందిస్తున్న సేవల వివరాలను రోజువారీగా నమోదు చేయాలని, ప్రభావిత ప్రాంతాల్లో అవసరమైతే వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని డీఎంహెచ్వో ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ శివ ప్రతాప్తో పాటు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమం

మంచిర్యాల, 3, జనవరి ( ప్రజా జ్యోతి ):
మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం లో టిఎన్జీవో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని అలాగే టీఎన్జీవో జిల్లా అధ్యక్షులకు హెచ్ ఓ లకు డిపార్ట్మెంట్ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మంచిర్యాల జిల్లా కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్ కార్యాలయం మంచిర్యాల జిల్లా కార్యాలయంలో టిఎన్జీవో మంచిర్యాల జిల్లా మాజీ సంయుక్త కార్యదర్శి హనుమంత్ రెడ్డి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి విచ్చేయగా విశిష్ట అతిథులుగా టీఎన్జీవో మంచిర్యాల జిల్లా కార్యదర్శి భూముల రామ్మోహన్, కేంద్ర సంఘం కార్యదర్శి పొన్న మల్లయ్య, అసోసియేట్ అధ్యక్షులు శ్రీపతి బాపురావు విచేయగా జిల్లా సహకార శాఖ కార్యాలయం లో మొత్తం 25 నాన్ గెజిటెడ్ ఉద్యోగులు టీఎన్జీవో సభ్యత్వంను తీసుకున్నారు. టీఎన్జీవో మంచిర్యాల జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి కి తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు మోసిన్ అహ్మద్, కార్యవర్గ సభ్యులు అందరూ కలిసి నూతన





సంవత్సరం పురస్కరించుకొని సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గడియారం శ్రీహరి మాట్లాడుతూ, మంచిర్యాల జిల్లాలోని అన్ని యూనిట్ల అధ్యక్ష కార్యదర్శులు, సభ్యులు కలిపి రెండు రోజుల లో మీ యూనిట్ లో ఉన్న అన్ని శాఖల ఉద్యోగులను కలుసుకొని సభ్యత్వం పూర్తిచేసి రాష్ట్రంలోనే మంచిర్యాల జిల్లా ఆదర్శంగా ఉండాలని కోరారు. జిల్లాలోని ఉద్యోగులకు సమస్యల విషయంలో టీఎన్జీవో మంచిర్యాల జిల్లా సమస్యల పరిష్కారంలో ముందు ఉంటదన్నారు.ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో కో ఆపరేటివ్ డిపార్ట్మెంట్, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్స్ ఉద్యోగులు పాల్గొన్నారు.

# సత్ప్రవర్తన ద్వారా సమాజంలో మార్పు తీసుకురావచ్చు.

ప్రతి హిందువు భవద్గీతను అధ్యయనం చేయాలి విద్యతోనే జీవితానికి సంతృప్తి*త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి.

జన్నారం,జనవరి3(ప్రజాజ్యోతి)
నేటి సనాతన ధర్మంలో మన సంస్కృతిని, సమాజాన్ని రక్షించేది మానవుల సత్ప్రవర్తనేనని శ్రీ శ్రీ శ్రీ త్రిదండి దేవానాత రామానుజ జీయర్ స్వామి అన్నారు.శనివారం రోజున మండలంలోని కలమడుగు నర నారాయణ స్వామి దేవస్థానం ను సందర్శించారు. ధనుర్మాసం పురస్కరించుకొని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల విద్యార్థులకు భగవద్గీత పై అవగాహన కల్పించడంతోపాటు మానవతా విలువలు నేర్పించడం కోసం ప్రజ్ఞా వికాస్ , వికాస తరంగాణి ఆధ్వర్యంలో ప్రజ్ఞ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి శేఖర్ రావు ఆధ్వర్యంలో త్రిదండి చిన్న జీయర్ స్వామి ఆదేశాల మేరకు త్రిదండి దేవనాథ రామానుజ జీయర్ స్వామి పర్యటన చేశారు. నర నారాయణస్వామి ఆలయ పూజారి కాకేరి రాజ నరేంద్ర శర్మ,సర్పంచ్ బొంతల నాగమణి మల్లేష్, ఉప సర్పంచ్ లింగన్న, ఆలయ కమిటీ చైర్మన్ స్వదేష్ రావు లు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆలయ ఆవరణలో



మాట్లాడుతూ ప్రతి హిందువు భగవద్గీతను నేర్చుకోవాలని, రోజుకు రెండు శ్లోకాలు చదివినా ఎంతో ప్రయోజనకరమని అన్నారు. కలమడుగులో భగవద్గీత పారాయణం చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. అనంతరం జన్నారం మండల కేంద్రంలోని స్లేట్ హై స్కూల్ కు వెళ్లగా స్లేట్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ ఏనుగు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆయనకు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా విద్యార్థులకు భవద్గీత ప్రవచనాలతో పాటు చదువుతోపాటు విలువలను పెంపొందించుకోవడం , శాంతి తో కలిగే ప్రయోజనాలు , చిన్న జీయర్ స్వామి చేస్తున్న సేవలను వివరించారు. చిన్న జీయర్ స్వామి గారు వాట్సాప్ ద్వారా భవద్గీత ప్రవచనాలు చేయడంతో



పాటు వారి సందేశాలను వినిపిస్తారని పేర్కొన్నారు. దీని ద్వారా దేశంలో శాంతి నెలకొల్పుతోందని ప్రతి ఒక్కరు భవద్గీత పారాయణం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థులు విద్యతోపాటుగా మానవత విలువలను తెలుసుకోవాలని సూచించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి విద్యతోనే జీవితంలో సంతృప్తి లభిస్తుందని, పేద విద్యార్థులకు విద్యాదానం చేయాలని ప్రోత్సహించారు.

# ఏ కాంటా వద్ద ఏ తూకంలో ఏ రహస్యం దాగుందో

ఆసిఫాబాద్, జనవరి 03 (ప్రజాజ్యోతి):
ఆసిఫాబాద్ జిల్లా వ్యాప్తంగా వాంకిడి మండలంలోని పలు గ్రామాల్లో పత్తి కాంటాలు పుట్టగొడుగుల్లా వెలిశాయి.ఏది సరైంది ఏది కాదన్నది తెలియకుండా పోయింది.ఏ కాంటా వద్ద ఏ తూకంలో ఏ రహస్యం దాగుందో ననేది తెలియని పరిస్థితి ఏర్పడింది. మండల కేంద్రంలో అర్లి గ్రామానికి పోయే మార్గంలో,ఖమనా గ్రామం మీదుగా సిర్పూర్ కాగజ్ నగర్ కి పోయే మండల కేంద్రంలో కాంటాలు ఉన్నాయి.ఓ ప్రైవేట్ స్కూల్ ఎదురుగా రెండు కాంటాలు నడుస్తున్నాయి.ఇలా మండల కేంద్రంలో ఉన్నాయి. రోడ్డుకు ఇరువైపులా కాకుండా పల్లెల్లో సైతం ప్రైవేట్, తదితర పత్తి కాంటాలు మీడియాకు దర్శనం ఇస్తున్నాయి. రైతుల నుంచి దళారులు, కొనుగోలుదారులు పత్తిని అనుకూల ధరకు కొనుగోలు చేసి రైతులను మోసం చేస్తున్నారని ఆరోపణలు లేకపోలేదు. ప్రతి ఏటా ఇదే తంతుగా సాగుతోందని స్థానికులు తెలిపారు.పాత కాంటాలతో తూకంలో మోసం, ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే తక్కువ ధరకు పత్తిని కొనుగోలు చేస్తున్నారని రైతులు,పలువురు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.మార్కెట్ యార్డుల నిబంధనలను ఉల్లంఘించి గ్రామాల్లోనే కొనడంవంటి సమస్యలు తలెత్తుతున్నాయి.దీనివల్ల రైతులు



నష్టపోతున్నారు.ఎలక్ట్రానిక్ కాంటాలను రిమోట్ కంట్రోల్స్తో నియంత్రించి,ఎక్కువ బరువున్న పత్తిని తక్కువగా చూపించడం. దళారుల దోపిడీకి అడ్డం పడుతోంది.మార్కెట్ యార్డుల్లో కొనాలనే నిబంధన ఉన్నా, దళారులు,మండల కేంద్రంలో పాటుగా గ్రామాల్లోను కాంటాలను పెట్టుకుని కొనుగోలు చేస్తున్నారు.పాత కాంటాలతో రైతులు మోసపోతున్నారు.రైతులు నిబంధనలకు భయపడి తక్కువ ధరలకు అమ్ముకుని అప్పుల పాలవుతున్నారు.ప్రభుత్వం నిర్దేశించిన ధర కంటే తక్కువ ధరకు పత్తిని కొనుగోలు దందా అధికంగా సాగుతోంది. రూ. 7100 క్వింటాలు అంటే ఇదికాక ప్రైవేట్ వసూళ్ల పర్వంగా వ్యాపారం ఉందని ఆరోపణలు తరుచుగా వినిపిస్తున్నాయి.అధికారిక కొనుగోళ్లలో జాప్యంతో కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (సీసీఐ) వంటి సంస్థల కొనుగోలు కేంద్రాల వద్ద స్లాట్ బుకింగ్ వంటి ప్రక్రియలు ఉండటం వల్ల రైతులు దళారుల వైపు మొగ్గు ఎక్కువగా ఆసక్తి చూపుతారు.అధికారిక కేంద్రాల్లో అమ్మడం అంటే రైతులకు భారంగా మారింది. కపాస్ కిసాన్ యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకుని సీసీఐ కేంద్రాల్లో అమ్మడం ఇది సరైన కాంటాలను ఉపయోగించడం జరుగుతుంది.ఇదంతా ఇబ్బంది లేకుండా వెలసిన కాంటాలకు పోతే నిమిషాల్లోనే అమ్మడం మోసం జరుగుతుందని భావించలేకుండా పోతున్నారు.అధికారులు ఎలక్ట్రానిక్, ధృవీకరించబడిన కాంటాలను మాత్రమే ఉపయోగించడంతో రైతులకు మేలుని చేకూర్చుతుంది.తూకంలో మోసం చేస్తున్నట్లు అనుమానం వస్తే అధికారులకు ఫిర్యాదు చేయాలని అంటున్నారు.దళారుల మోసాల వల్ల రైతులు ఆర్థికంగా నష్టం వాటిల్లుతుందని వాపోతున్నారు. సంబంధిత శాఖ అధికారుల పర్యవేక్షణ లోపంతో దళారీ దందాకు అడ్డుకట్ట లేకుండా పోయింది. సంబంధిత శాఖ అధికారులు గ్రామాలలో పర్యటించి తనిఖీ చేయాలని కోరుతున్నారు.ఎంతో కొంత వారి వద్ద తీసుకొని వదిలేస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం.సంబంధిత శాఖ అధికారులు దళారుల వ్యవస్థపై ప్రత్యేక నిఘా పెట్టి మోసాలను అరికట్టాలని మండల,జిల్లా వాసులు కోరుతున్నారు.మరింత వివరాలు సమాచారం తెలియాల్సి ఉంది.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

### దేశ మొదటి మహిళా ఉపాధ్యాయుర లు సావిత్రిబాయి పూలే
### సావిత్రిబాయి ఫులె ఆశయాలను కాపాడాలి మహిళలు అన్ని రంగాలలో ముందు ఉండాలి

వాంకిడి,డిశంబట్ 03(ప్రజాజ్యోతి
తిర్యాని మండలం ఉల్లిపిట్ట గ్రామంలో ప్రాథమిక ఉన్నత పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి డివైఎఫ్ఐఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు డివైఎఫ్ఐజిల్లా అధ్యక్షులు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే నేటి మహిళలకు విద్యార్థినులకు ఆదర్శమని అన్నారు మహారాష్ట్రలోని సాతార జిల్లాలో నయ్ గాం 1831 సంవత్సరంలో జనవరి 3 తేదీన జన్మించి 18 47 సంవత్సరంలో అహ్మద్ నగర్ ఉపాధ్యాయురాలుగా శిక్షణ పొంది
తన భర్త జ్యోతిరావు పూలేతో కలసి క్రింది కులాల బాలికల కోసం 1848 లో పూణేలో మొదటి పాఠశాల ప్రారంభించారు 1849 సంవత్సరంలో అస్పృశ్యులకు విద్య బోధన కోసం తన భర్తతో కలిసి అత్తగారిలు వదిలి బయటకు వచ్చిన మహనీయురాలు సావిత్రిబాయి అన్నారు. సంఘ బహిష్కృతులైన తల్లి పిల్లల కోసం శరణాలయులు స్థాపన చేశారు. 1852వ సంవత్సరంలో పూలే దంపతులను విద్యారంగ కృషికి గుర్తింపుగా వారిని ప్రభుత్వం విద్యాశాఖ ద్వారా సత్కరించింది మహారాష్ట్రలోని కరువు ప్రాంతంలో సత్యశోధక్ కార్యకర్తలతో సహాయ కార్యక్రమాలు చేసింది సత్యశోధక్ సమాజానికి అధ్యక్షురాలుగా 1898 వ సంవత్సరంలో ఎన్నిక కావడం జరిగింది ప్లేగు బాధితులకు సేవ కేంద్రాలు ఏర్పాటు చేసి సేవలు చేస్తూ 18 97 వ సంవత్సరంలో ప్లేగు బాధితులకు సేవ చేస్తూ ప్లేగు వ్యాధి సోకించి ఆమె మరణించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ తీర్యాని మండల ఉపాధ్యక్షులు చున్నార్ కార్ నితిన్ మండల సహయ కార్యదర్శి దీక్షిత్ మండల ఉపాధ్యక్షులు




మాల్కడి నాగేష్
మరియు డివైఎఫ్ఐ ఉల్లిపిట్ట గ్రామ కమిటీ సభ్యులు తలపెల్లి నిఖిత దాగం శ్రావణి బోర్కుంట సోని. కార్తీక్ భరత్ నితిన్ విద్యార్థులు ఉపద్యయులు పల్గొనరు

# సరండిలో కంట్రోల్ బియ్యం పట్టేందుకు పడిగాపులతో తలనొప్పి

### సిగ్నల్ లేదంటారు..కాసేపు అని రోజంతా
### డీలర్ ని బండి మీద తెస్తే ముందుగా బియ్యం
### బియ్యాన్ని కాసేపు సంచుల్లో నింపిన ముందుగానే పట్టొచ్చు

ఆసిఫాబాద్, జనవరి 03 (ప్రజాజ్యోతి):
ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం సరండి గ్రామపంచాయతీ గ్రామంలో ప్రతి నెల కంట్రోల్ బియ్యం పట్టాలంటే గ్రామస్తులకు తలనొప్పిగా మారింది. ప్రతినెలా గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతినెలా బియ్యాన్ని పట్టేందుకు రోజంతా గడిచిన తమ బాధను వినే నాధుడు లేదని వాపోతున్నారు. డీలర్ వస్తారని మొదలుకొని పడిగాపులు





కాసిన సంచుల్లో బియ్యం వస్తాయో రావో అంటూ ఎదురుచూపులే తరువాయి అంటున్నారు. సిగ్నల్ అంటూ బండి మీద తెచ్చారంటూ నేనే ముందంటూ కొందరు ఇష్టం ఉన్నట్లు ముందుగా బియ్యం అంటూ పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్య ప్రతోనేల కంట్రోల్ కి అని తెలిపారు. ప్రభుత్వ కంట్రోల్ బియ్యాన్ని పట్టేందుకు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నామని గ్రామస్తులు ఆరోపించారు.డీలర్ సంజీవ్ ని అడిగితే పొంతన లేని సమాధానాలు చెబుతారన్నారు. కొందరు వయసై పోయిన మొసలి వాళ్ళ బాధలు వర్ణనాతీతం తిండి, పనులు వదిలేసి కంట్రోల్ బియ్యం ఇచ్చే చుట్టుపక్కల ప్రజలు పడిగాపులు కాయాల్సిందని అంటున్నారు.సిగ్నల్ లేదని తలుపులు వేస్తే మళ్ళీ తలుపులు తీసే దాకా ఎదురు చూపే..క్యూలో ఉన్నవారు కూర్చుంటే ఎగసి పడే వారు పట్టుకుని పోతుంటే అమాయకులు బలి అన్నవిదంగా దుస్థితి ఉంటుందని స్థానికులు ఆరోపించారు. ఈ కంట్రోల్ సమస్య తీరేదెప్పుడని ప్రజలు తలలు పట్టుకుంటున్నారు.

# రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకం

### రోడ్డు భద్రత అవగాహన మోటార్ సైకిల్ ర్యాలీ

ఆసిఫాబాద్, జనవరి 03 (ప్రజాజ్యోతి):
జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా ఆసిఫాబాద్ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు మోటార్ సైకిల్ ర్యాలీని నిర్వహించారు.ఈ ర్యాలీ ని జిల్లా పోలీస్ కార్యాలయం నుండి జెండా ఊపి ఎస్పీ నితిక పంత్ ప్రారంభించారు. సబ్ జైలు, పోలీస్ స్టేషన్, కె.బి చౌక్ మీదుగా బస్టాండ్ వరకు కొనసాగింది. తిరిగి కె.బి చౌక్ నుండి జిల్లా పోలీస్ కార్యాలయం వరకు నిర్వహించారు.జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే, జిల్లా ఎస్పీ నితికా పంత్ , ఎఎస్పీ చిత్తరంజన్ లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే మాట్లాడుతూ.. రోడ్డు ప్రమాదాల నివారణలో ప్రతి ఒక్కరి బాధ్యత ఎంతో కీలకమని తెలిపారు. హెల్మెట్ ధరించడం, సీటు బెల్ట్ వినియోగం, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని, రోడ్డు భద్రతపై ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోరారు. ఈ రోడ్డు భద్రత అవగాహన



కార్యక్రమాలు పోలీస్ శాఖ రవాణా శాఖ రెవెన్యూ శాఖ మరియు ఇతర శాఖల సమన్వయంతో నిర్వహిస్తున్నామని కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ నితికా పంత్ మాట్లాడుతూ.. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం వల్ల అనేక విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని, ప్రజలందరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని అన్నారు. ముఖ్యంగా యువత మద్యం సేవించి వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ కచ్చితంగా ధరించి, జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ప్రజల భద్రత మరియు రక్షణ ప్రధాన ధ్యేయంగా పోలీస్ శాఖ పనిచేస్తుందని ఎస్పీ తెలిపారు.కాగజనగర్ డిఎస్పీ వాహిదుద్దీన్, అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాజమల్లు, ఆసిఫాబాద్ సిఐ బాలాజీ వరప్రసాద్, వాంకిడి సీఐ సత్యనారాయణ, కాగజనగర్ టౌన్ సీఐ ప్రేమ్ కుమార్, ఆర్. ఐ లు అంజన్న, విద్యాసాగర్, ఎస్.ఐ లు, ఆర్.ఎస్.ఐ లు, ఇతర శాఖలకు చెందిన అధికారులు, స్పెషల్ పార్టీ సిబ్బంది, మహిళ పోలీస్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బిర్నంది లో సావిత్రి భాయి పూలే జన్మదిన వేడుకలు

ఖానాపూర్ జనవరి 3 (ప్రజా జ్యోతి)
మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జన్మదిన వేడుకలు ఖానాపూర్ మండలంలోని బీర్ నంది జిల్లా పరిషత్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను





జె వనజ బి శ్రీదేవి శ్రీవాణి లలితలను హైస్కూల్ హెచ్ ఎం జి ఎల్ వి ప్రసాద్ పంచాయతీ సెక్రటరీ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సన్మానించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి నారాయణ ముత్తన్న రాఘవేందర్ తదితరులు పాల్గొన్నారు ఏ రంగాల్లోనైనా మహిళలు ముందుండాలన్న ఉద్దేశంతో స్ఫూర్తినిచ్చిన సావిత్రిబాయి పూలే ఆశాలకు అనుగుణంగా మెలగాలని పలువురు అన్నారు

## రెసిడెన్షియల్ పాఠశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

ఆదిలాబాద్ టౌన్ జనవరి 3 ( ప్రజాజ్యోతి )
అదిలాబాద్ లోని అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో శనివారం సావిత్రి పూలే జయంతి వేడుకలు నిర్వహించారు. మహిళా ఉపాధ్యాయురాలు అయిన హరికని తోటి ఉపాధ్యాయులు సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి అని తనను మహిళలు అందరూ ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని,దేశ అభివృద్ధికి మహిళా అభివృద్ధికి చదువు ఒక్కటే మార్గం అని నమ్మి గొప్ప మహిళామణి సావిత్రి పూలే బాయి అని కొనియాడారు. ఆశయ సాధనలో ప్రతి మహిళలు పయనించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రవికాంత్ రెడ్డి , గణేష్, రాజన్న, దత్తు తదితరులు పాల్గొన్నారు.



# యువతలో రోడ్డు భద్రతా చైతన్యం - బాలుర జూనియర్ కళాశాలలో 300 మంది విద్యార్థులతో భద్రత ప్రమాణం

- రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా 2 టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం

మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంక్షేమకరమైన రోడ్ల కోసం ప్రతి పౌరుడు ట్రాఫిక్ నియమాలు కచ్చితంగా పాటించాలని అవగాహన కల్పించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు రోడ్డు భద్రతా మాసోత్సవాల భాగంగా 2 టౌన్ పోలీస్ ఆధ్వర్యంలో ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సుమారు 300 మంది విద్యార్థులతో రోడ్డు భద్రత ప్రమాణం చేయించారు. ఈ సందర్భంగా 2 టౌన్ ఇన్స్పెక్టర్






మొహమ్మద్ ఎజాజుద్దీన్ మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి డ్రైవింగ్, మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైందని, తమ జీవితంతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా రక్షించే బాధ్యత మనందరిది అని విద్యార్థులకు సూచించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించి రోడ్డు భద్రతకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ భగవంత చారి, సబ్ ఇన్స్పెక్టర్లు విజయభాస్కర్, నరేందర్ రెడ్డి, వుమెన్ ఎఎస్ఐ సాయి నిర్మల్, అధ్యాపక బృందం మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై సామూహిక చైతన్యం

- వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో 250 మంది విద్యార్థులు, ప్రజలతో భద్రత ప్రమాణం
- రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా అవగాహన కార్యక్రమం నిర్వహించిన వన్ టౌన్ పోలీస్

మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ దరావత్ జానకి ఆదేశాల మేరకు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో అవగాహన






కార్యక్రమం నిర్వహించబడింది. వన్ టౌన్ ఇన్స్పెక్టర్ అప్పయ్య ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సబ్ ఇన్స్పెక్టర్ సీనయ్యతో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్స్పెక్టర్ అప్పయ్య మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనాలు నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, అధిక వేగం, ర్యాష్ డ్రైవింగ్, ట్రిపుల్ రైడింగ్, మద్యం సేవించి వాహనాలు నడపడం, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటి ప్రమాదకర అలవాట్లకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు. ప్రతి ఒక్కరి జీవితం అమూల్యమైందని, ట్రాఫిక్ నిబంధనలు పాటించడం ద్వారా మన ప్రాణాలతో పాటు ఇతరుల ప్రాణాలను కూడా కాపాడగలమని పేర్కొన్నారు. కార్యక్రమంలో సుమారు 250 మంది విద్యార్థులు, అధ్యాపకులు మరియు ప్రజలతో రోడ్డు భద్రత ప్రమాణం చేయించారు. జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించి పోలీస్ శాఖకు సహకరించాలని జిల్లా పోలీస్ శాఖ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేసింది.

# శివాజీ విగ్రహ ప్రతిష్టాపనకై రూ.4 లక్షలు విరాళం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి): మఖ్తల్ మండలం చిట్యాల గ్రామంలో చత్రపతి శివాజీ యూత్ కమిటీ ఆధ్వర్యంలో నిర్మిస్తున్న నూతన చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్టాపన కొరకు చిట్యాల ముదిరాజ్ సంఘం సభ్యులు నాలుగు లక్షల రూపాయల విరాళాన్ని నిర్మాణ కమిటీకి అందజేయడం జరిగింది. గ్రామంలో ప్రతిష్టించనున్న శివాజీ



విగ్రహానికి వారి వంతుగా సహాయం చేయడం అభినందనీయమని పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముదిరాజ్ సంఘం పెద్దలు మాట్లాడుతూ శివాజీ విగ్రహం ఏర్పాటు చేయడం కోసం ముందుకు వచ్చిన యువకులను అభినందించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సన్మార్గంలో పయనించాలని. శివాజీ మహారాజ్ అడుగుజాడల్లో యువత ప్రయాణించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చిట్యాల గ్రామం ముదిరాజ్ సంఘం సభ్యులు, చత్రపతి శివాజీ విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# అధికారుల సమన్వయంతో పంచాయతీ ఎన్నికలు విజయవంతం

నాగర్ కర్నూల్ జనవరి 3 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) అధికారుల సమన్వయంతోనే గ్రామపంచాయతీ ఎన్నికలు విజయవంతంగా నిర్వహించామని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లాలో మూడు దశల్లో నిర్వహించిన రెండవ సాధారణ గ్రామపంచాయతీ ఎన్నికలు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా, విజయవం తం చేయడంలో ప్రతి అధికారి కృషి ఎనలేనిదని కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు.శనివారం నాగర్ కర్నూల్ పట్టణ కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో గ్రామపంచాయతీ ఎన్నికల విజయోత్సవ అభినందన సభను జిల్లా పంచాయతీ అధికారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అన్ని శాఖల అధికారులు, అన్ని స్థాయిల అధికారులను, సిబ్బందిని అభినందించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకటించిన నాటి నుండి ఎన్నికల ప్రక్రియ పూర్తి అయ్యే వరకు అధికారులు అందరు సమన్వయంతో పనిచేయడం వల్లనే ఎన్నికలు సజావుగా నిర్వహించగలిగామని తెలిపారు.ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా అధికారులు



అప్రమత్తంగా వ్యవహరించాలని, జిల్లా పంచాయతీ అధికారిగా అదనపు బాధ్యతలు స్వీకరించి తక్కువ సమయంలోనే ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించ గలిగారని జిల్లా పంచాయతీ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. జిల్లా పంచాయతీ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న ప్రతి నోడల్ అధికారిని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. వారి వారి ఆధ్వర్యంలో అప్పగించిన పనులను సజావుగా



పూర్తిచేస్తూ ఎన్నికల నిర్వహణలో ముందు నిలిచారని కలెక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులు సమర్థంగా అందజేస్తే ఎన్నికల్లో ఎలాంటి సమస్యలు రావని మన జిల్లాలో ఎన్నికల సిబ్బందికి శిక్షణ తరగతులను సమర్థవంతంగా అమలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఇదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కూడా జిల్లాలో మంచి పేరు వచ్చేలా సమర్థవంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఈ సందర్భంగా సూచించారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో పనిచేయడం ఒత్తిడి లేకుండా ప్రశాంత వాతావరణంలో పని చేసేలా కలెక్టర్ నాయకత్వం వహిస్తూ, అధికారులను సమన్వయంతో పని చేసేలా పర్యవేక్షించడం వల్లే ఎన్నికలను ఇంత విజయవంతం చేయగలిగామని అదనపు కలెక్టర్లు అధికారులు ఈ సందర్భంగా కలెక్టర్ కృషిని ప్రత్యేకంగా ప్రస్తావించారు. అనంతరం కలెక్టర్ బాదావత్ సంతోష్ ను శాలువాతో సత్కరించారు.
ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అమరేందర్, దేవ సహాయం, జిల్లా పంచాయతీ అధికారి శ్రీరాములు, డిప్యూటీ సీఈవో, గోపాల్ నాయక్, ఆర్డీవోలు తాసిల్దార్లు ఎంపీడీవోలు జిల్లా అధికారులు ఎన్నికల విధులు నిర్వహించిన నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక రుగ్మతల నిర్మూలనలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం:జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్

గద్వాల జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): విద్యార్థులకు విద్యా బోధనతోపాటు బాల్య వివాహాలు,బాల కార్మిక వ్యవస్థ వంటి సామాజిక




రుగ్మతలను తొలగించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ అన్నారు.దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతినీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించిన నేపథ్యంలో శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉత్తమ మహిళ ఉపాధ్యాయుల పురస్కార ప్రధానోత్సవ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మొదట కలెక్టర్ సంబంధిత అధికారులతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి, సావిత్రిబాయి చిత్రపటానికి పూజలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సమాజంలో నేటికీ అక్కడక్కడ మహిళల పట్ల వివక్ష కొనసాగుతోందనీ పూలే స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ స్త్రీ విద్యకు కృషి చేయాలన్నారు.19వ,శతాబ్దంలో మన దేశంలో మహిళలకు చదువు నేర్పించేందుకు ఎన్నో అవాంతరాలను ఎదుర్కొని మహాత్మా జ్యోతిరావు




పూలే విశేష కృషి చేయగా,ఆయన సహకారంతో సావిత్రిబాయి పూలే 1848లో పూణేలో మహిళలకు మొట్టమొదటి పాఠశాలను ఏర్పాటు చేసి విద్యా బోధన చేశారన్నారు.ఆమె స్ఫూర్తితో మహిళ ఉపాధ్యాయులు పుస్తకాల్లోని పాఠ్యాంశాలనే కాక విద్యార్థులకు సామాజిక అంశాల పట్ల కూడా అవగాహన కల్పించాలన్నారు.మన జిల్లాలో కొన్ని మారుమూల ప్రాంతాల్లో నేటికీ కొంతమంది బాల్యవివాహాలను చేస్తున్నారని,ఇతర రుగ్మతులను కూడా రూపుమాపేందుకు ఉపాధ్యాయులు తమ వంతు పాత్ర పోషించాలన్నారు.బాలికలు పదో తరగతి,ఇంటర్ తోనే చదువు మానకుండా ఉన్నత విద్యాభ్యాసం కొనసాగించేలా ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలన్నారు. మన దేశంలో 50 శాతానికి పైగా మహిళ ఉపాధ్యాయులు ఉండడం మనకెంతో గర్వకారణమన్నారు.భవిష్యత్తులో దేశాభివృద్ధికీ కృషి చేసే భావి భారత పౌరులైన నేటి బాలలను ఉత్తములుగా తీర్చిదిద్దే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. అనంతరం ఎంపిక చేసిన 15 మంది ఉత్తమ మహిళా ఉపాధ్యాయులను కలెక్టర్ ఇతర అధికారులతో కలిసి శాలువా,పూలమాలతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారిని విజయలక్ష్మి ,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ నుషిత,బీసీ సంక్షేమ శాఖ అధికారి అక్బర్ పాషా,తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల జాబితా సవరణను వేగవంతం చేయాలి:రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి

గద్వాల జనవరి 03(ప్రజా జ్యోతి ప్రతినిధి): ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి అన్నారు.శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ఎన్నికల అధికారులతో కలిసి రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు,ఎన్నికల అధికారులు,ఈఆర్ఓలతో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ పురోగతిపై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి మాట్లాడుతూ,ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు.బి.ఎల్.ఓ కి ప్రతి రోజు 30–40 ఎంట్రీల లక్ష్యాన్ని







కేటాయించి,ప్రతి ఇంటి వద్దకు వెళ్లి క్షేత్ర స్థాయిలో ఫీల్డ్ సందర్శనలు నిర్వహించి,టార్గెట్ పూర్తి చేయాలని సూచించారు.సూపర్వైజర్లు కూడా ప్రతీ రోజు ఇంటి ఇంటికి వెళ్లి ఫీల్డ్ సందర్శనలు నిర్వహిస్తూ ఎంట్రీలు పూర్తి చేయాలని సూచించారు.ఏ.ఈ.ఆర్.ఓలు మరియు ఈ.ఆర్.ఓ లు స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను సమగ్రంగా పర్యవేక్షించి,వేగంగా పూర్తి చేయాలని సూచించారు.డెస్క్ వర్క్‌ను సమాంతరంగా నిర్వహిస్తూ డేటా సరిగా ఎంటర్ అయ్యేలా చూసుకోవాలని సూచించారు.గద్వాల ఐడిఓసి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్ మాట్లాడుతూ,జోగులాంబ గద్వాల జిల్లాలో ఇప్పటి వరకు 49 శాతం మ్యాపింగ్ పూర్తయిందని,ఎస్ఐఆర్ ప్రక్రియ ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.బీఎల్‌వోలు మరియు సూపర్‌వైజర్లకు లక్ష్యాలు కేటాయించి,క్షేత్ర స్థాయిలో ప్రక్రియను వేగంగా పూర్తి చేస్తామని తెలిపారు.ఈ సమావేశంలో ఆర్డీఓ అలివేలు,ఎన్నికల విభాగం అధికారి కరుణాకర్,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతి సెలవుల్లో ఇళ్ల భద్రతకు అప్రమత్తంగా ఉండండి

- దొంగతనాల నివారణకు జిల్లా ఎస్పీ జానకి సూచనలు
- జిల్లావాసులు స్వగ్రామాలకు వెళ్లే వేళ తగిన జాగ్రత్తలు అవసరం

మహబూబ్‌నగర్ జనవరి 03 ( ప్రజా జ్యోతి బ్యూరో ) సంక్రాంతి పండుగ సందర్భంగా జిల్లావాసులు పెద్ద సంఖ్యలో స్వగ్రామాలకు ప్రయాణం చేయనున్న నేపథ్యంలో ఇళ్లకు తాళాలు వేసి వెళ్లే పరిస్థితుల్లో దొంగతనాల అవకాశం అధికంగా ఉండడంతో ప్రజలు తప్పనిసరిగా భద్రతా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ దరావత్ జానకి సూచించారు. ఈ సందర్భంగా ఆమె ప్రజలకు విస్తృత సూచనలు జారీ చేశారు. ఇంటికి తాళం వేసే ముందు తలుపులు, కిటికీలను బలమైన తాళాలతో సురక్షితంగా మూసివేయాలి. విలువైన నగలు, నగదు, ముఖ్య పత్రాలను బ్యాంక్ లాకర్‌లలో లేదా విశ్వసనీయుల వద్ద భద్రపరచాలి. ఇంట్లో ఎవరూ లేరని బయటకు తెలియకుండా టైమర్ లైట్లు లేదా రాత్రివేళ లైట్లు వెలిగేలా చూడాలి. ఇంటి ముందు పత్రికలు, పాలు, పార్సెల్స్ పేరుకుపోకుండా ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు సమాచారం ఇవ్వాలి. సీసీటీవీ కెమెరాలు, అలారం సిస్టమ్స్ ఏర్పాటు చేస్తే భద్రత మరింత మెరుగుపడుతుంది. సోషల్ మీడియాలో ఇంటి స్థితిగతుల్ని పంచుకోవడం నివారించాలి. పొరుగువారితో సమన్వయం కలిగి ఇళ్లపై పరస్పర నిఘా ఉంచుకోవాలి. తాళాలను



తలుపుల దగ్గర, పూలకుండీలలో, మ్యాట్స్ కింద దాచిపెట్టకూడదు. పనిమనుషులు, డ్రైవర్లు, అపరిచితుల వివరాలను పరిశీలించి మాత్రమే ఇంట్లోకి అనుమతించాలి. ఇంటి పరిసరాల్లోని పొదలు, చెట్లను కత్తిరించి స్పష్టమైన విజిబిలిటీ ఉండేలా చూడాలి. మెయిన్ గేట్ ముందు సెన్సార్ లైట్లు ఏర్పాటు చేయడం ద్వారా అనవసర ప్రవేశాలను నివారించవచ్చు. ప్రయాణ సమయంలో ఎక్కువ రోజులు వాహనాలను ఇంటి దారుల్లో నిలిపివేయకూడదు. బంగారం కొనుగోలు, పండుగ షాపింగ్ వివరాలను బహిరంగంగా చెప్పుకోవడం మానుకోవాలి. ఇంట్లో పనిచేసే వారి వివరాలను పోలీస్ స్టేషన్‌లో వెరిఫికేషన్ చేయించుకోవాలి. అపార్ట్మెంట్లు, కాలనీల్లో వాచ్‌మన్‌లను అప్రమత్తం చేసి గేట్లు సరిగా మూసేలా చూడాలి. అద్దె ఇళ్ల యజమానులు ఖాళీ ఇళ్లపై ప్రత్యేక దృష్టి పెట్టాలి. జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేక బందోబస్తు, నైట్ పెట్రోలింగ్ కొనసాగుతున్నట్లు ఎస్పీ తెలిపారు. ఏదైనా అనుమానాస్పద సమాచారం ఉన్న వెంటనే డయల్ 100 / 112 లేదా జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360కు సమాచారం ఇవ్వాలని ఆమె ప్రజలను కోరారు.

# ఎస్.ఐ.ఆర్ మ్యాపింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలి

- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, జనవరి 3 (ప్రజా జ్యోతి): స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్.ఐ.ఆర్)లో భాగంగా 2025 ఓటర్ జాబితాను 2002 ఎస్.ఐ.ఆర్‌తో మ్యాపింగ్ చేసే ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్‌పై రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఖీమ్యా నాయక్, ఆర్డీవో సుబ్రహ్మణ్యంతో కలిసి వీసీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఈఓ సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ, ఎస్.ఐ.ఆర్‌లో భాగంగా 2002 ఓటర్ జాబితాతో 2025 ఓటర్ జాబితా మ్యాపింగ్ ప్రక్రియలో




తెలంగాణ రాష్ట్రం ఆశించిన స్థాయిలో పురోగతి సాధించలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటివరకు కేవలం 41 శాతం మాత్రమే మ్యాపింగ్ పూర్తయ్యిందని, రాబోయే 15 రోజుల్లో 70 శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్ని జిల్లాల కలెక్టర్లను ఆదేశించారు. ప్రతి బూత్ స్థాయి అధికారి (బిఎల్ఓ) రోజుకు కనీసం 30 ఎంట్రీలను లక్ష్యంగా పెట్టుకుని మ్యాపింగ్ చేయాలని సూచించారు. అలాగే ఎస్.ఐ.ఆర్–2002ను ఎస్.ఎస్.ఆర్–2025తో లింక్ చేయడంతో పాటు, 2002 ఓటర్లను వారి కుటుంబ సభ్యులతో అనుసంధానం చేసే ప్రక్రియను కూడా వేగవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ ఆదర్శ్ సురభి మాట్లాడుతూ, వనపర్తి జిల్లాలో ఇప్పటివరకు 52 శాతం మాత్రమే మ్యాపింగ్ పూర్తయ్యిందన్నారు. ముఖ్యంగా వనపర్తి మండలంలో కేవలం 24 శాతమే పురోగతి ఉందని, ఈ మండలంలో ప్రత్యేక దృష్టి సారించి పనులు వేగవంతం చేయాలని ఆదేశించారు. ప్రతి బిఎల్ఓ రోజుకు 30 నుంచి 40 మందిని మ్యాపింగ్ చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు. ఈ విషయంలో బూత్ స్థాయి అధికారులకు కఠిన సూచనలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో తహసిల్దార్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# పురపాలిక వార్డుల వారీగా పకడ్బందీ ఓటరు జాబితా సిద్ధం చేయాలి

వనపర్తి ప్రతినిధి, జనవరి 3 (ప్రజా జ్యోతి): వనపర్తి జిల్లాలో మున్సిపాలిటీ ఎన్నికల నిర్వహణకు వార్డు వారీగా తప్పులేని ఓటరు జాబితాను పకడ్బందీగా రూపొందించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శనివారం వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో వార్డు వారీగా సిద్ధం చేసిన ముసాయిదా ఓటరు జాబితాను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అక్టోబర్ 1, 2025 నాడు ప్రచురించిన అసెంబ్లీ తుది ఓటరు జాబితా ఆధారంగానే మున్సిపల్ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆ తేదీ తర్వాత నమోదైన కొత్త ఓటర్లు, మరణించిన ఓటర్ల పేర్లను పరిగణనలోకి తీసుకోవడం జరగదని స్పష్టం చేశారు. అక్టోబర్‌లో ప్రకటించిన అసెంబ్లీ తుది ఓటరు జాబితా నుంచి పార్ట్ వారీగా వార్డుల మ్యాపింగ్ చేపట్టి, ఇంటి చిరునామా ఆధారంగా వార్డు ఓటరు జాబితాను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా ఒకే ఇంట్లో ఉన్న ఓటర్లు అందరూ ఒకే వార్డులో ఉండేలా చూడాలని సూచించారు. అలాగే మున్సిపల్ కౌన్సిలర్‌గా పోటీ చేయదలచుకున్న అభ్యర్థుల ఓట్లు వారి స్వంత వార్డులోనే ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు మున్సిపాలిటీ కార్యాలయంలో ఉంచిన ముసాయిదా ఓటరు జాబితాను పరిశీలించి, ఏవైనా మార్పులు, చేర్పులు ఉంటే జనవరి 5 లోపు మున్సిపాలిటీ కార్యాలయంలో ఫిర్యాదు చేయాలని కలెక్టర్ సూచించారు. సమస్యల పరిష్కారం అనంతరం జనవరి 10న అన్ని మున్సిపాలిటీల్లో తుది ఓటరు జాబితాను విడుదల చేస్తామని తెలిపారు. వార్డు వారీగా తప్పులేని ఓటరు జాబితా సిద్ధమైతే మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించవచ్చని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో



అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) యాదయ్య, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, తహసిల్దార్ రమేష్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ

-సావిత్రి బాయి పూలే ఘనంగా నివాళులర్పించిన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, జనవరి 03 (ప్రజా జ్యోతి): అనగారిన వర్గాల విముక్తి కోసం పాటూ పడి మహిళల హక్కుల కోసం నిరంతరం పోరాడిన మహా త్యాగశీలి సావిత్రిబాయి పూలే అని అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య అన్నారు. శనివారం నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ భవన్ లో డా,,బి ఆర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సావిత్రి బాయి పూలే జయంతి నిర్వహణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కె. కుర్మయ్య సభ్యులతో కలిసి సావిత్రిబాయి పూలే వేసి ఘనంగా నివాళులర్పించారు. సంఘం అధ్యక్షుడు కె.కుర్మయ్యతో పాటు పలువురు మాట్లాడుతూ నేటితరం మహిళలు ఆమెని స్ఫూర్తిగా తీసుకొని సామాజిక మార్పు కోసం ముందుకు సాగాలని మహిళ చైతన్యమే జాతి విముక్తి అనీ అదే స్ఫూర్తితో నేటితరం మహిళలు ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఆధునిక భారతదేశంలో అభివృద్ధిలో మహిళలకు ప్రభుత్వాలు విస్తృత అవకాశాలు కల్పించాలని పలువురు సావిత్రి బాయి పూలే సేవలను కొనియాడారు. ఈ అంబేద్కర్ యువజన సంఘం మాజీ అధ్యక్షుడు జె.నర్సిములు,అంబేద్కర్ యువజన సంఘం కార్యవర్గ సభ్యులు ప్రవీణ్,బహుజన విద్యార్థి కన్వీనర్ జీ. నరేష్ ,జాను, బి ఆర్ ఎస్ పార్టీ యూత్ నాయకులు జె సాగర్ తదితరులు పాల్గొన్నారు.



# యువత చదువుతో పాటు,క్రీడల్లోనూ రాణించాలి:సరిత తిరుపతయ్య

మల్దకల్ జనవరి03(ప్రజా జ్యోతి డివిజన్): సంక్రాంతి పండుగ సందర్భంగా మల్దకల్ మండల కేంద్రంలో నిర్వహించిన మల్దకల్ మండల ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవానికి జెడ్పి మాజీ ఛైర్‌పర్సన్,గద్వాల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సరిత తిరుపతయ్య ముఖ్య అతిథిగా హాజరై టోర్నమెంట్‌ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ముందుగా మల్దకల్ తిమ్మప్ప స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆమె మాట్లాడుతూ,యువత చదువుతో పాటు క్రీడా రంగంలోనూ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు.క్రీడల వల్ల శారీరక దృఢత్వంతో పాటు మానసిక వికాసం కూడా కలుగుతుందని,జ్ఞాపకశక్తి పెరుగుతుందన్నారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రీడాకారులకు పెద్దపీట వేస్తూ ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు.గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు భవిష్యత్తులో జాతీయ,అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని ఆకాంక్షించారు.గెలుపు,ఓటములను సమానంగా స్వీకరించాలని,ఓటమితో నిరుత్సాహపడకుండా దానిని విజయానికి నాందిగా తీసుకోవాలని క్రీడాకారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మల్దకల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సర్పంచులు,ఉప సర్పంచులు,మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాజ్యోతి



## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 03, (ప్రజా జ్యోతి) :** భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, అదనపు కలెక్టర్ రవి పూల మాలలు వేసి నివాళులర్పించారు. సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించి విద్యా బోధనలో ఉత్తమ పనితీరు కనబరిచిన మహిళా ఉపాధ్యాయినులను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా శాలువాలతో సత్కరించి ప్రశంస పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే సేవలను గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో వైవి గణేష్, డీఈవో గిరిరాజ్ గౌడ్, బీసీ సంక్షేమ శాఖ అధికారి నరసింహ స్వామి, విద్యాశాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## జిలుగుల గ్రామంలో మహిళ సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

ప్రథమ బహుమతి, వరలక్ష్మి గ్రామక్య
సంఘానికి చెందిన పెద్ది రజిని శ్రీరామోజు జ్యోతి





**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం జిలుగుల గ్రామంలో తొలి మహిళా గ్రామ సర్పంచ్ ఘనబోయిన సృజన ఉప సర్పంచ్ పెద్ది శ్రీపాల్ రెడ్డి అధ్యక్షతన శనివారం జిలుగుల గ్రామపంచాయతీ ఆవరణంలో మహిళా సంఘాల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో వరలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు ఎం. మంజుల, వివో ఏ. రావుల స్వరూప, మరియు మహాలక్ష్మి గ్రామక్య సంఘం అధ్యక్షురాలు కె. విమల, వివో ఏ. టి. స్వప్న మహిళ సంగం సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంత చేశారు. గ్రామ మహిళలు పెద్ద సంఖ్యలో ఆసక్తిగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి పిఎస్ హెచ్ఎం జి. సునంద, కె. స్వప్న హాజరై మహిళలను ప్రోత్సహించారు. మహిళలంటేనే అన్ని రంగాల్లో ముందుంటారని ఈ సందర్భంగా తెలిపారు. ముగ్గుల పోటీల్లో ప్రథమ బహుమతి గెలుపొందిన వరలక్ష్మి గ్రామక్య సంఘానికి చెందిన పెద్ది రజిని, శ్రీరామోజు జ్యోతి, ద్వితీయ బహుమతి గెలుపొందిన మహాలక్ష్మి గ్రామైక్య సంఘానికి చెందిన మిరియాల నిర్మల, ఆరేపల్లి రమ్య సమైక్య సంఘాల సభ్యురాళ్లకు బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కారోబార్ ఎండి హైమద్ పాషా,గ్రామ మహిళలు సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

- మహిళ ఉపాధ్యాయులను సత్కరించిన జిలుగుల జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్
- జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపల్ నరహరి రవీందర్ రెడ్డి





**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజా జ్యోతి) :** ఎల్కతుర్తి మండల కేంద్రంలోని జిలుగుల గ్రామంలో జెడ్పీ హెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా సావిత్రి పూలే 195వ జయంతి పాఠశాల ప్రిన్సిపాల్ నరహరి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశంలో తొలి మహిళ ఉపాధ్యాయురాలు సామాజిక విప్లవకారిని, స్త్రీ విద్యకు మార్గదర్శకురాలు అయిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఒక వ్యక్తి మాత్రమే కాదు ఆమె ఒక ఉద్యమమని మహిళలకు విద్య అవసరం లేదన్న అంద విశ్వాసాలు ప్రబలంగా ఉన్న కాలంలో ఎన్నో అవమానాలు, అవరోధాలు, ఎదుర్కొంటూ ఆమె ధైర్యంగా ముందుకు సాగిందని కీర్తించారు. విద్య ఆయుధమని నమ్మి బాలికల కోసం పాఠశాలలు ప్రారంభించి సమాజంలో సమానత్వానికి బలమైన పునాది వేశారని కొనియాడారు. విద్య లేకుండా విముక్తి లేదు అన్న సందేశాన్ని తన జీవితముతోనే నిరూపించిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని ఆమె చూపిన మార్గంలో నడవడం ద్వారా ప్రతి బాలికకు విద్యా ప్రతి మహిళకు గౌరవం ప్రతి పౌరుడికి సమాన అవకాశాలు కల్పించడమే అని అన్నారు. సావిత్రిబాయి జయంతి సందర్భంగా కె. స్వప్న, పి. హేమాలత, బి. సమత, మహిళ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించిన జిలుగుల జెడ్పీ హెచ్ఎస్ పాఠశాల ప్రిన్సిపాల్ పాఠశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూమిని కాపాడే అధికారి లేడా ? అంటూ దళితుల ఆవేదన

- ప్రభుత్వ కెనాల్ భూమి ఆక్రమణపై దళితుల ఆగ్రహం - అధికారుల నిర్లక్ష్యంపై మండలంలో తీవ్ర అసంతృప్తి
- మండల తహసిల్దార్కు ఫిర్యాదు చేసినా ఎలాంటి స్పందన లేదు..? - ఎస్సారెస్పీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదు..?







**ఎల్కతుర్తి జనవరి 03 (ప్రజా జ్యోతి) :** హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లి , దగ్గువారి పల్లె మధ్యలో ఉన్న టిబిఎం%--%20 పరిధిలోని ప్రభుత్వ కెనాల్ భూమిని అక్రమంగా ఆక్రమించుకొని, దళితులకు చెందిన పొలాలకు వెళ్లే మార్గాన్ని మూసివేశారని గ్రామస్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూమి సమీపంలో జెసిపితో కాల్వ తవ్వుతుండగా ఎందుకు తవ్వుతున్నారని సూరారం గ్రామానికి చెందిన బచ్చు శ్రీనివాస్ రావు తండ్రి రామారావు తల్లి, అక్కడికి చేరుకొని జెసిపిని నిలిపివేశారని తెలిపారు. ఈ విషయంపై ఇప్పటికే 2023లో గ్రీవెన్స్ సెల్ ద్వారా కలెక్టర్కు ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోలేదని బాధితులు ఆరోపిస్తున్నారు. అలాగే గత నెల 17,12,2025 వ తేదీన మండల తహసిల్దార్కు ఫిర్యాదు చేసినా ఇప్పటివరకు ఎలాంటి స్పందన లేదని వాపోతున్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన రైతులకు తీవ్ర అన్యాయం జరుగుతున్నా, ఏ అధికారికి మొరపెట్టుకున్నా చర్యలు తీసుకోవడం లేదని వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా తహసిల్దార్ జోక్యం చేసుకొని అక్రమ ఆక్రమణలపై చర్యలు తీసుకుని, ప్రభుత్వ భూమిని కాపాడి దళితుల పొలాలకు దారి కల్పించాలని డిమాండ్ చేశారు.అలాగే ఎస్సారెస్పీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని, హైడ్రా చర్యలు పట్టణ ప్రాంతాలకు మాత్రమేనా? గ్రామాలకు వర్తించవా? ప్రభుత్వ భూమిని కాపాడే అధికారి లేడా? అంటూ దళితులు ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమంలో జూపాక ఎల్లయ్య, కామెర గాలిబు, కామెర దీపక్, జాజాల మొగిలి, గొల్లెన లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నూతన ప్రజాప్రతినిధులకు ఆరే సంక్షేమ సంఘం శుభాకాంక్షలు

- ప్రజా ప్రతినిధులను సన్మానించిన నాగుర్ల



**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 03, (ప్రజా జ్యోతి) :** నడికూడ మండలంలో నూతనంగా ఎన్నికైన ఆరెకుల ముద్దుబిడ్డలు నడికూడ గ్రామ సర్పంచ్ కుడ్ల మలహలరావు, వరికోల్ గ్రామ ఉపసర్పంచ్ మురాల భుజంగరావులకు ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకత్వం శుభాకాంక్షలు తెలిపింది. ఈ సందర్భంగా గురువారం హనుమకొండ భవానీనగర్లో ఆరే సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు నాగుర్ల వెంకటేశ్వరరావును నూతన సర్పంచ్, ఉపసర్పంచ్లు మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. అనంతరం సర్పంచ్ మలహలరావు, ఉపసర్పంచ్ భుజంగరావులను శాలువాలతో సత్కరించి నాగుర్ల శుభాకాంక్షలు తెలిపారు. ప్రజాసేవలో నిబద్ధతతో పనిచేసి గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఆరె కుల మండల అధ్యక్షులు లోకటి నాగేష్, జిల్లా ఉపాధ్యక్షులు వరికెల కిషన్ రావు, నడికూడ ఆరెకుల యువ నాయకులు మోకిడి రాజు తదితర రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొని నూతన ప్రజాప్రతినిధులకు అభినందనలు తెలిపారు.

## సావిత్రిబాయి పూలే ఆశయ సాధనే బహుజనుల లక్ష్యం

బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి



**నల్లబెల్లి, జనవరి 3 (ప్రజాజ్యోతి) :** దేశంలో మహిళా అభ్యున్నతికి, విద్యా వికాసానికి సావిత్రిబాయి పూలే చేసిన పోరాటం మరువలేనిదని బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చింతకింది కుమారస్వామి అన్నారు. శనివారం మండల కేంద్రమైన నల్లబెల్లి గ్రామ పంచాయతీ ఆవరణలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాటి సమాజంలో నెలకొన్న అగ్రవర్ణాల ఆధిపత్యాన్ని, వివక్షను ఎదుర్కొని మహిళలకు అక్షర జ్ఞానాన్ని అందించిన ఘనత సావిత్రిబాయికే దక్కుతుందన్నారు. జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో దేశంలోనే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా బాధ్యతలు చేపట్టి, దళిత, బహుజన వర్గాలతో పాటు అగ్రవర్ణ మహిళలకు కూడా విద్యాబోధన చేశారని కొనియాడారు. విద్య ద్వారానే జ్ఞానం, జ్ఞానం ద్వారానే ప్రశ్నించే తత్వం లభిస్తుందని పూలే దంపతులు బలంగా నమ్మారు. అందుకే ఎన్ని అవమానాలు ఎదురైనా వెనకడుగు వేయకుండా పాఠశాలలు స్థాపించారు అని కుమారస్వామి పేర్కొన్నారు. ప్లేగు వ్యాధిగ్రస్తులకు సేవ చేస్తూ ఆమె ప్రాణత్యాగం చేయడం స్ఫూర్తిదాయకమన్నారు. నేటి కాలంలో విద్యా ప్రైవేటీకరణను అడ్డుకుని, యువతకు విద్య, ఉద్యోగ అవకాశాలు కల్పించడమే ఆమెకు ఇచ్చే నిజమైన నివాళి అని తెలిపారు. బహుజనులు కేవలం ఉత్పత్తి శక్తులుగా కాకుండా, రాజకీయ అధికారాన్ని పొందినప్పుడే సావిత్రిబాయి ఆశయాలు నెరవేరుతాయని ఆయన ఉద్ఘాటించారు. ప్రస్తుత పరిస్థితుల్లో హక్కుల సాధన కోసం దళిత, బహుజనులు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కడియాల క్రాంతి కుమార్, నాగేంద్ర ప్రకాష్, ధర్మేంద్ర, బీసీ నాయకులు రవి, మామిళ్ల వీరారెడ్డి, ఓదెల రవి, సామల రాజు, ఎంఆర్పీఎస్ నాయకులు పరికి రత్నం, పొడేటి సాగర్, ముత్యాల కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పార్టీ శ్రేణులు పనిచేయాలి

- ఎర్రబెల్లి దయాకర్ రావు,చల్లా ధర్మారెడ్డి





**హనుమకొండ జిల్లా ప్రతినిధి, జనవరి 03, (ప్రజా జ్యోతి) :** పరకాల మున్సిపాలిటీ ఎన్నికల్లో పరకాల గడ్డపై గులాబీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని పరకాల మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం

హనుమకొండ లోని మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నివాసంలో పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులతో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పట్టణ అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు, ప్రజల సమస్యల పరిష్కారంలో పార్టీ చేసిన సేవలను ప్రజలకు గుర్తుచేయాలని సూచించారు. అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు తెలియచేయాలని సూచించారు. ఐక్యత, క్రమశిక్షణతో ముందుకు సాగితే పరకాలలో ఘన విజయం సాధించడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే శంకర్ నాయకు, మాజీ ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు,యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం

- దళిత రత్న అయిత మల్లేష్..



**రాయపర్తి జనవరి 3 ప్రజా జ్యోతి :** మహిళా విద్యకు అంకితమై సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికి నిరంతరం పోరాడిన మహనీయురాలు చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని దళితరత్న అయిత మల్లేష్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో అంబేద్కర్ బాబూ జగ్జీవన్ రామ్ మహాత్మ జ్యోతిరావు పూలే సావిత్రిబాయి పూలే నిర్వహణ కమిటీ ఏర్పాటు చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి దళిత రత్న అయిత మల్లేష్, రాయపర్తి ఉపసర్పంచ్ మచ్చ రమేష్, అంబేద్కర్ సంఘం జిల్లా కో కన్వీనర్ గాడి పెల్లి యాకన్న కలిసి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆమె చేపట్టిన విద్యా ఉద్యమమే నేటి సమానత్వ సమాజానికి పునాది అని తెలిపారు. మహిళల విద్య, స్వాతంత్ర్యం, సమాన హక్కుల కోసం ఆమె చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు.సావిత్రిబాయి పూలే ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో ఆచరించాలని, ముఖ్యంగా యువత విద్యను ఆయుధంగా చేసుకొని సమాజ పురోగతికి కృషి చేయాలని వారుపిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర ఎల్లయ్య, ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర నాయకులు దర్గయ్య నాయక్, వార్డ్ మెంబర్స్ ఎండి ఫెరోజ్, గారే విష్ణు, ఎండి హుస్సేన్, ఇల్లందుల చందు , చల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత నట్టల నివారణ మందుల పంపిణీనీ రైతులందరు సద్వినియోగ చేసుకోవాలి

- గ్రామ సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి



**రాయపర్తి జనవరి 3 ప్రజాజ్యోతి :** రాయపర్తి మండల కేంద్రంలో శనివారం పశువులకు, మేకలకు, గొర్లకు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణి కార్యక్రమం నిర్వహించారు. సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న సర్పంచ్ సహేంద్రా బిక్షపతి ముఖ్య అతిథిగా పాల్గొనిమాట్లాడుతూ రైతులందరు పశువులకు నట్టల నివారణ మందుల కార్యక్రమాన్ని సద్వినియోగ పరుచుకోవాలని అన్నారు. అనంతరం యాదవ కాలనిలో గొర్లకు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ చేసినారు. కార్యక్రమంలో రాయపర్తి మండల పశు వైద్యాధికారి శృతి మాట్లాడుతూ గ్రామంలో రైతు అందరు పశు జీవాలకు మేకలకు, గొర్రెలకు నట్టల నివారణకు రైతులు ఉచిత నట్టల నివారణ మందుల పంపిణిని రైతులందరు అందరు ఉపయోగించుకోవాలని జీవాలను అనారోగ్యనికి గురి కాకుండా కాపాడుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతంని సన్మానించిన తూళ్ళ రవి



**వర్ధన్నపేట జనవరి 3, ప్రజా జ్యోతి :** మేడారం జాతర పనుల పరిశీలన నేపథ్యంలో ఎమ్మెల్యే కె.ఆర్. నాగరాజు ఆదేశానుసారంగా శనివారం హనుమకొండ జిల్లాలోని హరిత కాకతీయ హోటల్లో విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్, జాతీయ ఎస్సీ విభాగం చైర్మన్ నాగరి ప్రీతం ని వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు తుళ్ల రవి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తుళ్ల రవి మాట్లాడుతూ, ఎస్సీ వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలను, వివిధ రంగాల్లో కొనసాగుతున్న వెనుకబాటును ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. ఎస్సీల అభివృద్ధి గ నాగరి ప్రీతం నాయకత్వంతోనే సాధ్యమైందని, వారి వద్దకు సమస్యలు తీసుకెళ్లగానే వెంటనే పరిష్కారం లభిస్తోందని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో నిరంతరం సమన్వయం చేస్తూ,దళితుల సమస్యలను పరిష్కరించడంలో ప్రీతం కీలక పాత్ర పోషిస్తున్నారని తూళ్ల రవి అన్నారు. దళితుల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ తరఫున అహర్నిశలు శ్రమిస్తున్న నాయకుడు నాగరి ప్రీతం మేనని కొనియాడారు. అలాగే, ఎస్సీ వర్గీకరణ అంశంలో ప్రభుత్వాన్ని ఒప్పించిన ఘనత కూడా నాగరి ప్రీతం కే దక్కుతుందని తెలిపారు. తనపై నమ్మకం ఉంచి వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా అవకాశం కల్పించిన ప్రీతం విశ్వాసాన్ని వమ్ము చేయకుండా, నిరంతరం దళితులకు న్యాయం చేస్తానని తూళ్ల రవి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులు మల్లెపాక సమ్మయ్య, సూరారపు నిరంజన్, అనిమిరెడ్డి కృష్ణారెడ్డి తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి



**రాయపర్తి జనవరి 3 ప్రజా జ్యోతి :** రాయపర్తి మండలం కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద శనివారం ప్రముఖ సంఘ సేవకురాలు, దేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించిన రాయపర్తి సర్పంచ్ గారే సహేంద్ర బిక్షపతి. రాయపర్తి మండలం మండల కేంద్రంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు అర్పించినమేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గారే సహేంద్ర భిక్షపతి.ఈ కార్యక్రమంలోవార్డు సభ్యులు నూనె అనూష అనిల్, పాపిడికాయల సుజాత అంజయ్య,పంచాయతీ సెక్రటరీ పల్లె వినోద్,జబిల్ కలెక్టరు మల్లయ్య, గ్రామస్తులు పాల్గొన్నారు.


## డిస్నీల్యాండ్‌లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవం





**దామెర, జనవరి 03 (ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లా దామెర మండలం ఒగ్లాపూర్ లోని డిస్నీల్యాండ్ ఉన్నత పాఠశాలలో శనివారం రోజున భారత మొదట మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఎంతో ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల వ్యవస్థాపకులు డి. సదయ్య, బి. లక్ష్మీనివాసం, డైరెక్టర్లు బాలుగు శోభారాణి, డి. మీనా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో కరస్పాండెంట్ శ్రీమతి శోభారాణి, శ్రీమతి మీనాదినేష్, మరియు మహిళా ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. పూర్వకాలంలో స్త్రీలు గడప దాటి బయటికి రాక వంటింటికి పరిమితమయ్యే వారని కానీ నేడు అన్ని రంగాలలో ముందుకు వస్తున్నారని పురుషులు స్త్రీలు అనే తేడా లేకుండా మహిళలు చంద్రమండలానికి కూడా ప్రయాణిస్తూ రాణిస్తున్నారని, దీనికి కారణం విద్య ఒక్కటే అని ప్రతి ఒక్క అమ్మాయి చదువు పట్ల ప్రత్యేక శ్రద్ధతో సమాజంలో ముందుండాలని అన్నారు. సావిత్రిబాయి వేషధారణలో బుద్దె శ్రీహర్ష 9వ తరగతి విద్యార్థిని ఏకపాత్రాభినయం తోటి విద్యార్థులను ఎంతగానో ఆకట్టుకుంది. పాఠశాల వ్యవస్థాపకులు సదయ్య, లక్ష్మీనివాసం గార్లు విద్యార్థులను ఉద్దేశించి అమ్మాయిలు చక్కటి క్రమశిక్షణతో వారికున్న స్వేచ్ఛను హద్దు మీరకుండా కష్టపడి చదివి సమాజంలో మంచి పేరు తెచ్చుకోవాలని, మనదేశంలో గొప్ప మహిళా మూర్తుల జీవిత చరిత్రలు చదివి ఆ విధంగా మీరు కూడా జీవితంలో ఎదిగి దేశానికి సేవ చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు.

## రాయపర్తి సర్పంచ్‌కి సన్మానం చేసిన ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్



**రాయపర్తి, జనవరి 3 ప్రజా జ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ గారే సహేంద్ర బిక్ష పతికి శనివారం శుభాకాంక్షలు తెలియచేసి ఘనంగాసన్మానం చేసిన తెలంగాణా రాష్ట్ర ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ నగరిగారి ప్రితం.ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలో భారీ మెజారిటీతో రాయపర్తి సర్పంచ్ గా విజయం సాధించిన గారే సహేంద్రబిక్షపతి ని ధన్యవాదాలు ఎస్ సి కార్పొరేషన్ చైర్మన్ ప్రీతం హన్మకొండ ఆర్ & బి అతిథి గృహములో కలిసి శుభాకాంక్షలు తెలియచేసి సన్మానం చేయడం జరిగింది.

# ఉద్యమ జీవితంలో భర్తతో కలిసి నడిచిన ఆదర్శ మూర్తి సావిత్రిబాయి పూలే

## పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులను సన్మానించిన తూర్పు గూడెం సర్పంచ్

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
స్త్రీ,పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం తో సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి సావిత్రిబాయి పూలే అని తూర్పు గూడెం సర్పంచ్ దాసరి ఎల్లమ్మ శ్రీను అన్నారు. శనివారం మండల





పరిధిలోని తూర్పు గూడెం గ్రామ ప్రాథమిక పాఠశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సర్పంచ్ దాసరి ఎల్లమ్మ ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మహిళా ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించి మాట్లాడారు. సావిత్రిబాయి పూలే జీవితాన్ని మహిళా ఉపాధ్యాయులు ఆదర్శంగా తీసుకుని సమాజంలో బాధ్యతతో పనిచేయాలని అన్నారు.బురదతో మలినమైన చీరను పాఠశాలకు వెళ్లిన తరువాత మార్చుకుని, మరలా వచ్చేటప్పుడు బురద చీరను కట్టుకుని వచ్చేదనీ,ఎవరైనా అడిగినప్పుడు ధైర్యంగా 'నా విధిని నేను నిర్వహిస్తున్నాను' అని చెప్పేదన్నారు. నాడు ఆ తల్లి మహిళా లోకానికి చేసిన సేవలను గుర్తెరిగి ఉపాధ్యాయులు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం.. సావిత్రిబాయి పూలే జీవితం

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
సంఘ సంస్కర్త.. త్యాగమయి తొలి మహిళా ఉపాధ్యాయిరాలు సావిత్రిభాయి పూలె జీవితం నేటి మహిళలకు ఆదర్శమని బిఆర్ఎస్ పార్టీ తుంగతుర్తి మండల కమిటీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే 195వ జయంతినీ పురస్కరించుకొని మండల కేంద్రంలోని సావిత్రి బాయి పూలె విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలావేసి నివాళులర్పించి మాట్లాడారు.సావిత్రిబాయి ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి



మహిళా ఉపాధ్యాయురాలన్నారు.స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి అని స్త్రీల విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన నాయకి, గొప్ప రచయిత్రి అన్నారు. స్త్రీ పురుషులు కులమతాలకతీతంగా విద్యనభ్యసించడం సహజమైన హక్కు ఉంటుందని, అందుకే అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి... అని అనునిత్యం తపించిన సామాజిక విప్లవ మాతృమూర్తి అన్నారు.నాటి, నేటి సమాజంలో సావిత్రిబాయి ప్రాముఖ్యత గొప్పదినీ ఆమె ఆశయాలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు గుండగాని రాములు గౌడ్ గోపగాని రమేష్,ఉప్పుల నాగమల్లు,బొంకూరి మల్లేష్,గోపగాని వెంకన్న, నల్లబెల్లి వెంకన్న,బొజ్జ సాయికిరణ్,మల్లికార్జున్ బొంకూరి సాయి, అన్నెబోయిన సురేష్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# తూర్పు గూడెం సర్పంచ్ లక్ష్మి వెంకటేష్ కు సన్మానం

ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం తూర్పు గూడెం గ్రామ సర్పంచిగా ధూపాటి లక్ష్మి వెంకటేష్ ఇటీవల గెలుపొందడంతో శనివారం కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో వారికి శుభాకాంక్షలు తెలియజేసి శాలువతో ఘనంగా సన్మానించి ఈ సందర్భంగా



మాట్లాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు జయరాములు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకటేష్, ఆలేరు మండల అధ్యక్షులు కిష్టయ్య, నాయకులు వెంకటేష్ , గౌడ సంఘం అధ్యక్షులు రాములు, ఉపాధ్యక్షులు శంకరయ్య, బాలయ్య, బండిరాజు, సుదగాని సురేష్ ,లింగమయ్య, పండరి రాములు ,సత్యనారాయణ, నరసయ్య, మల్లేష్, ప్రభాకర్, నరేష్, సంపత్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్పలు చెప్పిన రుద్రమ చెరువు రిజర్వాయర్ ఎక్కడ?

## వెలుగు పల్లి లో గత బిఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టిన కల్వకుంట్ల కవిత

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి మండల పరిధిలోని వెలుగుపల్లి గ్రామంలో ఉన్న రుద్రమ చెరువును రిజర్వుగా మారుస్తామని గత



ప్రభుత్వం రెండు ఎన్నికల్లో హామీలు గుప్పించి నేటికీ ఆచరణలో పెట్టకపోవడంపై తెలంగాణ జాగృతి రాష్ట్ర అధ్యక్షురాలు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత బిఆర్ఎస్ నాయకుల పై తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. శనివారం జనం బాట కార్యక్రమంలో భాగంగా వెలుగుపల్లిలోని రుద్రమ చెరువును జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి, నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. బీఆర్ఎస్ నాయకులు ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించడం ఆ నాయకుల నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ఈ చెరువు 700 ఎకరాల విస్తీర్ణంలో ఉందని, సుమారు ఒక కిలోమీటర్ నర మేరా కాల్వను తవ్వితే గోదావరి జలాలు ఈ చెరువులోకి వస్తాయని అన్నారు. ఆపరేషన్ మెయింటెనెన్స్ కింద పదేండ్లు పరిపాలించిన బిఆర్ఎస్ గాని రెండు సంవత్సరాలుగా పరిపాలిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఒక్క నిధులు రాకపోవడం శోచనీయమన్నారు. ఈ రిజర్వాయర్ నిర్మాణం జరిగితే ఆయకట్టులోని రైతన్నలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ఆ తర్వాత ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం లో ఈ నియోజకవర్గంలో ఎన్నికైన ఎమ్మెల్యే సామెల్ పలు దఫాలుగా ఈ




చెరువును పరిశీలించి రిజర్వాయర్ చేస్తానని, లక్నవరం చేస్తానని చెప్పడం తప్ప చేసింది లేదని ఎద్దేవ చేశారు.మాటలు మాత్రమే కాదు చేతల్లో పనిచేయాలని, ఈ ప్రాంత రైతన్నల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రిజర్వాయర్లను కట్టే విధంగా చొరవ చూపాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆమె డిమాండ్ చేశారు.

# ఆగిపోయిన 100 పడకల ఆసుపత్రి పనులు వెంటనే పూర్తి చేయాలి

## ప్రజారోగ్యంపై నిర్లక్ష్యం ఎందుకు?

## తుంగతుర్తి నియోజకవర్గం ప్రజలను మోసం చేసిన నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం నేటి కాంగ్రెస్ ప్రభుత్వం

## వంద పడకల ఆసుపత్రి పనులపై కవిత ఆగ్రహం

తుంగతుర్తి, జనవరి 3,(ప్రజా జ్యోతి):
తుంగతుర్తి నియోజకవర్గ కేంద్రంలో నిర్మాణంలో ఆగిపోయిన 100 పడకల ప్రభుత్వ ఆసుపత్రి పనులను వెంటనే పూర్తి చేయాలని తెలంగాణ జాగృతి రాష్ట్ర



అధ్యక్షురాలు, ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జనం బాట కార్యక్రమంలో భాగంగా శనివారం తొమ్మిదో నియోజకవర్గ కేంద్రంలోని వంద పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను జాగృతి జిల్లా అధ్యక్షురాలు సూరారపు కృష్ణవేణి , జాగృతి నాయకులతో కలిసి పరిశీలించి మాట్లాడారు. నాటి బిఆర్ఎస్ ప్రభుత్వం 2018లో నియోజకవర్గ పర్యటనకు వచ్చిన సందర్భంగా కేసీఆర్ 30 పడకల ఆసుపత్రిని వంద పడకలు చేస్తానని ఇచ్చిన హామీ మేరకు నాడు శంకుస్థాపన చేయగా.. తదనంతరం ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈ నియోజకవర్గ ఎమ్మెల్యే సామెల్ రెండుసార్లు శంకుస్థాపనలు చేసీ పనులు మొదలుపెట్టారని అన్నారు. అయినప్పటికీ ప్రభుత్వ నిర్లక్ష్యము కావచ్చు లేదా కాంట్రాక్టర్ కు సరైన సమయంలో నిధులు రాక ఈ భవనం అర్ధాంతరంగా ఆగిపోయిందని అన్నారు. వంద పడకల ఆస్పత్రి నిర్మాణం సంవత్సరాలు గడుస్తున్న పూర్తి కాకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమని అన్నారు.ఆస్పత్రి



పనులు నిలిచిపోవడం వల్ల ప్రజలకు సరైన వైద్యం పొందలేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోట్ల రూపాయల ప్రజాధనం ఖర్చు చేసినప్పటికీ నిర్మాణాన్ని పూర్తి చేయడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు.

వెంటనే నిధులు విడుదల చేసి పనులను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని కవిత కోరారు. ప్రజారోగ్యంపై ప్రభుత్వ వైఖరి మారాలని ఈ సందర్భంగా హెచ్చరించారు.

అనంతరం సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించి, మండల పరిధిలోని కరివిరాల కొత్తగూడెం గ్రామంలో మారోజు వీరన్న విగ్రహానికి పూలమాలలు వేసే నివాళులర్పించారు.

# మానవత్వానికి నిలువెత్తు ప్రతీక

కోదాడ టౌన్ జనవరి 3 (ప్రజా జ్యోతి):
కె .ఆర్ .ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఎన్.ఎస్.ఎస్ విభాగం



ఆధ్వర్యంలో భారత దేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త ,మరియు రచయిత్రి , శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను కళాశాలలో జరుపుకోవడం జరిగింది. ఎన్.ఎస్.ఎస్. యూనిట్ ప్రోగ్రాం అధికారి, తెలుగు లెక్చరర్ వేముల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో... కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ రణబోతు పిచ్చిరెడ్డి పాల్గొని ముందుగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల సమర్పించి నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ... భారతదేశంలో అలుముకున్న చీకట్లను తొలగించడానికి విద్య అనే జ్యోతిని వెలిగించిన సంస్కర్తఅనీ, మహిళల కోసం ప్రత్యేక పాఠశాలలను దేశంలోనే ప్రథమంగా స్థాపించి, స్త్రీలలో ధైర్యాన్ని నింపి వారి చేతులతో పుస్తకాన్ని పట్టించి విద్యనే ఆయుధంగా మార్చిన మహనీయురాలు ఆమె అని ఆమె



చేసిన పోరాటాన్ని మనము స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు. భారతదేశంలో స్త్రీల విముక్తికి కలంతో ప్రశ్నించిన తొలి కవయిత్రి ఆమె. సమాజం స్త్రీని మౌనంగా ఉండమని ఆదేశించిన కాలంలో వారిలో ప్రశ్నించే తత్వాన్ని నింపి కుల వ్యవస్థను బ్రాహ్మణీయ ఆచారాలను స్త్రీలపై జరుగుతున్న అణచివేతను నిస్సంకోచంగా ప్రశ్నించేలా తీర్చిదిద్దింది. దేశంలోనే మొట్టమొదటి కమ్యూనిస్టు రచయిత్రిగా మహిళలలో ఉత్సాహాన్ని నింపి అనేకమందికి ధైర్యాన్ని ఇచ్చింది. దేశంలో భయంకరమైన ప్లేగు వ్యాధి సంభవించినప్పుడు రోగుల దగ్గరకు వెళ్లి వారికి సేవలు చేస్తూ వారిలో ధైర్యాన్ని నింపింది. ఈ సమాజంలో విద్యే విముక్తికి మార్గమని, తన కలం తో సమాజాన్ని ప్రశ్నించి అందరికీ ఆదర్శమూర్తి అయింది. తదనంతరం కళాశాలలో పనిచేస్తున్న మహిళా సిబ్బందిని విద్యార్థులు ఘనంగా సిబ్బంది సమక్షంలో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జి. యాదగిరి,వి. బలబీమ రావు, ఆర్.రమేష్,పి. రాజేష్, బి.రమేష్ బాబు, జి.వెంకన్న, కె.రామరాజు, జి.రవి కిరణ్, కె.సతీష్, జి. నాగరాజు, పి.తిరుమల, ఎస్. గోపి కృష్ణ, ఈ.నరసింహారెడ్డి, ఎస్.కె.ముస్తఫా, జె.తిరుపతయ్య, ఎస్.కె.ఆరీఫ్, కె. శాంతయ్య, ఎన్. జ్యోతిలక్ష్మి, ఆర్. చంద్రశేఖర్, ఎస్. వెంకటేశ్వర చారి, డి. మమత, డి.ఎస్. రావు, విద్యార్థులు మొదలగువారు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

ఆలేరు జనవరి 3 (ప్రజా జ్యోతి):
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం సాయి గూడెం గ్రామంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతిని అంబేద్కర్ కమిటీ



ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు లక్ష్మయ్య నరసయ్య , మాజీ పాల చైర్మన్ ఆంజనేయులు, విద్యా కమిటీ మాజీ చైర్మన్ నర్సయ్య, లక్ష్మయ్య, నరసయ్య ,అంజయ్య, సంగీ స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రత్నాకర్, సీనియర్ నాయకులు మల్లేష్, మురళి, రాజు,కాంగ్రెస్ నాయకులు శ్రీను, నరేష్, బిక్షపతి, భాస్కర్ ,సిద్ధులు ,ఆంజనేయులు ,సుశీల, లక్ష్మి ,రోహిత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శం.. సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలు

## స్త్రీల విద్యాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తొలి మహిళా ఉద్యమకారిణి -సర్పంచ్ అనిల్ కుమార్

గుండాల, డిసెంబర్ 03 (ప్రజా జ్యోతి):
వనిత వంటింటికే పరిమితం కాదని ఎలుగెత్తి చాటి, ఇంటింటికి వెళ్లి అక్షరాలను అందించి చీకట్లను తొలగించి తరతరాల జీవితాల్లో వెలుగులు నింపిన చదువుల తల్లి, గొప్ప సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలను గుండాల మండలం వస్తాకొండూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో ఘనంగా



నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం అంగన్వాడీ ఉపాధ్యాయినులను ప్రత్యేకంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లింగాల అనిల్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, సావిత్రిబాయి పూలే ఆధునిక భారతదేశంలో తొలి మహిళా ఉపాధ్యాయురాలని పేర్కొన్నారు. స్త్రీల విద్యాభివృద్ధికి జీవితాంతం కృషి చేసిన తొలితరం మహిళా ఉద్యమకారిణి, స్త్రీ విముక్తి కోసం అహర్నిశలు శ్రమించిన మహానీయురాలని అన్నారు.స్త్రీ–పురుషులు, కుల–మతాలకు అతీతంగా విద్యనభ్యసించడం ప్రతి ఒక్కరి సహజ హక్కు అని ఆమె విశ్వసించిందని, "అందరూ చదవాలి... అందరూ సమానంగా బ్రతకాలి..." అనే ఆశయంతో సామాజిక విప్లవానికి నాంది పలికిన మాతృమూర్తి సావిత్రిబాయి అని కొనియాడారు. నాటి సమాజంతో పాటు నేటి సమాజంలోనూ సావిత్రిబాయి పూలే ప్రాముఖ్యత ఎంతో గొప్పదని, ఆమె ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

# వార్డులను క్రమపద్ధతిలో ఏర్పాటుచేయాలి

## సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్

కోదాడ టౌన్ ,జనవరి 3 (ప్రజా జ్యోతి):
కోదాడ మున్సిపాలిటీ పరిధిలో వారులను క్రమపదతిలో ఏర్పాటుచేయాలని సామాజిక కార్యకర్త సయ్యద్ బషీరుద్దీన్ కోరారు. శనివారం ఆయన మాట్లాడుతూ అధికారులు ఇష్టం వచ్చినట్లుగా వార్డుల విభజన చేశారన్నారు. ప్రస్తుతం కోదాడ పట్టణం ఎంతో విస్తరించిందని, ఒకే దగ్గర ఉన్న కాలనీలను ఒకే వార్డుగా ఏర్పాటుచేయాలన్నారు. ఒక్కో వార్డుకు 1700 నుంచి 2 వేల ఓట్లు ఉండేలా విభజన చేయాలన్నారు. ఇష్టానుసారంగా విభజన చేయడం వలన అభివృద్ధి జరగదన్నారు. క్రమపద్ధతి పాటించి, వార్డుల సంఖ్యను పెంచాలనీ కోరారు.

# రెంజర్ల అనిల్ కుమార్ విజయం కోసం మొక్కు చెల్లించిన మహిళ

- తెలంగాణ తిరుమలలో తలనీలాలు సమర్పణ




**బాన్సువాడ ఆర్సీ, జనవరి 03 (ప్రజా జ్యోతి)** బరంగేడిగి గ్రామ సర్పంచ్‌గా రెంజర్ల అనిల్ కుమార్ విజయం సాధించాలనే ఆకాంక్షతో గ్రామానికి చెందిన మహిళ దురుపతి బాయి భగవంతునికి మొక్కు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ తిరుమల తిరుపతి దేవస్థానంలో ఆమె తలనీలాలు సమర్పించి తన సంకల్పాన్ని నెరవేర్చుకున్నారు.ఎన్నికల సమయంలో రెంజర్ల అనిల్ కుమార్ సర్పంచ్‌గా గెలవాలని భగవంతుని సాక్షిగా మొక్కుకున్న దురుపతి బాయి, ఆయన ఘన విజయం సాధించడంతో తన వ్రతాన్ని నెరవేర్చారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, భగవంతుడు అనిల్ కుమార్‌ను గెలిపించి గ్రామ సేవ చేసే గొప్ప అవకాశం కల్పించారని పేర్కొన్నారు.ప్రస్తుతం సర్పంచ్‌గా ఆయన గ్రామాభివృద్ధి దిశగా తీసుకుంటున్న చర్యలు ఎంతో ప్రశంసనీయంగా ఉన్నాయని ఆమె అన్నారు. డ్రైనేజీ వ్యవస్థ, మురికి కాలువల శుభ్రత, విద్యుత్ సమస్యల పరిష్కారం, ప్రజా సమస్యలపై తక్షణ స్పందన వంటి పనుల్లో ముందుండి నాయకత్వం వహిస్తున్నారని ప్రశంసించారు. ఎక్కడ సమస్య ఉన్నా నేరుగా అక్కడికి వెళ్లి పరిష్కారం చూపిస్తున్న తీరును గ్రామస్తులు అభినందిస్తున్నారని తెలిపారు.గ్రామ అభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తున్న నాయకుడికి ప్రజల నుంచి ఇలాంటి విశ్వాసం, భక్తి లభించడం విశేషమని స్థానికులు వ్యాఖ్యానిస్తున్నారు. ఈ కార్యక్రమంలో శీను బీరు గొండ అమృత్ తదితరులు పాల్గొన్నారు

# సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

- 195 వ జయంతి వేడుకలు - జంగంపల్లి గ్రామపంచాయతీలో ఘనంగా జయంతి ఉత్సవాలు



**భిక్కనూరు జనవరి 3( ప్రజా జ్యోతి )** భిక్కనూరు మండలం జంగంపల్లి గ్రామంలోని గ్రామపంచాయతీలో, సావిత్రి భాయి పూలే 195వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వాణి వాసు యాదవ్, ఉప సర్పంచ్ ప్రకాష్ గౌడ్, ఈవో సిద్ధ రాములు, వార్డు మెంబర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో ఆవు మృతి


**రాజంపేట జనవరి 03 (ప్రజా జ్యోతి)** రాజంపేట మండల పరిధిలోని పెద్దాయిపల్లి గ్రామంలో శనివారం విద్యుత్ షాక్‌కు గురై ఒక ఆవు మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన రైతు గాలి రమేష్ (తండ్రి: బాలరామ్)కు చెందిన ఆవు గ్రామ శివారులో మేతకు వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. గ్రామ శివారులోని విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ వద్ద ఉన్న విద్యుత్ వైర్లు ఆవుకు తగలడంతో అక్కడికక్కడే మృతి చెందినట్లు గ్రామస్థులు తెలిపారు. మృతిచెందిన ఆవు విలువ సుమారు రూ.70 వేల వరకు ఉంటుందని బాధితులు పేర్కొన్నారు.



# భావితరాలకు పునాది పాఠశాల

- నూతన సర్పంచిని సన్మానించిన ప్రధానోపాధ్యాయుడు
- పాఠశాలకు- గ్రామపంచాయతీకి అవినాభావ సంబంధం

**భిక్కనూరు జనవరి 3 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం పెద్దమల్లారెడ్డి గ్రామంలోని ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయుడు ప్రేమ్ గిరి నూతనంగా ఎన్నుకోబడ్డ గ్రామ సర్పంచ్ సాయ గౌడ్ ని శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛం అందించి ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయుడు ప్రేమగిరి మాట్లాడుతూ... ప్రతి పౌరుడి ఎదుగుదలకు బాటలు వేసే మొదటి అడుగు పాఠశాలని, కాబట్టి పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి పరచాలని కోరాడు. ఈ సందర్భంగా సర్పంచ్ సాయ గౌడ్ మాట్లాడుతూ... గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడానికి అన్నివేళలా అందుబాటులో ఉంటానని,ముఖ్యంగా పాఠశాలలో మౌలిక వసతుల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# ఎస్సైని సన్మానించిన సర్పంచ్

- ఆశయ సాధనకు కట్టుబడి ఉన్న సర్పంచ్ - శాంతిభద్రతల నిమిత్తం సన్మానం



**భిక్కనూరు జనవరి 3 (ప్రజాజ్యోతి)** భిక్కనూరు మండలం అయ్యవారిపల్లి గ్రామా నూతన సర్పంచ్ జాల సత్యం బిక్కనూరు పట్టణంలోని పోలీస్ స్టేషన్ లో ఎస్సై ఆంజనేయులుని శాలువా కప్పి సత్కరించడం జరిగింది. ఎన్నికల సమయంలో పోలీసు శాఖ వారు చేసిన సేవలకు గాను మర్యాదపూర్వకంగా వారిని కలిసి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ అధ్యక్షుడు రాములు, ఉపాధ్యక్షుడు బాల్రాజ్ ,కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల కు రోడ్డు భద్రత సూచనలు



**బిక్కనూరు, జనవరి 3 (ప్రజాజ్యోతి)** రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా, మండలంలోని చైతన్య విద్యానికేతన్ పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రయాణ సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు, పాటించవలసిన రోడ్డు భద్రత నియమాలను గురించి అవగాహన సదస్సు ఏర్పాటు చేయడం జరిగింది. అనంతరం రోడ్డు భద్రతా నియమాలకు కట్టుబడి ఉంటామని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో ఏఎంవిఐ రఫీ, ఇర్షద్, శ్రావణ్ అలాగే పాఠశాల కరస్పాండెంట్ రేణు, ప్రధానోపాధ్యాయుడు అశోక్ యాదవ్, సుదర్శనం, రాజయ్య పాల్గొన్నారు.

# ఇందల్వాయి పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించిన సీఐ వినోద్






**ఇందల్వాయి, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):** నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ శ్రీ సాయి చైతన్య ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో అవగాహన సదస్సు కార్యక్రమాన్ని ఎస్సై సందీప్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు, గ్రామ కార్యదర్శులు అవగాహన సదస్సు కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎస్సై సందీప్ మాట్లాడారు. దేశానికి పల్లెలే పట్టుకొమ్మలు అని తెలుపుతూ సమాజంలో జరుగుతున్న నేరాల గురించి వివరిస్తూ ఇంతకుముందు ఆ ఊరిలో ఇది జరిగింది. అది జరిగింది అనే సంభాషణకు అడ్డుకట్ట వేసి గ్రామాల్లో నేరాలు అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ప్రతి ఒక్క పౌరుడు తమవంతు బాధ్యతను నిర్వహించాలని అదేవిధంగా గ్రామాల్లో ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా కొత్త వ్యక్తులు కనిపిస్తున్నట్లయితే గ్రామ పౌరులు ఎవరైనా సరే వారి వివరాలు గ్రామ పంచాయతీ నందు నమోదు చేయించాలని ఇటువంటి విషయాల్లో ఏ సమయంలోనైనా పోలీసులు అందుబాటులో ఉంటామని చెప్పడం జరిగింది. అనంతరం డిచ్పల్లి సిఐ వినోద్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో కచ్చితంగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ప్రతి గ్రామం వారి పక్క గ్రామాలతో అనుసంధానంగా ఒక గొలుసుకట్టు విధానంలో ఏర్పడడం వల్ల ఏదైనా నేరం జరిగినట్లయితే నిందితులు తప్పించుకోకుండా పట్టుకొనుటకు వీలవుతుందని అలాగే గ్రామాల్లో డ్రగ్స్ గంజాయి వంటి నిషేధిత పదార్థాలు రాకుండా కట్టడి చేయవలసిన బాధ్యత గ్రామస్తులకు ఉండాలని తెలిపారు. రోడ్డు ప్రమాదాల వల్ల జరిగే నష్టాలను గురించి తెలుపుతూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని తాగి వాహనం నడపవద్దని సూచించారు. అంతేకాకుండా తల్లిదండ్రులు తమ పిల్లల విషయంలో జాగ్రత్త వహించాలని బాల్య వివాహాలకు ప్రోత్సహించకూడదని తెలియజేశారు.

# మహిళా విద్యే సంఘటిత సమాజ నిర్మాణానికి, మహిళా సాధికారతకు బీజం

- రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్












**నిజామాబాద్ రూరల్: జనవరి, 3 (ప్రజా జ్యోతి)** మహిళా విద్యను ప్రోత్సహించినప్పుడే సంఘటిత సమాజ నిర్మాణానికి, మహిళా సాధికారతకు బలమైన పునాదులు వేయగలమని తెలంగాణ రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహేర్ బిన్ హందాన్ అన్నారు. శనివారం సిరికొండ మండలంలోని సత్యశోధక్ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో సత్యశోధక్ పాఠశాలలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే 195వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు..ఈ కార్యక్రమంలో తెలంగాణ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ వి. యాదగిరి రావు, రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్ ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి గౌరవ అతిథులుగా, జిల్లా విద్యాధికారి పి. అశోక్ విశిష్ట అతిథిగా పాల్గొన్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్. నర్సయ్య అధ్యక్షతన సభ జరిగింది.ముఖ్య అతిథి తాహేర్ బిన్ హందాన్ మాట్లాడుతూ, సనాతన సామాజిక విలువలను ఆదర్శంగా తీసుకుని స్థాపించబడిన సత్యశోధక్ సమాజ్ అన్ని తరాలకు మార్గదర్శకమని తెలిపారు. ఆ బాటలో నిరంతరం కృషి చేస్తున్న సత్యశోధక్ పాఠశాల సేవలు అభినందనీయమని అన్నారు. సావిత్రిబాయి పూలే మహిళా విద్య, మహిళా హక్కుల కోసం చేసిన పోరాటాలే నేటి మహిళా చైతన్యానికి బలమైన ఆధారమని పేర్కొన్నారు.గౌరవ అతిథి ప్రొఫెసర్ ఆర్. లింబాద్రి మాట్లాడుతూ, పూలే దంపతులు కన్న సమసమాజ స్థాపన లక్ష్యాన్ని సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయడం సామాజిక బాధ్యతని అన్నారు. చదువు మాత్రమే మనల్ని ప్రపంచానికి పరిచయం చేస్తుందని, ఎన్ని అవరోధాలు ఎదురైనా ముందుకు సాగాలని విద్యార్థులకు సూచించారు. క్రమశిక్షణ, వినయం, విధేయత కలిగిన భావి పౌరులను తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర చారిత్రాత్మకమని తెలిపారు. విద్యార్థులు సామాజిక మాధ్యమాలు, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి తల్లిదండ్రుల కలలను నెరవేర్చాలని ఆకాంక్షించారు.విశిష్ట అతిథి జిల్లా విద్యాధికారి పి. అశోక్ మాట్లాడుతూ, విద్యార్థి దశ జీవితంలో అత్యంత కీలకమైన దశ అని అన్నారు. ఆత్మవిశ్వాసం, పట్టుదల, దృఢ సంకల్పంతో విద్యను అభ్యసిస్తే రాబోయే తరాలకు ప్రేరణనిచ్చే వ్యక్తులుగా ఎదుగుతారని తెలిపారు. తలవంచని ధైర్యంతో, నాణ్యతతో కూడిన విలువాధారిత విద్యను అభ్యసించాలని సూచించారు.ఈ సందర్భంగా మండలంలోని వివిధ శాఖల్లో పనిచేస్తున్న 14 మంది మహిళా ఉద్యోగినులను సత్యశోధక్ ఉత్తమ ఉద్యోగిని అవార్డులతో సన్మానించారు. పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన సత్యశోధక్ విద్యార్థి కే. శివ (581/600)ను తాహేర్ బిన్ హందాన్ మెరిట్ అవార్డుతో పాటు రూ. 5,116 నగదు పురస్కారంతో సత్కరించారు.మండల స్థాయిలో పదవ తరగతి ఫలితాలలో ప్రథమ టాపర్‌గా నిలిచిన కే. శివ (581/600), ద్వితీయ టాపర్ వి. వైశ్విక (578/600) – సత్యశోధక్ పాఠశాల, అలాగే ఇంటర్మీడియట్ టాపర్ జే. అక్షయ (984/1000) – కామధేను కాలేజ్ విద్యార్థులను సత్యశోధక్ మెరిట్ స్టూడెంట్ అవార్డుతో పాటు ఒక్కొక్కరికి రూ. 6,000 నగదు పురస్కారాలు, ప్రశంసా పత్రాలతో ముఖ్య అతిథుల చేతుల మీదుగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి. రాములు, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బి. సంధ్యారాణి, శ్రీకాంత్, ఉపాధ్యాయ సంఘ నాయకులు యం. బాలయ్య, స్కౌట్స్ అండ్ గైడ్స్ రాష్ట్ర బాధ్యులు కే. సోల్మన్ మైలారం, సిరికొండ మండలంలోని సర్పంచులు, ఉపసర్పంచులు, వివిధ రాజకీయ నాయకులు పాల్గొన్నారు.కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా విద్యార్థులు సావిత్రిబాయి పూలే జీవిత చరిత్రను ప్రతిబింబించే సాంస్కృతిక నృత్యాలు ప్రదర్శించి ప్రేక్షకులను అలరించారు. అలాగే విద్యార్థుల కోసం నిర్వహించిన వ్యాసరచన, పాటల పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. జాతీయ జాంబోరీలలో పాల్గొన్న స్కౌట్స్ & గైడ్స్‌కు జ్ఞాపికలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతిని జరిపిన సర్పంచ్ హేమలత



**ఇందల్వాయి, జనవరి 03,( ప్రజా జ్యోతి న్యూస్ ):** భారతదేశపు తొలి మహిళా గురువు సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను మండలంలోని గౌరారం గ్రామంలో సర్పంచ్ ఇమ్మడి హేమలత, గోపి ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలను స్వయంగా పరిశీలించి విద్యార్థుల విద్యా బోధన పాఠశాల అవసరాల గురించి ఉపాధ్యాయులతో చర్చించారు. పాఠశాల అభివృద్ధికి తమ వంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, పాఠశాల అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# సర్పంచ్ ఆధ్వర్యంలో సమావేశం



**రెంజల్, జనవరి 03(ప్రజాజ్యోతి ):** రెంజల్ మండలంలోని జూపల్లి గ్రామంలో శనివారం రోజున సర్పంచ్ ధనురి నర్సవ్వ అధ్యక్షతన గ్రామపంచాయతీ ఆవరణలో వార్డు మెంబర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ ధనురి నర్సవ్వ మాట్లాడుతూ మొదటగా వార్డ్ మెంబర్ లందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ గ్రామంలో గల సమస్యల పరిష్కారానికి ప్రత్యేకమైన కార్యచరణ రూపొందించుకున్నారు. అనంతరం గ్రామపంచాయతీ యొక్క లావాదేవీల గురించి చర్చించారు. అనంతరం ఐకెపి సిబ్బంది సర్పంచును శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సల్మాన్, ఉప సర్పంచ్ వార్డు సభ్యులు అజయ్, రఘుపతి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందూర్ ఫ్యాకల్టీకి డాక్టరేట్
# అభినందించిన కాలేజీ యాజమాన్యం






సిద్దిపేట అర్బన్, జనవరి 03(ప్రజా జ్యోతి):- సిద్దిపేట అర్బన్ మండలం పొన్నాల శివారులో గల ఇందూర్ ఇంజినీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్ గా పనిచేస్తున్న శనిగరం పోచయ్య మెకానికల్ ఇంజినీరింగ్ సబ్జెక్ట్ లో పీ హెచ్ డీ పట్టా సాధించారు.ఈ సందర్భంగా శనిగరం పోచయ్య మాట్లాడుతూ 2018 సంవత్సరంలో జేఎన్టీయూ యూనివర్సిటీ హైదరాబాద్ లో పీ హెచ్ డీ కోర్సులో రిజిష్టర్ అయినట్టు తెలిపారు. అప్పటి నుంచి గైడ్ డాక్టర్. కె వసంత కుమార్, అడిషనల్ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్, జేఎన్టీయూ యూనివర్సిటీ హైదరాబాద్ గైడెన్స్ తో సింథసిస్ అండ్ థర్మల్ క్యారెక్టరైజేషన్ ఆఫ్ ఫేస్ చేంజ్ మెటీరియల్స్ రీన్ఫోర్స్డ్ విత్ నానో కంపోసిట్ మెటీరియల్స్ అనే అంశంపై పరిశోధన చేసినట్టు తెలిపారు. పరిశోధనను పరిశీలించిన యూనివర్సిటీ ఇటీవలే పీహెచ్. డీ పట్టాను ఆమోదించిందని తెలిపారు. ఈ మేరకు శనిగరం పోచయ్య ని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ కె కృష్ణారావు, ప్రిన్సిపాల్ డా.వీపీ రాజు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బెనర్జీ, వివిధ విభాగాల హెచ్వోడిస్, పీఆర్వో బొడ్డు రఘు లు అభినందించారు.

# తిగుల్ పాలకవర్గాన్ని అభినందించిన హరీష్ రావు



గజ్వేల్ జనవరి 03(ప్రజా జ్యోతి):ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికల్లో జగదేవపూర్ మండలం తిగుల్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి కుడిదుల రజిత భారీ మెజార్టీతో గెలవడంతో శనివారం నూతన పాలకవర్గం మాజీ మంత్రి హరీష్ రావును హైదరాబాద్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి హరీష్ రావు సర్పంచ్ రజిత, ఉపసర్పంచ్ శ్రీనివాస్ రెడ్డిలతో పాటు వార్డు సభ్యులు మల్లేశం, అశ్విని, నీరజ, రాధ, పద్మ, అశోక్,లక్ష్మి, శ్రీరామ్ రెడ్డి, ఆంజనేయులను ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం పాలకవర్గానికి శాలువాలు కప్పి ఘనంగా సత్కరించారు. సర్పంచ్ రజిత మాజీ మంత్రి హరీష్ రావుకు పూల బోకేను అందించి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ తిగుల్ గ్రామంలో బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి రజితను భారీ మెజార్టీతో గెలిపించుకోవడం అభినందనీయమన్నారు. రానున్న ఎన్నికల్లో కూడా బిఆర్ఎస్ కార్యకర్తలు ఇలాగే సమిష్టిగా పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ సుధాకర్ రెడ్డి, పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ భూమయ్య, మాజీ సర్పంచ్ ఎల్లయ్య, మాజీ ఎంపీటీసీ కోటయ్య, మాజీ ఉపసర్పంచ్ కిష్టయ్య, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు మధుసూదనా చారి, వెంకట్ గౌడ్, అశోక్, నరసింహా రెడ్డి, లచ్చిరెడ్డి, ఈశ్వర్, ఐలయ్య, అశోక్ నాగరాజు, కరుణాకర్, నరసింహులు, అయ్యాలం, రమేష్, భూమయ్య, గిరిధర్ రావు, సత్తయ్య, మహేష్, నిఖిల్ రెడ్డి, శ్రీనివాస్, కనకయ్య, వెంకట్, నాగరాజ్, పరశురాం, జోసెఫ్, మాజీ వార్డు సభ్యులు బాలమణి, పరమేశ్వరమ్మ పాల్గొన్నారు.

# దేశ తొలిమహిళ ఉపాధ్యాయురాలు సంఘ సంస్కర్త

- సావిత్రి భాయిపులే ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు గడ్డం కాశినాథ్



మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 03: భారత దేశ మొదటి మహిళా ఉపాధ్యాయురాలు సంఘసంస్కర్త విద్యావేత్త బాలికల కోసం మొదటి పాఠశాలను 1848 పూణేలో ప్రారంభించి తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా కీర్తి ఎక్కిన మహనీయురాలు సావిత్రి భాయి పూలె అని భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా మెదక్ జిల్లా అధ్యక్షుడు గడ్డం కాశీనాథ్ కొనియాడారు. శనివారం కాశినాథ్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 194 వ జయంతి ఉత్సవాలను మెదక్ జిల్లా కార్యాలయంలో జరిపారు.. ఈ సందర్భంగా గడ్డం కాశీనాథ్ మాట్లాడుతూ కుల వివక్ష లింగ వివక్షకు వ్యతిరేకంగా అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయురాలు సప్తశోధక సమాజ స్థాపన తో పాటు '' స్త్రీవాదానికి మార్గదర్శకంగా నిలిచి.ప్లేగు వ్యాధి మహమ్మారి సమయంలోసేవ చేసి పిల్లల కోసం వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి స్త్రీవాదానికి మార్గదర్శక నిలిచిన మహోన్నతరాలు సావిత్రిబాయి పూలే వారి ఆశయాలను ఎల్లవేళలా ప్రతి ఒక్కరూ కొనసాగించాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, కిసాన్ మోర్చ అధ్యక్షుడు బైండ్ల సత్యనారాయణ. మెదక్ జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెలన్ రెడ్డి,మెదక్ పట్టణ అధ్యక్షులు నాయిని ప్రసాద్, నల్లాల విజయ్,సుంకోజి రాజు,బక్కవారి శివ, బుద్ధి ఆంజనేయులు, సతీష్, పటేల్ లోకేష్,మధు, వెల్మకన్న రాజేందర్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘన నివాళులు



జహీరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి న్యూస్ )సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగ నివాళులర్పించిన టేకూర్ గ్రామ సర్పంచ్ సంగీత. టేకూర్ గ్రామంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ పీ సంగ్రామ్, బి మచ్చేందర్, ఎండి పాషా పాల్గొని సావిత్రిబాయి పూలే గారి విగ్రహానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. ఈ సందర్భంగా టేకుర్ సర్పంచ్ సంగీత మాట్లాడుతూ, భారతదేశంలో మహిళా విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు. 1831 జనవరి 3నా జన్మస్థలం. నైగావ్.మహారాష్ట్ర పాత్ర తొలి మహిళ ఉపాధ్యాయురాలు. సంఘ సంస్కర్త రచయిత్రి ప్రాముఖ్యత బాలికల విద్యకు మార్గదర్శకకు రాలు కులమత విభేదాలకు వ్యతిరేకంగా పోరాటం.తెలంగాణలో గుర్తింపు జనవరి 3న మహిళల ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించారు సావిత్రిబాయి పూలే ని, సమాజంలో మహిళలు విద్యావంతులుగా ఎదగాలనే లక్ష్యంతో ఆమె చేసిన పోరాటం చరిత్రలో చిరస్మరణీయమని అన్నారు. కుల, మత, లింగ భేదాలు లేకుండా సమాన సమాజం కోసం ఆమె చేసిన సేవలు నేటి తరానికి ఆదర్శమని పేర్కొన్నారు. సావిత్రిబాయి పూలే గారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం నర్సింలు పటేల్, సురేష్ పటేల్, జి మానికయ్య బసవరాజ్ సామ్సన్ రాజు షఫీ సైలెస్ ప్రవీణ్ కుమార్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్ రెడ్డిని
# కలిసిన రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులు

మెదక్ (ప్రజాజ్యోతి ) జనవరి 03 : ఇటీవల సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొందిన శంకరంపేట్ ఆర్ మండలం లోని రుద్రారం గ్రామ నూతన వార్డ్ సభ్యులు మాజీ సర్పంచ్ మంచాల. లక్ష్మణ్ తో కలసి మాజీ డిప్యూటీ స్పీకర్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు యం.పద్మదే వేందర్ రెడ్డిని శనివారం వారి నివాసం హైదరాబాద్ కొంపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భం గా పద్మ దేవేందర్ రెడ్డి రుద్రారం గ్రామ వార్డ్ సభ్యులు కొంగరి.సత్యం, చేవెళ్ల.దుర్గయ్య,కర్రే.లాలు,ఆకుల.ప్రవీణ్ కుమార్ సుందు.బాలమ్మ స్వామిలను శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు.ఈ సందర్భంగా పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ..ఎన్నికల్లో గెలవడం ఒక బాధ్యతగా తీసుకొని ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉండి సేవలందించాలని వార్డ్ సభ్యులకు సూచించారు.



# సావిత్రిబాయి పూలే ఘనంగా 195వ జయంతి వేడుకలు

- మహిళ విద్యకు మార్గదర్శకూరాలు - సావిత్రిబాయి పూలేరాయపోల్ మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్ట రాజు



రాయపోల్, జనవరి 3 (ప్రజా జ్యోతి):-మహిళా విద్యకు మార్గదర్శకురాలిగా, సమాజ సంస్కర్తగా చిరస్థాయిగా నిలిచిన తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని రాయపోల్ ప్రెస్ అధ్యక్షులు పుట్ట రాజు, దళిత సంఘాల నాయకులు దాతర్ పల్లి భాస్కర్ అన్నారు. శనివారం రాయపోల్ మండల దళిత బహుజన సంఘాల ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పుట్టరాజు మాట్లాడుతూ, అక్షరజ్ఞానం లేని మహిళల జీవితాల్లో వెలుగులు నింపిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. కుల, మత, లింగ భేదాలను త్రోసిపుచ్చి సమానత్వం కోసం ఆమె చేసిన పోరాటం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. బాలికల విద్యే సమాజ అభివృద్ధికి పునాది అనే భావనను ఆచరణలో చూపిన గొప్ప సంస్కర్తగా ఆమె చరిత్రలో నిలిచిపోయారని తెలిపారు. మనుధర్మ శాస్త్ర ప్రకారం మహిళలు చదువుకునే అవకాశం లేదు ఎన్నో నిర్బంధాలు, అవమానాలు, దాడులు అణిచివేతను ఎదుర్కొని తన భర్త జ్యోతిరావు పూలే సహాయంతో విద్యాబుద్ధులు నేర్చుకొని దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా ఎంతోమంది బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువు నేర్పించారు.ప్రత్యేకంగా ఆడపిల్లలను చదివించేందుకు ఎదురైన అవమానాలు, కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని విద్యాబోధన కొనసాగించిన సావిత్రిబాయి పూలే త్యాగాలు చిరస్మరణీయమని అన్నారు. నేటి తరాలు ఆమె ఆశయాలను ముందుకు తీసుకెళ్లాల్సిన బాధ్యత ఉందని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో దళిత బహుజన సంఘాల నాయకులు సొక్కం స్వామి, శ్రీనివాస్, స్వామి, శ్రవణ్ కుమార్, లింగం, బాల కృష్ణ, బొల్లం రాజేష్, సుధాకర్ ,శ్రీకాంత్,నవీన్,అక్బర్,నాగ రాజు, విక్రమ్, చాణక్య, యాదగిరి,భరత్, చింటు, భాను ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# సీపీఐ పార్టీ చరిత్ర ఘనమైనది

-శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయండి - సీపీఐ జిల్లా కార్యదర్శి మంద పవన్




సిద్దిపేటఅర్బన్, జనవరి 3(ప్రజాజ్యోతి):- సీపీఐ పార్టీ చరిత్ర ఘనమైనదని,సిపిఐ శత జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు..శనివారం నాడు సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ఎడ్ల గురువారెడ్డి భవన్ లో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి అధ్యక్షతన జరిగిన సీపీఐ జిల్లా కార్యవర్గ,కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా మంద పవన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ప్రజాతంత్ర విప్లవం లక్ష్యంగా, సోషలిజం ధ్యేయంగా, సామాజిక న్యాయం, లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్షణ ఉద్యమంలో సిపిఐ కీలక పాత్ర పోషించిందన్నారు.దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ అనేక త్యాగాలు చేసిందని, ఎంతోమంది అమరవీరులను అందించిన చరిత్ర సిపిఐదని అన్నారు. దున్నే వాడికి భూమి దక్కాలని, భూమిలేని నిరుపేదలకు భూమి పంచాలని పోరాడి లక్షలాది ఎకరాల భూములను పేదలకు పంచిందని, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాయుధ రైతాంగ పోరాటాన్ని చేపట్టి వేలాది గ్రామాలను విముక్తి చేసిన ఘన చరిత్ర సిపిఐకి మాత్రమే ఉందన్నారు. దేశంలో వామపక్ష పార్టీల ఐక్యతా పోరాటాలను ఉధృతం చేస్తూ, లౌకిక ప్రజాస్వామిక శక్తుల్ని ఏకం చేస్తూ ప్రజాస్వామ్య పోరాటాలను నిర్వహించడం జరుగుతున్నదన్నారు.100 సంవత్సరాలుగా దేశ ప్రజల ఆర్థిక, రాజకీయ, సామాజిక అస్తిత్వం కోసం పోరాటాలు నిర్వహిస్తూనే ప్రజల సంక్షేమం కోసం భారత కమ్యూనిస్టు పార్టీగా నిరంతరం పాటు పడుతున్నామని అన్నారు.దోపిడి లేని సమాజం కోసం, అంతరాలు లేని సమాజం కోసం దేశంలో సమసమాజ స్థాపనే లక్ష్యంగా పీడిత వర్గాల అభ్యున్నతే ధ్యేయంగా సిపిఐ కృషి చేస్తుందని అన్నారు.. భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను దేశ ప్రజానీకానికి తెలియడానికి వందేళ్ల ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడానికి 18వ తేదీన తలపెట్టిన చలో ఖమ్మం బహిరంగ సభకు ప్రపంచ దేశాల నుండి కమ్యూనిస్టు పార్టీ ప్రతినిధులు పాల్గొంటున్నారని దేశంలో వామపక్ష నాయకులు కొన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులను ఆహ్వానిస్తున్నామని దేశవ్యాప్తంగా నలుమూలల నుండి లక్షలాది మంది కార్యకర్తలతో ఏర్పాటు చేయనున్న బహిరంగ సభకు సిద్దిపేట జిల్లా నుండి వేలాది మందిని తరలించడానికి ప్రయత్నాలు జరుపుతున్నామని అన్నారు, పార్టీ నాయకత్వాన్ని సన్నద్ధం చేస్తామని జనవరి 8వ తేదీన ముగింపు ఉత్సవాల ప్రచార జాతను ఐదు రోజుల పాటు జిల్లాలో చేయనున్నామని పార్టీ ప్రజా సంఘాల నాయకులు పార్టీ సానుభూతిపరులు మేధావులు ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల ముగింపు సభకు సహకరించాలని కోరారు..ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు గడిపే మల్లేష్,కనుకుంట్ల శంకర్, కొమ్ముల భాస్కర్,జాగీర్ సత్యనారాయణ, బట్టు దయానంద రెడ్డి, ఎడల వనేశ్, అందె అశోక్, కిష్టపురం లక్ష్మణ్, జేరిపోతుల జనార్ధన్,పిల్లి రజిని,జిల్లా కౌన్సిల్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు విద్యార్థిని మృతి

- ఆడుతూ స్పృహ కోల్పోయిన విద్యార్థిని హర్శిని
- ఆసుపత్రికి తరలించగా మృతి చెందినట్లు ధ్రువీకరించిన వైద్యులు



సిద్దిపేటఅర్బన్, జనవరి 03(ప్రజాజ్యోతి):-ఆట ఆడుకుంటూ స్పృహ కోల్పోయి ప్రమాదవశాత్తు విద్యార్థిని మృతి చెందిన సంఘటన శుక్రవారం రాత్రి సిద్దిపేట అర్బన్ మండలం మిట్టపల్లి సమీపంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం లో చోటుచేసుకుంది. సిద్దిపేట త్రీ టౌన్ సిఐ విద్యాసాగర్ తెలిపిన వివరాల ప్రకారం బెజ్జంకి మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన గుర్రం శ్రావణి తిరుపతిరెడ్డి ల ఇద్దరు కుమార్తెలు మిట్టపల్లి సమీపంలోని కేజీబీవీలో చదువుకుంటున్నారు. పెద్ద పాప వర్ష 9వ తరగతి చదువుచుండగా చిన్న పాప హర్శిని ఏడవ తరగతి చదువుతోంది. శుక్రవారం రోజున చిన్న పాప హర్శిని(11) అందరితో పాటే రాత్రి సమయంలో భోజనం చేసి ఆట ఆడుకుంటూ ఒక్కసారిగా స్పృహ తప్పి కింద పడటంతో తోటి విద్యార్థులు ఉపాధ్యాయులు కలిసి పాపకు ప్రాథమిక చికిత్స నిర్వహించారని, అంబులెన్స్ రాగానే సమీపంలోని సురభి ఆసుపత్రికి తరలించారన్నారు. సురభి ఆసుపత్రి వైద్యులు పాపకు చికిత్స నిర్వహిస్తున్న ప్రయత్నంలోనే అప్పటికే పాప మృతి చెందినట్లు ధృవీకరించారు. విద్యార్థిని మృతి చెందిన విషయాన్ని అక్కడే ఉన్న మృతురాలి అక్క, ఉపాధ్యాయురాలు ఇరువురు కలిసి తల్లిదండ్రులకు సమాచారం అందించడంతో వారు సురభి ఆసుపత్రికి చేరుకున్నారు. విషయం తెలుసుకున్న తల్లిదండ్రులు భోరున విలపించారు. అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు. మృతురాలు తండ్రి తిరుపతిరెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు తెలిపారు.

## తప్పుల తడకగా మున్సిపల్ ఓటరు
# ముసాయిదా తక్షణమే తప్పులను సరి చేయాలి

మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ ఆరేళ్ళ మల్లికార్జున్ గౌడ్



మెదక్ ప్రజాజ్యోతి) జనవరి 03 : జిల్లా కేంద్ర మైన మెదక్ పట్టణంలో 32 వార్డుల ఓటరు లిస్టు డ్రాఫ్టు చేసి పొందుపర్చిన జాబితాలో తీవ్ర తప్పిదాలు ఉన్నాయని వాటిని సవరించాలని మాజీ మున్సిపల్ చైర్మన్ అరేళ్ళ మల్లి ఖార్జున్ గౌడ్ అన్నారు.శనివారం నాడు ఉదయం మాజీ కౌన్సిలర్ లతో కలిసి మున్సిపల్ కమిషనర్ కి అయన కార్యాలయంలో మెమోరండం సమర్పించారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్ మాట్లాడు తూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో నిర్వహిం చనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో మున్సి పల్ కార్యాలయం ప్రచురిం చిన ఓటరు ముసాయిదా జాబితాలో పూర్తిగా తప్పులు ఉన్నట్లు తెలుస్తోంది. ఒక వార్డుకు సంబంధించిన ఓటర్లు మరో వార్డులో రావడం జరిగిందన్నారు. గతంలో డ్రాఫ్టు చేసిన విధంగా చేయడం లేదు. కార్యాలయ సిబ్బంది అధికారులు ఫీల్డ్ లోకి వెళ్ళి 2020 ఏ విధంగా ఉందో డోర్ టు డోర్ , క్షేత్ర స్థాయిలో సమగ్ర విచారణ జరిపి జాబితాను సిద్ధం చేయాలని బీ.ఆర్. ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మెమొరండం సమర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ న్యాయవాది జీవన్ రావు , మాజీ కౌన్సిలర్ లు అకిరెడ్డి కృష్ణ రెడ్డి , మామిళ్ళ ఆంజనేయులు, గడ్డమీది కృష్ణ గౌడ్ , సులోచన ప్రభు రెడ్డి, ఆర్కే శ్రీనివాస్, మాయ మల్లేశం , శ్రీనివాస్, ఏనుగుల రాజు, నాయకులు మెడిశెట్టి శంకర్, గోపాల్, రుక్మ చారి , లక్ష్మణ్, మోహన్ తదితరులు ఉన్నారు.

# జహీరాబాద్ లో త్వరలో మున్సిపల్ ఎన్నికలు

- విలీనమైన ఆరు గ్రామాలు పెరిగిన వార్డుల సభ్యుల సంఖ్య



జహీరాబాద్, జనవరి 03( ప్రజా జ్యోతి న్యూస్) పట్టణ పురపాలక సంఘ పరిధిలో అభివృద్ధి కుంటుపడి ఎన్నికలు ఎప్పుడు నిర్వహిస్తారని ప్రజలు ఎదురుచూస్తున్న తరుణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అధికారులు కసరత్తు ప్రారంభించారు. జహీరాబాద్ మున్సిపాలి టీలో 2019లో ఎన్నికలు జరిగిన ఇప్పటివరకు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణంలో అభివృద్ధి కుంటుపడింది. దీంతోపాటు మున్సిపల్ పరిధిలో చుట్టూ ఉన్న గ్రామాలు అల్లిపూర్, పస్తాపూర్, తమ్మడపల్లి, చిన్న హైదరాబాద్, హోతి (కే) గ్రామాలను కలుపుతూ మేజర్ మున్సిపాలిటీగా ఏర్పాటు చేశారు. దీంతో ప్రజలు పెద్ద మున్సి పాలిటీగా ఏర్పడి నిధులు ఎక్కువగా వస్తాయని ఆశపడ్డప్పటికీ నిధులు రాకపోవడమే కాకుండా ఎన్నికలు నిర్వహించకపోవడం ఆయా వార్డులకు సంబంధించి కౌన్సిలర్లు లేకపోవడంతో అభి వృద్ధి పడకేసింది. గతంలో జహీరాబాద్ మున్సిపాలిటీలో 24 వార్డులు ఉండగా ప్రస్తుతం 37 వార్డులుగా ఏర్పాటు చేశారు. ఈ ఎన్నికలకు సంబంధించి ఓటర్ లిస్ట్ కూడా తయారు చేశారు. ఇందులో 39వేల 352 మంది పురుష ఓటర్లు ఉండగా 39వేల 467 మంది మహిళ ఓటర్లు ఉన్నారు. ఎన్నికలు సజావుగా జరిగి మున్సిపల్ కౌన్సిలర్ గా, చైర్మన్ గా ఎన్నికైన నాటి నుంచి అభివృద్ధి పనులు సాగుతాయని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# ప్రజాప్రతినిధులకు సన్మానం



కొండపాక జనవరి 3 (ప్రజాజోతి):- ఎస్సీ సాధన సమితి రాష్ట్ర సహాయ కార్యదర్శి రాగల లక్ష్మణ్ ఆధ్వర్యంలో, బందారం రజక సంఘం అధ్యక్షుడు రాగల భిక్షపతి అధ్యక్షతన నూతనంగా ఎన్నుకోబడిన గ్రామపంచాయతీ సర్పంచ్ గంగాధర్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులను, పంచాయతీ కార్యదర్శిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో గ్రామ రజక సంఘం నాయకులు రాగల రాజు, సాయిలు, మహేష్, నరసింహులు, పాండవరాజు, నరసింహులు, రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మారెడ్డిపల్లిలో
# సీసీ రోడ్డు పనులు ప్రారంభం



కొండపాక, జనవరి 3: (ప్రజా జ్యోతి ):-కొండపాక మండలం తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో సీసీ రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ కొయ్యడ వెంకటేశం గౌడ్ శనివారం ప్రారంభించిర్రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో కనీస వసతుల కల్పనకు ఎల్లప్పుడూ కృషి చేస్తానని అన్నారు. గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి స్థాయిలో పాటుపడుతుందని తెలిపారు.సుమారు పది లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణ పనులు చేపట్టనున్నట్టు పేర్కొన్నారు.

# మహిళల సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తా

సర్పంచ్ వెంకట్ గౌడ్ ( గజినీ)
శాలువాలతో సర్పంచ్ ను సన్మానించిన మహిళా సంఘాలు



కొల్చారం (ప్రజాజ్యోతి) మహిళల సంక్షేమ మే లక్ష్యంగా గ్రామభివృద్ధికి కృషి చేస్తానని సర్పంచ్ నాయిని వెంకట్ గౌడ్ ( గజినీ) అన్నారు.



శనివారం అప్పాజీ పల్లి గ్రామ పంచాయతీ కార్యాలయం లో సర్పంచ్ ను మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు, అంగన్వాడీ టీచర్ లు ఆశావర్కర్ లు శాలువాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లోకార్యదర్శి ఫణింద్ర ,ఫీల్డ్ అసిస్టెంట్ సత్యనారాయణ, ఉపసర్పంచ్ నర్సింలు,వార్డ్ సభ్యులు కాదూరి సుశీల ,సిఎ అశోక్ తదితరులు ఉన్నారు.

## తాండూర్లో బీసీ సర్పంచుల సన్మాన సభ

- రాజకీయాలకు అతీతంగా పాల్గొనాలని పిలుపు



తాండూరు జనవరి 3 (ప్రజాజ్యోతి) : స్థానిక సంస్థల ఎన్నికలలో విజయం సాధించిన బీసీ వర్గానికి చెందిన సర్పంచులకు సన్మాన సభ కార్యక్రమం ఉంటుందని బీసీ సంఘం రాష్ట్ర నాయకులు సయ్యద్ షుకూర్ ఒక ప్రకటనలో వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూర్ పట్టణంలోని ఎంపీటీ ఫంక్షన్ హాల్లో తాండూర్ నియోజకవర్గ బీసీ సంఘం కన్వీనర్ రాజ్ కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఎన్నికైన బీసీ వర్గానికి చెందిన సర్పంచ్ సన్మాన సభ ఉంటుందని చెప్పారు. ఇట్టి సన్మాన సభకు నియోజకవర్గంలోని నూతన సర్పంచ్ లు అత్యధికంగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలువురు బీసీ సంఘం ప్రతినిధులు ఉన్నారు.

## ఘనంగా యువ నాయకుడు బోవోల్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు

- సందడి చేసిన కాంగ్రెస్ జెండా
- పుట్టిన రోజు వేడుకల్లో పాల్గొన్న ప్రముఖులు





మోమిన్ పేట్ జనవరి 3 (ప్రజా జ్యోతి) : మోమిన్ పేట్ మండల పరిధిలోని వెల్చాల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు బోవోల్ల విజయ్ కుమార్ పుట్టినరోజు వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులు పెద్ద సంఖ్యలో హాజరై సంబరాలను అంగరంగ వైభవంగా జరిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి విజయ్ కుమార్కు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవలో ముందుండే యువ నాయకుడిగా గుర్తింపు పొందిన బోవోల్ల విజయ్ కుమార్ సేవలను పలువురు నాయకులు కొనియాడారు. గ్రామస్థాయి నుంచి మండల స్థాయి వరకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఆయన చేస్తున్న కృషి అభినందనీయమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన బోవోల్ల విజయ్ కుమార్, తనపై నమ్మకం ఉంచి ఎల్లప్పుడూ అండగా నిలిచిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలను గ్రామగ్రామాన విస్తరించేందుకు మరింత అంకితభావంతో పనిచేస్తానని స్పష్టం చేశారు. ఉత్సాహభరిత నినాదాలు, అభినందనల మధ్య ఈ పుట్టినరోజు వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

## సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి సమాజానికి మార్గదర్శకం : కొప్పుల మహేష్ రెడ్డి





పరిగి, జనవరి 03 (ప్రజా జ్యోతి) : సమాజంలో అసమానతల నిర్మూలన కోసం, మహిళా విద్యా హక్కుల అలాగే సమానత్వం కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే ఆశయాలు నేటి తరానికి మార్గదర్శకమని పరిగి మాజీ ఎమ్మెల్యే కొప్పుల మహేష్ రెడ్డి అన్నారు. సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా శనివారం పరిగి పట్టణంలోని అమరవీరుల చౌరస్తా వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొని, సావిత్రిబాయి పూలే అలాగే మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొప్పుల మహేష్ రెడ్డి మాట్లాడుతూ, మహిళల విద్యకు బాటలు వేసిన తొలి మహిళా ఉపాధ్యాయురాలిగా సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని, ఆమె జీవితం సమాజ సంస్కరణకు ప్రతీకగా నిలిచిందన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలంటే విద్యే ప్రధాన ఆయుధమని ఆమె చాటిన సందేశం ఎప్పటికీ చరిత్ర పుటల్లో నిలిచి పుంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొని సావిత్రిబాయి పూలే సేవలను స్మరించుకున్నారు.

# పెద్ద అంబర్ పేట్ లేఅవుట్‌లో భారీ కుంభకోణం

- నిబంధనలు ఉల్లంఘించి యదేచ్చగా నాలా,నక్షబాట కబ్జా
- సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రాకు అడ్వకేట్ పిల్లి శ్రీనివాస్ యాదవ్ ఫిర్యాదు



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 03(ప్రజాజ్యోతి) : ఎదిరించేవాడు లేకుంటే బెదిరించే వాడిదే రాజ్యం అన్నట్లుగా నిబంధనలను యదేచ్ఛగా ఉల్లంఘించి కబ్జాలకు పాల్పడుతున్న సంఘటన నూతనంగా ఏర్పడిన పెద్ద అంబర్ పేట్ డివిజన్‌లో చోటుచేసుకుంది. కబ్జాకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలంటూ అడ్వకేట్ పిల్లి శ్రీనివాస్ యాదవ్ సీఎం రేవంత్ రెడ్డికి, హైడ్రాకు ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు.దీనికి సంబంధించి వివరాలను ఆయన తెలియజేస్తూ పెద్ద అంబర్పేట్ డివిజన్ పరిధిలోని 103 నుండి 159( పి) మధ్యలో ప్రైవేట్ డెవలపర్స్ కొందరు చేపట్టిన భారీ వెంచర్‌తో ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి కొట్టడమే కాకుండా పర్యావరణానికి సైతం నష్టం వాటిల్లుతుందని ఆయన ఆరోపించారు. కబ్జాకు గురైన నాలా నక్షబాటలను కబ్జాదారుల చెర నుండి విడిపించేందుకు శనివారం సీఎం రేవంత్ రెడ్డి, హైడ్రా అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లుగా తెలిపారు. హెచ్ఎండిఏ నిబంధనల మేరకు ఒక ఎకరాకు గరిష్టంగా 2750 చదరపు గజాల ప్లాట్ ఏరియా మాత్రమే చూపించాలి. ఇందుకు విరుద్ధంగా 2950 చదరపు గజాలు చూపిస్తూ పబ్లిక్ యుటిలిటీ కోసం వదలాల్సిన భారీ స్థలాన్ని అక్రమంగా కాజేస్తున్నారని పిల్లి ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. దశాబ్దాల కాలంగా ఉన్న సహజ సిద్ధమైన నాలాను పూడ్చివేసి దానిపై సెప్టిక్ ట్యాంక్ నిర్మించారని, అలాగే ఏ1 బేకరీ నుండి బ్లూ హిల్స్ కాలనీకి వెళ్లే చారిత్రాత్మక నక్షబాట(పబ్లిక్ మ్యాప్ రోడ్డు) అక్రమంగా ఆక్రమించి రోడ్డు వెడల్పును తగ్గించారని ఇది టెక్నికల్ ఫ్రాడ్ గా ఆయన ఆరోపించారు. ఈ అక్రమాల పై స్థానిక అధికారులకు, జీహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ రవీందర్ రెడ్డి కి ఎన్నిసార్లు ఫిర్యాదు చేసిన డెవలపర్లతో కుమ్మక్కై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని ఇది పూర్తిగా అధికారుల నిర్లక్ష్యంగా ఆయన అభివర్ణించారు. నాలా కబ్జా చేయడం వలన వర్షాకాలంలో చుట్టుపక్కల ఉన్న పది కాలనీలు ముంపునకు గురయ్యే ప్రమాదం ఉన్నదని, తక్షణమే హైడ్రాధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అక్రమ నిర్మాణాలను కూల్చి వేయాలని అడ్వకేట్ పిల్లి శ్రీనివాస్ యాదవ్ డిమాండ్ చేశారు. ప్రజా ప్రయోజనాలను కాపాడడమే లక్ష్యంగా పోరాటం కొనసాగుతుందని తుందని విజిలెన్స్ విభాగం ద్వారా సమగ్ర విచారణ జరిపి కబ్జాదారులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి ఆయన విజ్ఞప్తి చేశారు.

## అయ్యప్ప స్వామి భక్తులకు అన్నప్రసాదం

- శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దీవెనలు అందరిపైన ఉండాలి
- మైనార్టీ నాయకులు రఫీ, వజీర్



తాండూరు జనవరి 3 ప్రజా జ్యోతి : తాండూరు మండలం కరన్కోట్ గ్రామంలో గల మణికంఠ ఆశ్రమంలో గ్రామానికి చెందిన రఫీ, వజీర్‌లు అయ్యప్ప స్వామి భక్తులకు(స్వాముల)కు అన్నప్రసాదం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనమంతా ఒక్కటే అందరిలో మానవత్వం ఉంటే సరిపోతుందని గుర్తు చేశారు. రూపాలు వేరైనా అందరం కూడ దేవుడనే కొలుస్తాం అంతేకానీ మీది మాది అనే తేడాలు ఉండకుండా అందరం అన్ని మతాలను గౌరవిద్దాం అనే విధంగా ముందుకు వెళ్దామని చెప్పారు. ఈ నెలలో సాగె అయ్యప్ప స్వాముల యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసేలా స్వామి వారి కృపా కటాక్షాలు అందరి పైన ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో గురు స్వాములు , స్థానిక యువ నాయకుడు భరత్ కిషోర్, బోయ అశోక్, అఫ్రోజ్, శమీర్, భక్తులు తదితరున్నారు.

## సావిత్రిబాయి పూలే ఆశయా సాధనకు కృషి చేస్తాం

- సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం.వెంకటయ్య





పరిగి, జనవరి 03 (ప్రజాజ్యోతి): సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా శనివారం సిపిఎం పరిగి ఏరియా కమిటీ ఆధ్వర్యంలో పరిగి పట్టణంలోని సావిత్రిబాయి పూలే విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు యువ వెంకటయ్య మాట్లాడుతూ.. అక్షరాన్ని ఆయుధంగా మలిచిన దీశాలి సావిత్రిబాయి పూలే అని అన్నారు. భారతదేశపు తొలి మహిళా ఉపాధ్యాయురాలు, చీకటి కాలంలో జ్ఞానాన్ని అందించిన గురువు, ఆత్మగౌరవ ప్రతికగా నిలబడాలంటే స్త్రీకి విద్య అవసరమని గట్టిగా నమ్మిన వ్యక్తి, కులం గోడల్ని చీల్చిన దీశాలి, నిన్నటి భయాలపై రేపటి వెలుగు విరజిల్లేలా నిత్యము శ్రమించిన వీర యోధురాలు, ప్రశ్నించడం నేర్పిన స్వరం, భారత మహిళా ఉద్యమానికి ఓ పునాది, సామాజిక సంస్కరణకు మార్గదర్శి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఘనమైన నివాళులు అర్పిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సిపిఎం నాయకులు ఎం.డి. హబీబ్, ఎహ్. సత్యయ్య. ఉపసర్పంచ్ రఘురామ్, లాలయ్య, వెంకటయ్య, మహబూబ్, చీమ్న, రాజు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సావిత్రి భాయి పూలే 195వ జయంతి వేడుకలు



తలకొండపల్లి జనవరి03 (ప్రజాజ్యోతి) : సావిత్రిబాయి పూలే మహిళల విద్య కోసం తన జీవితాన్నే అంకితం చేసిన మహనీయురాలని ఆమె వేసిన బాటలోనే నేటి సమాజం ముందుకు సాగుతుందని తలకొండపల్లి మాజీ సర్పంచ్ పేరుమాండ్ల లలిత జ్యోతయ్య, ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగలు అన్నారు.రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ భవనంలో చదువుల తల్లి సావిత్రిబాయి పూలే 195వ జయంతి ఉత్సవాలు ఎమ్మార్పీఎస్ అధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు.సావిత్రిబాయి పూలే జయంతిని పురస్కరించుకొని అమె చిత్రపటానికి నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 1831 జనవరి 3న మహారాష్ట్రలోని సతారా జిల్లా నైగాన్ గ్రామంలో జన్మించారని 9ఏల్ల చిన్న వయసులోనే ఆమెకు జ్యోతిరావు పూలేతో వివాహం జరిగిందని తెలిపారు. అంటరాని వర్గాల అభ్యున్నతికై మహిళల కోసం 1848 జనవరి 1న పూణేలోని భిడే వాడాలో జ్యోతిరావు పూలేతో కలిసి సావిత్రిబాయి పూలే బాలికల కోసం మొదటి పాఠశాలను ప్రారంభించారని వారు గుర్తుచేసారు. సావిత్రిబాయి పూలే జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని విద్య ద్వారా సమానత్వం సాధికారత సాధ్యమని సావిత్రిబాయి పూలే తన జీవితంలో నిరూపించారని తెలిపారు.మహిళల అభ్యున్నతికి జీవితాంతం అంకితమై పనిచేసిన మహనీయురాలని వారు పేర్కొన్నారు. అక్షరాస్యతే సామాజిక మార్పుకు పునాదని నమ్మిన సావిత్రిబాయి పూలే ఆ కాలంలో మహిళలకు విద్య అనవసరమనే భావజాలానికి సవాల్ విసిరి బాలికల పాఠశాలను ప్రారంభించారని తెలిపారు. కుటుంబ సభ్యుల నుంచి సమాజం నుంచి ఎన్నో అవమా నాలు అడ్డంకులు ఎదురైనా వెనక్కి తగ్గకుండా ముందుకు సాగి వేలాదిమంది మహిళలకు వెలుగులు నింపారని వారు కొనియాడారు.1897లో పూణేలో ప్లేగు వ్యాధి ప్రబలినప్పుడు ఆమె స్వయంగా రోగులకు సేవలందించారని వ్యాధి సోకిన ఒక బాలుడిని భుజాలు మోసుకుంటూ ఆసుపత్రికి చేర్చిన క్రమంలో ఆమె కూడా వ్యాధి సోకి మార్చ్ 10 1897న మరణించినట్లు వారు కొనియాడారు.నేడు భారతదేశంలో మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నరంటే దానికి పునాది వేసిన వారు సావిత్రిబాయి పూలే అని ఆమె సేవలను గుర్తుచేసారు. అ మహనీయురాలును స్మరించుకోవడం మనందరి బాధ్యత అని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తలకొండపల్లి మాజీ సర్పంచ్ పేరుమాండ్ల లలిత జోతయ్య,ఎమ్మార్పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి కృష్ణ మాదిగ,గ్రామ ఉపసర్పంచ్ నూకం కోటేశ్వర్, వార్డు సభ్యులు పోతుగంటి కుమార్,పెరుమాండ్ల మల్లీశ్వరి జంగయ్య,ఇటమోని వెంకటేష్ యాదవ్, ఎమ్ఎస్ఎఫ్ జిల్లా అధికార ప్రతినిధి పోతుగంటి శ్రీకాంత్, వీహెచ్పిఎస్ మండల అధ్యక్షులు పేరుమాండ్ల నారాయణ, ఎమ్మార్పీఎస్ నాయకులు ఎం.నంసింహా, దార్ల రమేష్,సొల్లు రాజు, పెరుమాండ్ల మహేష్, పెరుమాండ్ల చంద్రశేఖర్, పోతుగంటి సురేష్,శ్రీకాంత్,కుమార్,బన్నీ,శివ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- తెలిపిన బంట్వారం సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం



బంట్వారం, జనవరి 3(ప్రజాజ్యోతి): బంట్వారం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, బంట్వారం గ్రామ సర్పంచ్ దుర్గంచెరువు మల్లేశం ఆధ్వర్యంలో శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు, ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గం అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 03 (ప్రజాజ్యోతి) : హయత్ నగర్ శారద నగర్ కాలనీ సంక్షేమ సంఘ భవనం మొదటి అంతస్తు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎల్.బి.నగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి.ఈ సందర్భంగా కాలనీ సభ్యులు మాట్లాడుతూ గౌరవ సుధీర్ రెడ్డి చొరవ వల్ల మొదటి అంతస్తు ప్రారంభోత్సవం చేసుకోవడం జరిగింది అని గుర్తు చేశారు.వారు దాదాపు 90 లక్షల రూపాయలు ప్రత్యేకంగా మంజూరు చేయడం జరిగింది అని అన్నారు.అలాగే ఇందులో సీనియర్ సిటీజన్ల వారికి కూడా సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.అనంతరం సుధీర్ రెడ్డి గారు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధికి ఎప్పుడు నా వంతు సహాయ సహకారాలు ఉంటాయని హామీ ఇచ్చారు.అలాగే ఇట్టి అదనపు అంతస్తు నందు కూర్చోవడానికి సరిపడ కుర్చీలు,అదనపు సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు.ఇట్టి కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ నవజీవన్ రెడ్డి,మాజీ కార్పొరేటర్ సామ తిరుమల రెడ్డి,డివిజన్ భారస పార్టీ అధ్యక్షులు శ్రీధర్ గౌడ్,భాస్కర్ సాగర్,గుడాల మల్లేష్,అంజలి,గుత్తా లక్ష్మణ్ రెడ్డి,దీపావళి శ్రావణ్,దీపావళి శ్రీకాంత్,గుజ్జ జగన్మోహన్,సందీప్,రాకేశ్,సత్తి రెడ్డి,చంద్రారెడ్డి మరియు కాలనీ అధ్యక్షులు సామ వెంకటరెడ్డి ప్రధాన కార్యదర్శి కేఎల్ఎన్ రావు ఉపాధ్యక్షులు సుధాకర్ సుబ్బారెడ్డి కోశాధికారి రాజశేఖర్ ఇందిర శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

## డివిజన్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళతా

కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి



అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 0 3 (ప్రజాజ్యోతి) : హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి శనివారం పద్మావతి కాలనీలో మిగిలి ఉన్న అభివృద్ధి పనుల వివరాలను కాలనీవాసుల నుంచి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్ కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు, ఎందుకంటే కాలనీ అభివృద్ధి పనులలో ఎల్లవేళా వారి సహాయ సహకారాన్ని అందిస్తూ కొనసాగుతున్నారు. అంతేకాక, కాలనీలోని ఒక వీధిలో భూగర్భ డ్రైనేజ్ పైప్లైన్ సదుపాయం లేకపోవడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను కూడా కాలనీవాసులు వివరించారు, స్పందిస్తూ కార్పొరేటర్ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు అమర్నాథ్ గౌడ్, కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు భూపాల్ రెడ్డి, చంద్రశేఖర్, బీజేపీ నాయకుడు ఎర్ర శ్రీకాంత్ మరియు పెద్ద సంఖ్యలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యేను కలిసిన లింగరావుపల్లి సర్పంచ్



తలకొండపల్లి జనవరి 03 (ప్రజాజ్యోతి) : తలకొండపల్లి మండల పరిధిలోని లింగరావు పల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డి శనివారం నాయకులతో కలిసి కల్వకుర్తి ఎమ్మెల్యే కశిరెడ్డి నారాయణ రెడ్డిని హైదరాబాదులోని ఆయన నివాసంలో మర్యాదపూర్వ కంగా కలిసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం లింగరావుపల్లి, రామకృష్ణ పురం గ్రామాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఎమ్మెల్యేను కోరారు. ఫలు అభివృద్ధి కార్యక్రమాల విషయాలను ఎమ్మెల్యేతో చర్చినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లింగరావుపల్లి గ్రామ సర్పంచ్ కాసు శ్రీనివాస్ రెడ్డితో పాటు నాయకులు బాల్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ప్రవీణ్ కుమార్ రెడ్డి, రమేష్, టింకు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్



బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజా జ్యోతి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిను, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కను శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు.అసెంబ్లీ సమావేశాల సందర్భంగా సీఎం, డిప్యూటీ సీఎంలను కలిసిన ఎమ్మెల్యే శ్రీగణేష్ వారికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా రాష్ట్రం మరింత అభివృద్ధి సాధించి, ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు కలగాలని ఆకాంక్షించారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం నుంచి సంపూర్ణ సహకారం అందించాలని కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందిస్తూ ప్రజా సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు.

## ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



యాలాల్ జనవరి 3 ప్రజా జ్యోతి : ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని యాలల మండలం తిమ్మాయిపల్లి గ్రామ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గ్రామంలో ఇందిరమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ పేదల పెన్నిధి అందర్నీ ఆదుకునే ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం నాని ఆయన చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో, డైరెక్టర్ రాజుమండల కాంగ్రెస్ పార్టీ మజీ అధ్యక్షులు అయ్యంగారి భీమప్ప ఉప సర్పంచ్ నర్సింలు వాడు మెంబర్లు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమం





బోయిన్ పల్లి, జనవరి 3 (ప్రజాజ్యోతి): కంటోన్మెంట్ ఆరో వార్డు సీతారాం పురం కాలనీలోని శివ పంచాయతన ఆంజనేయ స్వామి దేవాలయంలో పౌర్ణమి సందర్భంగా అన్నదాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు సాయిబాబా యాదవ్ ఆధ్వర్యంలోని ఆలయ కమిటీ నిర్వహించిన ఈ కార్యక్రమంలో అన్నదాత సత్యనారాయణ కుటుంబ సభ్యులు భక్తులకు అన్నప్రసాదం అందించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్, బోర్డు మాజీ సభ్యులు పాండు యాదవ్ హాజరయ్యారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా, ఆలయ అర్చకులు తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా అతిథులను శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఈ అన్నదాన కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు విజయ్, సంజీవ్, రాజేందర్, ఎస్.ఎన్.చారి, చంద్రమౌళి, రాజు, శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే స్థానికులు బండి శ్రీనివాస్, మధు, ప్రశాంత్, యాదగిరి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

## నవ్య బాలికల జూనియర్ కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

-ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

జగిత్యాల టౌన్, జనవరి 03,ప్రజాజ్యోతి
జగిత్యాల పట్టణంలోని నవ్య బాలికల జూనియర్ కళాశాల లో ముందస్తు సంక్రాంతి సంబరాలలో భాగంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు ఎంతో ఉత్సాహంగా, సంప్రదాయబద్ధంగా నిర్వహించారు సందర్భంగా కళాశాల ప్రాంగణం పండుగ వాతావ





రణంతో కళకళలాడింది. విద్యార్థినులు సంప్రదాయ వస్త్రధారణలో పాల్గొని సంబరాలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సంక్రాంతి పండుగ ప్రాధాన్యతను విద్యార్థినులకు తెలియజేయాలనే ఉద్దేశంతో నిర్వహించిన ముగ్గుల పోటీలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థినులు రంగురంగుల ముగ్గులతో తమ సృజనాత్మకతను, కళాత్మక నైపుణ్యాలను ప్రదర్శించారు. పల్లె జీవనం, రైతు సంస్కృతి, ప్రకృతి అందాలు ప్రతిబింబించే విధంగా వేసిన ముగ్గులు అందరినీ ఆకట్టుకున్నాయి.కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు తెలుసుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకతతో పాటు సాంస్కృతిక విలువలను పెంపొందిస్తాయని అన్నారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థినులకు కళాశాల కరస్పాండెంట్ శ్రీపాద నరేష్,ప్రిన్సిపల్ గాలిపెల్లి ఈశ్వర్ కుమార్ బహుమతులు ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

: ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం

కథలాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి):
ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలని ఐసీడీఎస్ సూపర్వైజర్ హైమది బేగం అన్నారు. కథలాపూర్ మండలం బొమ్మేన అంగన్వాడీ సెంటర్స్‌లో శనివారం ఆమె ఆరోగ్య లక్ష్మి భోజన కార్యక్రమాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా హైమది



బేగం మాట్లాడుతూ.. అంగన్వాడీ సెంటర్స్ అందించే ఒక్కపూట ఆరోగ్య లక్ష్మి భోజనాన్ని ప్రతీ గర్భిణీ, బాలింత తల్లులు అందరూ సద్వినియోగించుకోవాలని తెలిపారు. 7 నెలల నుండి 3 సంవత్సరాలలోపు పిల్లలకు బాలామృతం అందించడం జరుగుతుందన్నారు. 3 సం నుండి 6 సం వరకు పిల్లలకు అంగన్వాడీ సెంటర్స్ ద్వారా ఆహారం, గుడ్లు అందించడం జరుగుతుందని హైమది బేగం పేర్కొన్నారు. అంగన్వాడీ కేంద్రాలు సమయపాలన పాటించాలని ఆమె సూచించారు. అనంతరం గుడ్లు, బాలామృతాన్ని పంపించేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిందం సుధాకర్, ఉప సర్పంచ్ తిరుపతి రెడ్డి, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడి టీచర్స్ శ్రీదేవి, ఈశ్వరి లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర విప్లవానికి ఆదిగురువు సావిత్రిబాయి పూలే

యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్ ఘన నివాళి

కథలాపూర్, జనవరి 3(ప్రజాజ్యోతి):
అక్షర విప్లవానికి ఆదిగురువు సావిత్రిబాయి పూలే అని వేములవాడ యూత్ కాంగ్రెస్ నాయకులు న్యాత నవీన్ అన్నారు. శనివారం సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మండలంలోని తక్కళ్ళపెల్లిలో సావిత్రిబాయి పూలే చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ.. అవమానాలను ఎదిరించి అక్షర జ్యోతులు వెలిగించిన ధీశాలి సావిత్రిబాయి అని



సమాజంలో మహిళా విద్య అనే మాటే వినిపించని చీకటి మయమైన జీవితాల్లో వెలుగులు నింపిన జ్ఞాన దీపం సావిత్రిబాయి పూలే" అని ఆయన కొనియాడారు. విద్యాభివృద్ధికి తాము ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటామని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా మండలంలో నూతనంగా గెలుపొందిన కాంగ్రెస్ సర్పంచులను ఆయన మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ రాజ గంగారం, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అంబటి రాధాకృష్ణ, నియోజకవర్గ ఉపాధ్యక్షుడు కశవర్తి వంశీ, ఎన్.ఎస్.యు.ఐ వర్కింగ్ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్, నాయకులు బైండ్ల నితీష్, అశోక్, వివిధ గ్రామాల సర్పంచులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే 195 వ జయంతి కార్యక్రమం

- దేశవ్యాప్తంగా అన్ని పాఠశాలలో మహాత్మ జ్యోతిబా పూలే-సావిత్రి బాయి విగ్రహాలు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి పటేల్

కరీంనగర్ టౌన్ జనవరి 3( ప్రజా జ్యోతి )
శనివారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని రిషి కాన్వెంట్ స్కూల్ లో తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం కరీంనగర్ జిల్లా అధ్యక్షులు కందుకూరి ఆంజనేయులు ఆధ్వర్యంలో భారతదేశ మొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించడం జరిగింది, అనంతరం ఉపాధ్యాయులకు సన్మానం చేయడం జరిగింది, మరియు విద్యార్థులకు స్వీట్స్ పంపిణీ చేయడం జరిగింది,
ఈ సందర్భంగా తెలంగాణ బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోల్లం లింగమూర్తి పటేల్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే, సమాజం కోసం మంచి చేద్దాం అనుకునే ప్రతి ఒక్కరు కూడా నడిచేది ముళ్ళ బాటలోనే, సాటి వారి కోసం బ్రతికే వారు చేయాల్సింది ఆ ఒంటరి ప్రయాణమే, ఆ ఒంటరి




ప్రయాణంలో చిత్కారాలు లెక్కలేనన్ని అవమానాలు, అయినా అనుకున్నది సాధించాలని అనే ఆశ హనువంతైనా తగ్గదు నర నరాల్లో ఎగిసిపడే ప్రతి రక్తం కణం ఉద్యమం వైపే నడిపిస్తుంది, పేదలకు మంచి చేయాలని ఆమె ఆకాంక్ష కోట్లాది గుండెల్లో కొలువైన దేవత గా నిలిచిపోయేలా చేసింది, ఎన్నో రకాల ఒడిదొడుకులు ఎదుర్కొంటూ మహిళలని చైతన్యం కలిగించి ఎంతోమంది జీవితాలలో వెలుగులు నింపిన సంఘసంస్కర్త భారతదేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే చరిత్ర నేటి మహిళలు ఆదర్శంగా తీసుకోవాలని వారి జీవిత చరిత్ర, తెలుసుకోవలసిన అవసరం ఉందని గుర్తు చేశారు, ఆమె శ్రీమతి సావిత్రిబాయి పూలే. అట్టడుగు వర్గాల, మహిళల హక్కులు నిరాకరించబడిన దేశంలో ఆనాటి కట్టుబాట్లను, సాంప్రదాయాలను, ఆధిపత్య వర్గాలను దిక్కరించిన భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త, రచయిత్రి అణగారిన వర్గాల మాతృమూర్తి సావిత్రిబాయి పూలే. విద్య ద్వారానే స్త్రీ జాతి విముక్తి సాధ్యమని బలీయంగా నమ్మి దేశంలో మొదటి బాలికల పాఠశాలను ప్రారంభించింది. పితృస్వామ్యానికి వ్యతిరేకంగా పోరాడి, కుల వ్యవస్థ పునాదులను పెకలించి శూద్రుల, అస్పృశ్యుల, మహిళల సకల హక్కుల కోసం పోరాడటం సామాజిక బాధ్యతగా స్వీకరించిన ధీశాలి.
ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు పెంట అజయ్ పటేల్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం పార్లమెంట్ ఇంచార్జ్ కాల్వ మధుబాబు, ఎం ఆర్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి గోషికె శంకర్, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం మానకొండూరు మండల అధ్యక్షులు ముఖ్యర సతీష్, , బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చిందం సాగర్, కిషన్, బీసీ ఫౌండేషన్ అధ్యక్షులు గూట్ల శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా జ్యోతిబాపూలే - సావిత్రిబాయి పూలే 195వ జయంతి మహోత్సవం

ముస్తాబాద్, డిసెంబర్ ( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ కేంద్రంలోని నామాపూర్ చౌరస్తా ప్రాంగణంలో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే 195వ జయంతి మహోత్సవాన్ని మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల విట్టల్ , మాజీ అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిల్డింగ్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గీస బిక్షపతి మాట్లాడుతూ, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు సమాజ సంస్కరణలో, విద్యాభివృద్ధిలో



చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నామాపూర్ గ్రామ శాఖ ఉప సర్పంచ్ కుమురయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల రామచంద్రం , రాజు, దేవయ్య, శ్రీనివాస్, మల్లేశం, శేఖర్, చిప్పరపల్లి గ్రామ శాఖ వార్డు నెంబర్ గాద్చర్ల రామచంద్రం , చికోడు గ్రామ వాస్తవ్యులు నరసింహులు గారు తదితరులు పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు సంకల్పం చేశారు.

## మధ్యం,గంజాయి,డ్రగ్స్ నిర్మూలనకే క్రీడా వేదిక

- సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్
- 30 వేల విన్నర్ ప్రైజ్ ప్రకటించిన కథలాపూర్ ఎస్సై నవీన్
- యువతతో కలిసి గ్రౌండ్ మరమ్మత్తులు పర్యవేక్షించిన ఎస్ఐ
- సిరికొండలో క్రీడల ద్వారా సామాజిక మార్పుకు శ్రీకారం

కథలాపూర్, జనవరి 03(ప్రజాజ్యోతి):
కథలాపూర్ మండలంలోని సిరికొండ గ్రామంలో మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాల నిర్మూలనను లక్ష్యంగా చేసుకుని నిర్వహించనున్న సిరికొండ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ గ్రామ యువతలో విశేష ఉత్సాహాన్ని నింపుతోంది. ఈ టోర్నమెంట్‌కు కథలాపూర్ పోలీస్ స్టేషన్ ఎస్.ఐ నవీన్ తన స్వంత డబ్బులతో రూ.30,000/- విన్నర్ ప్రైజ్‌ను ప్రకటించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. క్రీడల ద్వారా యువతను సరైన మార్గంలో నడిపించాలన్న ఉద్దేశంతో ముందుకొచ్చిన ఎస్.ఐ నవీన్ మాటలకే పరిమితం కాకుండా యువకులతో కలిసి క్రికెట్ గ్రౌండ్ మరమ్మత్తు పనులను



దగ్గరుండి పరిశీలించారు. గ్రౌండ్ సర్దుబాటు, పిచ్ ఏర్పాట్లు, ఆటగాళ్లకు అనువైన వసతులపై సూచనలు ఇస్తూ స్వయంగా పాల్గొనడం అందరి ప్రశంసలను పొందింది.ఈ సందర్భంగా ఎస్.ఐ నవీన్ మాట్లాడుతూ,యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి క్రీడల్లో రాణిస్తేనే సమాజం ముందుకు సాగుతుంది. పోలీస్ శాఖ ఎప్పుడూ యువతకు అండగా ఉంటుంది అని అన్నారు.గ్రామ యువత, నిర్వాహకులు ఎస్.ఐ నవీన్ కి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ టోర్నమెంట్ సిరికొండలో డ్రగ్‌ఫ్రీ గ్రామంగా మారేందుకు దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.కార్యక్రమంలో సర్పంచి ముదాం రవి, రామాంజనేయులు, రెహాన్, వెంకటేష్ తదితరులు యువకులు పాల్గొన్నారు.

## కుల వివక్షకు వ్యతిరేకంగా పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే.

కేవీపీఎస్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే 195వ జయంతి.కార్యక్రమం

కరీంనగర్ టౌన్ జనవరి 3 (ప్రజాజ్యోతి)
భారతదేశంలో మహిళా విద్య, సామాజిక సమానత్వం మరియు అట్టడుగు వర్గాల



అభ్యున్నతి కోసం పోరాడిన ధీర వనిత సావిత్రిబాయి పూలే అని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ అన్నారు. కరీంనగర్ లోని తెలంగాణ చౌక్ లో సావిత్రి భాయ్ పూలే 195 వ జయంతి నిర్వహించడం జరిగింది. సామాజిక ఉద్యమ నాయకుడు నాగెల్లి దేవేందర్ సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు తన భర్త జ్యోతిరావు పూలేతో కలిసి భారతదేశంలో మొదటి మహిళా పాఠశాలను ప్రారంభించారు. వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించారు. కుల వివక్షకు వ్యతిరేకంగా గళమెత్తారు మరియు స్త్రీ సాధికారతకు మార్గదర్శకురాలిగా నిలిచారాని అన్నారు.కుల వ్యవస్థపై పోరాటం లో కులమత భేదాలు లేని సమాజం కోసం కృషి చేశారు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు. మహిళల హక్కుల కోసం, వారి సాధికారత కోసం తన జీవితాన్ని అంకిత చేశారు, అన్ని సామాజిక మూస ధోరణులను ఛేదించారు. కులమత భేదాలు లేని సమాజం కోసం కృషి చేశారు, అట్టడుగు వర్గాల హక్కుల కోసం పోరాడారు. సామాజిక అసమానతలను అంతం చేసి, అందరికీ సమానత్వం సాధించాలనే లక్ష్యంతో సామాజిక విప్లవకారిణిగా మారారు ఆమె స్ఫూర్తితో సామాజిక న్యాయం కోసం అణిచివేత వ్యతిరేకంగా పోరాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నగర అధ్యక్షుడు పులిపాక సాయికుమార్ జిల్లా ఉపాధ్యక్షుడు కండె రాజు, నాయకులు ఎం రాజయ్య , పుల్లెల మల్లయ్య, గంగాచారి, సురేష్, పాల్గొన్నారు.

## ముస్తాబాద్‌లో ఘనంగా జ్యోతిబాపూలే - సావిత్రిబాయి పూలే 195వ జయంతి మహోత్సవం



ముస్తాబాద్, డిసెంబర్ 3( ప్రజా జ్యోతి ):
ముస్తాబాద్ కేంద్రంలోని నామాపూర్ చౌరస్తా ప్రాంగణంలో జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలే 195వ జయంతి మహోత్సవాన్ని మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మండల ముదిరాజ్ సంక్షేమ సంఘం అధ్యక్షులు పిట్ల విట్టల్ , మాజీ అధ్యక్షులు పిట్ల రాంగోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బిల్డింగ్ వర్కర్ యూనియన్ జిల్లా అధ్యక్షులు గీస బిక్షపతి మాట్లాడుతూ, జ్యోతిబాపూలే, సావిత్రిబాయి పూలేలు సమాజ సంస్కరణలో, విద్యాభివృద్ధిలో చేసిన సేవలు చిరస్మరణీయమని కొనియాడారు. వారి ఆశయాలను నేటి తరాలు స్ఫూర్తిగా తీసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నామాపూర్ గ్రామ శాఖ ఉప సర్పంచ్ కుమురయ్య , గ్రామ శాఖ అధ్యక్షులు నిమ్మల రామచంద్రం , రాజు, దేవయ్య, శ్రీనివాస్, మల్లేశం, శేఖర్, చిప్పరపల్లి గ్రామ శాఖ వార్డు నెంబర్ గాద్చర్ల రామచంద్రం , చికోడు గ్రామ వాస్తవ్యులు నరసింహులు గారు తదితరులు పాల్గొన్నారు. మహనీయుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అనంతరం, వారి ఆశయాలను ఆచరణలో పెట్టాలని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు సంకల్పం చేశారు.

## గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్‌కు ఉత్తమ మహిళా ఉపాధ్యాయ అవార్డు

సుల్తానాబాద్ జనవరి 3 (ప్రజాజ్యోతి)
భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే 195వ జయంతిని పురస్కరించుకొని పెద్దపల్లి జిల్లా కలెక్టరేట్‌లో శనివారం మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యారంగంలో విశిష్ట సేవలు అందిస్తున్న గర్రెపల్లి మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ డా. గోల్డి బాల్బీర్ కౌర్‌ను ఉత్తమ మహిళా ఉపాధ్యాయురాలిగా ఎంపిక చేసి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అవార్డు అందజేశారు. విద్యార్థుల్లో నైతిక విలువలు, క్రమశిక్షణ, విద్యాపై



ఆసక్తి పెంపొందించడంలో ఆమె చేసిన కృషి ప్రశంసనీయమని కలెక్టర్ తెలిపారు. మహిళా ఉపాధ్యాయులు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి శారదా, మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్యతో పాటు పలువురు విద్యాశాఖ అధికారులు పాల్గొని అవార్డు గ్రహీతను అభినందించారు.

## వావిలాల అంగన్వాడి కేంద్రం ఆకస్మిక తనిఖీ

జమ్మికుంట, జనవరి03( ప్రజాజ్యోతి ):
జమ్మికుంట మండలం వావిలాల గ్రామపంచాయతీ పరిధిలోని గోపాలపురం అంగన్వాడి కేంద్రాన్ని సర్పంచ్ కొండా అర్జున్ ఆకస్మిక



తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్, విద్యార్థుల అటెండెన్స్, ఇతర రిజిస్టర్లు తనిఖీ చేశారు. ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న పౌష్ఠిక ఆహారం, పాలు, బాలామృతం, కోడిగుడ్లు పిల్లలు, గర్భిణీ స్త్రీలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.అంగన్వాడి విద్యార్థులకు ప్రభుత్వం అందించిన యూనిఫాం లు పంపిణీ చేశారు.ఉప సర్పంచ్ చేపురి సతీష్,వార్డు మెంబర్ కొత్తూరి సంపూర్ణ అంగన్వాడి టీచర్ రేష్మ విద్యార్థులు పాల్గొన్నారు..

## యుపిఎస్ గుండారం పాఠశాలలో పాలకవర్గానికి సన్మానం....

ఎంఈఓ కృష్ణ హరి....
సావిత్రిబాయి పూలే జన్మ దిన వేడుకలు....

ఎల్లారెడ్డిపేట డిసెంబర్ 3 ప్రజా జ్యోతి
ఎల్లారెడ్డిపేట మండలంలోని రాచర్ల గుండారం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం 10:30 గంటలకు నూతనంగా ఎన్నికైన ముడావత్ సరోజ చంద్రునాయక్, ఉపసర్పంచ్ జెట్టి కిషన్ మరియు వార్డు సభ్యులను మండల విద్యాధికారి జి.కృష్ణహరి ఆధ్వర్యంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి. శ్రీనివాస్



ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించడం జరిగింది.ఈ సందర్భంగా సర్పంచ్ గారు మాట్లాడుతూ గ్రామం లో పాఠశాల అభివృద్ధికి మొదటి ప్రాధాన్యత గా భావించి గ్రామంలో విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పాఠశాలలో విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తానని తెలపడం జరిగింది. మరియు గత రెండు సంవత్సరాలుగా గుండారం గ్రామముకు ప్రత్యేక అధికారిగా సేవలందించినందుకు గాను ఎల్లారెడ్డిపేట మండల విద్యాధికారి గారికి సన్మానం చేయడం జరిగింది. అనంతం మాతా సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయినులను శాలువాతో సన్మానం చేయడం జరిగింది.

## రెండవ తరగతి చిన్నారుల అద్భుత ప్రతిభవేమన శతకం నేర్చుకుని అవధానానికి సమాయత్తం



సత్తుపల్లి జనవరి03(ప్రజా జ్యోతి) రెండవ తరగతి చదువుతున్న నలుగురు చిన్నారులు వేమన శతకం లోని వంద పద్యాలు నేర్చుకుని ,ఈ శతకంపై అష్టావధానానికి సిద్ధమౌతున్నారు.సత్తుపల్లి పట్టణం లోని టాలెంట్ స్కూలు చిన్నారులు శ్రీమన్విత,వడ్డె.స్నేహసాయి,ముత్తా జాన్విక,జె.శ్రీరిశ్వంత్ లు ఈ అవధాన ప్రతిభను ప్రదర్శించనున్నారు.శనివారం గార్లపాటి-బొల్లేపల్లి ట్రస్ట్ నిర్వాహకులు రామకృష్ణ, మధుసూదన రాజు ఈ విద్యార్థుల ప్రతిభను పరిశీలించారు.వేమన పద్యాలు వంద నేర్చుకుని, ఈ శతకం పై ఎనిమిది అంశాలలో అడిగిన ప్రశ్నలకు విద్యార్థులు తడుముకోకుండా సమాధానాలు ఇచ్చారని, రామకృష్ణ మధుసూదన రాజు తెలిపారు.జనవరి 19 వ తేదీన వేమన జయంతి రోజున ఈ ప్రదర్శన నిర్వహించి తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో రెండవ తరగతి విద్యార్థుల ప్రతిభను నమోదు చేస్తున్నట్లు,పాఠశాల కరస్పాండెంట్ పులి.శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ,ఉపాధ్యాయులు శంకర్,విజయలక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో నూతన సర్పంచి అభినందనగా కేక్ కటింగ్ కార్యక్రమం



ముదిగొండ జనవరి 03(ప్రజా జ్యోతి) ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచి కందుల బాలచందర్ వార్డ్ మెంబర్ షేక్ ఖాసీం చేతుల మీదుగా పంచాయతీ సెక్రెటరీతో కలిసి కేక్ కటింగ్ కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది, ఫీల్డ్ అసిస్టెంట్, తదితరులు పాల్గొని నూతన సర్పంచికి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ అభివృద్ధి, పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాల మెరుగుదల దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. నూతన సర్పంచి మాట్లాడుతూ గ్రామ అభివృద్ధే తన ప్రధాన లక్ష్యమని, గ్రామ ప్రజల ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా పాలన సాగిస్తానని తెలిపారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తామని అన్నారు.

## శివ ముక్కోటి సందర్భంగా మల్లికార్జున స్వామి ఆలయంలో ఉత్తర ద్వార దర్శనం

- ఆరుద్ర నక్షత్రం, శనివారము
- పౌర్ణమి కలిసిరావడంతో చండీ హోమం ప్రత్యేక పూజలతో భక్తుల సందడి





అన్నపురెడ్డిపల్లి, జనవరి 3, ప్రజా జ్యోతి :శనివారము, పౌర్ణమి మరియు ఆరుద్ర నక్షత్రం ఒకేసారి కలిసివచ్చిన విశేష పర్వదినాన్ని పురస్కరించుకొని శివ ముక్కోటి సందర్భంగా అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలో గల శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచే ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో, భక్తుల సందడితో కిటకిటలాడింది.ఆరుద్ర నక్షత్రం శివారాధనకు అత్యంత విశేషమైనదిగా భావించడంతో భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. స్వామివారికి పంచామృతాభిషేకాలు, రుద్రాభిషేకాలు, ప్రత్యేక పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ అర్చకులు శాస్త్రోక్త విధానంలో పూజలు చేసి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.శివ ముక్కోటి సందర్భంగా శ్రీ భ్రమరాంబా సమేత మల్లికార్జున స్వామివార్లను ఉత్తర ద్వారం ద్వారా దర్శించుకునే అరుదైన భాగ్యాన్ని భక్తులకు కల్పించారు. ఉత్తర ద్వార దర్శనం చేసుకున్న భక్తులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ స్వామివారి కృప అపారమని తెలిపారు. ఈ దర్శనం వల్ల ఆధ్యాత్మిక శాంతి, మనశ్శాంతి కలిగిందని పలువురు భక్తులు పేర్కొన్నారు.ఇక పౌర్ణమి సందర్భంగా ఆలయంలో నెలనెలా నిర్వహించే సంప్రదాయ కార్యక్రమాలలో భాగంగా ప్రత్యేకంగా చండీ హోమం నిర్వహించారు. ఆరుద్ర నక్షత్రం వేళ నిర్వహించిన ఈ హోమం విశేష ఫలితాలను ఇస్తుందని అర్చకులు తెలిపారు. వేద మంత్రోచ్చారణలతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. భక్తులు కుటుంబ సౌఖ్యాలు, ఆయురారోగ్యాలు, లోక కల్యాణం కోసం ఆహుతులు సమర్పించారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శివాలయ ఆలయ చైర్మన్ మల్లెల నరసింహారావు, సామ్రాజ్యం దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, శివభక్తులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మొత్తంగా శివ ముక్కోటి, పౌర్ణమి మరియు ఆరుద్ర నక్షత్రం సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిశాయి.

## మున్సిపల్ ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి





ఇల్లందు, జనవరి 3, ప్రజాజ్యోతి:మున్సిపల్ ఎన్నికలు ఎప్పుడు జరిగిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ లు అన్నారు. శనివారం ఇల్లందు మున్సిపాలిటీ 3,4,5,6 వార్డులలో మాజీ ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్, మాజీ జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ దిండిగాల రాజేందర్ లు పర్యటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇల్లందు మున్సిపాలిటీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు. పలు వార్డులలో గత కొన్ని ఏళ్లుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య తాగునీటి ఎద్దడిని నివారించడం జరిగిందని, వార్డులలోని ప్రతి గల్లీ గల్లీకి కూడా సీసీ రోడ్డు, సైడ్ డ్రైనేజీలు, ప్రధాన కూడళ్లలో లైటింగ్ ను ఏర్పాటు జరిగిందని గుర్తు చేశారు. ఇల్లందు ప్రధాన రహదారితో పాటు బస్ డిపోను కూడా అందుబాటులోకి తీసుకొని రావడం జరిగిందని, ఆనాటి తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్ రావుల సహకారంతో ఇటు వైద్య రంగంలోనూ, అభివృద్ధి లోను, అన్ని రంగాలలో ఇల్లందు మున్సిపాలిటీని అగ్రభాగాన నిలించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీనియర్ నాయకులు సిలివేరు సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు మహమ్మద్ అబ్దుల్ జబ్బార్, మాజీ వార్డు కౌన్సిలర్లు కటకం పద్మావతి, ఎలమందల వాసు వీణ, తోట లలిత శారద, కడకంచి పద్మ, నాయకులు పరిచూరి వెంకటేశ్వర్లు, అబ్దుల్ నబీ, నెమలి ధనలక్ష్మి, కోక్కు సరిత, నారాయణమ్మ, పింకీ లోదు, మదర్ బీ, నల్ల సరిత, మసూద్ రబ్బు, సామల రవితేజ, పాబోలు మణి కిరణ్, కుంట నవాబ్, దుంపటి కృష్ణయ్య, నారపాక వసంతరావు, రాచపల్లి శ్రీను, కడకంచి వీరస్వామి, సన రాజేష్, గిన్నారపు రాజేష్, సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్, మీర్జా బేగ్, చాంద్ పాషా, లలిత్ పాసి, పాలడుగు రాజశేఖర్, కోక్కు వెంకట్, బాసాని రాములు, నెమలి నిఖిల్, కొంటు రవికాంత్, సత్య గణేష్ పాసి, లక్క ఉపేందర్, గరికపాటి సంజీవరావు, తోటకూర శ్రీకాంత్, రామ్ లాల్ పాసి, ములుగుంద్రు ఉపేందర్ రావు, ఇమ్రాన్, రెహానా, సల్మా, మద్ది మల్లేష్, కిషన్ పాసి, బజారు సత్యనారాయణ, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కోడిపందాల స్థావరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడి

బూర్గంపహాడ్, జనవరి 38 (ప్రజా జ్యోతి): కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై జిల్లా టాస్కోఫ్ర్స్ అధికారులు దాడిచేసిన సంఘటన శనివారం చోటుచేసుకుంది. టాస్క్ ఫోర్స్ సీఐ రమాకాంత్ తెలిపిన వివరాల ప్రకారం బూర్గంపహాడ్ మండలం ఉప్పుసాక,సారపాక రాజీవ్ నగర్ శివారులో కోడిపందాలు నిర్వహిస్తున్న స్థావరంపై టాస్క్ ఫోర్స్ సీఐ సిబ్బందితో కలిసి మెరుపుదాడి చేశారు. ఈ దాడిలో కోడిపందాలు నిర్వహిస్తున్న 9 మంది పందెగాళ్లను అదుపులోకి తీసుకుని వారి వద్ద నుంచి రూ.17వేల నగదు, 8 సెల్ఫోన్లు, 8 ద్విచక్రవాహనాలు, పందాలకు ఉపయోగించిన ఏడు కోళ్లను, 12 కోడి కత్తులను స్వాధీనం చేసుకుని నిందితులను బూర్గంపహాడ్ స్టేషన్లో అప్పగించి కేసునమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా, పేకాట, కోడిపందాలు, బెట్టింగులు వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని, అలాంటి వారి పట్ల పోలీసులకు లేదా 100కు ఫోన్ చేసి సమాచారం అందిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆయన వెంట టాస్కోఫ్ర్స్ ఎస్సై జలకం ప్రవీణ్, సిబ్బంది ఉన్నారు.

# జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు

- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి - 15 రోజులలో జంక్షన్ల వద్ద ప్రమాదాల నియంత్రణ చర్యలు పూర్తి
- ఏఐ సాంకేతికతతో రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగానికి చెక్ఎన్టీఆర్ జంక్షన్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ఏర్పాటురోడ్డు భద్రత కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక జిల్లాలో ప్రమాదాలు అధికంగా జరిగే 30 జంక్షన్ ల వద్ద ప్రమాదాల నియంత్రణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం నిర్వహించిన రోడ్డు భద్రత కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో గత 3 సంవత్సరాలలో సుమారు 3200 పైగా ప్రమాదాలు జరిగాయని, 30 జంక్షన్ లలో 50 శాతం పైగా ప్రమాదాలు జరుగు తున్నట్లు గుర్తించామని తెలిపారు. జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా ప్రమాణాలు చేపడితే ప్రమాదాలు నియంత్రించవచ్చని అన్నారు.30 జంక్షన్ల వద్ద వాహనాల వేగం తగ్గించేందుకు రంబుల్ స్ట్రిప్స్, లేన్ మార్కింగ్, రాత్రి వేళల్లో సరిగ్గా కనిపించేందుకు ఏర్పాట్లు, ఆక్రమణల తొలగింపు, జీబ్రా క్రాసింగ్, సైన్ బోర్డ్స్, బ్లింకర్స్ ఏర్పాటు వంటి చర్యలు రాబోయే 15 రోజులలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో 30 జంక్షన్ల వద్ద రోడ్డు భద్రతా చర్యలు చేపట్టడం ప్రాధాన్యతగా తీసుకోవాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలలో ఒక వ్యక్తి చనిపోతే ఒక కుటుంబం తీవ్రంగా ప్రభావితం అవుతుందని, దీనిని దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్క అధికారి ప్రత్యేక శ్రద్ధ పెట్టి జంక్షన్ ల వద్ద అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.జంక్షన్ల వద్ద భారీ వాహనాలు టర్నింగ్ సమయంలో రోడ్డు ఆక్రమణల వల్ల ప్రమాదాలు అవుతున్నట్లు గుర్తించామని, వెంటనే అనుమతులు లేకుండా చేసిన నిర్మాణాలకు నోటీసులు జారీ చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్డు సైడ్ డస్ట్ వల్ల వాయు కాలుష్యం అధికం అవుతుందని, దీని నియంత్రణకు ప్రణాళికలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఖమ్మం నగరంలో రోడ్ల ఆక్రమణలను ఎట్టి పరిస్థితుల్లో అనుమతించవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. రోడ్లను ఆక్రమిస్తున్న పెద్ద, చిన్న వ్యాపారాలను తొలగించాలని అన్నారు. రోడ్లను ఆక్రమిస్తూ అనుమతి లేకుండా ఎటువంటి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడానికి వీలు లేదని కలెక్టర్ స్పష్టం చేశారు.నగరంలో రోడ్లపై ఎక్కడ పార్కింగ్ చేయడానికి అనుమతించవద్దని, నో పార్కింగ్ ప్లేస్ లో పార్కింగ్ చేసే వాహనాలకు నిబంధనల ప్రకారం జరిమానా విధించాలని, తరచూ నిబంధనలు ఉల్లంఘించే వాహనదారుల వాహనాలు సీజ్ చేయాలని కలెక్టర్ సూచించారు.ఏఐ సాంకేతికతను వాడుతూ రాంగ్ సైడ్ డ్రైవింగ్, అతి వేగంగా ప్రయాణించే వాహనాలను గుర్తించి నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. ఎన్టీఆర్ సర్కిల్ నుంచి వైరా రోడ్డు వరకు 10 ఫీట్ ఫుట్ పాత్ ప్రత్యేకంగా ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ప్రతి మున్సిపాలిటీలో వీలైనంత మేరకు ఫుట్ పాత్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. పాత బస్టాండ్ వద్ద ట్రాఫిక్ నియంత్రించాలని కలెక్టర్ తెలిపారు.నగరంలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్ పోల్స్ కు పేయింటింగ్ వేయాలని, పని చేయని సిగ్నల్స్ ల మరమ్మత్తు వెంటనే చేపట్టాలని, జనవరి 15 నాటికి జిల్లాలో ఉన్న ట్రాఫిక్ సిగ్నల్స్ పూర్తి స్థాయిలో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. వైన్ షాప్ ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, అక్కడ ట్రాఫిక్ ఇబ్బందులు రాకుండా చూడాల్సిన బాధ్యత షాప్ ఓనర్ కు ఉంటుందని, రోడ్డు పై వాహనాలను పార్కింగ్ చేయరాదని అన్నారు.వర్షాకాలం అనంతరం మున్సిపల్ కార్పొరేషన్ అద్భుతంగా పని చేసి గుంతల పూడ్చివేత కార్యక్రమం పూర్తి చేసిందని, ప్రస్తుతం లైన్ మార్కింగ్ చేస్తుందని, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీలు కూడా గుంతల పూడ్చివేత పనులు వేగంగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు.పట్టణాలలో మీడియన్ పై ఉన్న పిచ్చి మొక్కలు,చెత్తను 4 రోజులలో శుభ్రం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.స్కూల్ బస్సుల ఫిట్ నెస్ తో పాటు ఓవర్ లోడింగ్ కాకుండా చూడాలని అన్నారు. విద్యా సంస్థల బస్సు వెనక్కి రాష్ డ్రైవింగ్ చేస్తే ఎక్కడ ఫిర్యాదు చేయాలో తెలిపే ఫోన్ నెంబర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, శిక్షణా డిప్యూటీ కలెక్టర్ ఎం. అపూర్వ, ట్రాఫిక్ ఏసీపీ శ్రీనివాసరావు, మునిసిపల్ కమీషనర్లు, పోలీస్, ఆర్ అండ్ బి., రవాణ, విద్యా శాఖ, నేషనల్ హైవే,మున్సిపల్, వైద్య, ఆరోగ్య శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు

## మహాత్మ జ్యోతిబా పూలే బాలుర కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి నిర్వహణ

- మహిళా అభివృద్ధికి సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయం – స్పెషల్ ఆఫీసర్ ఎస్కే బురాన్





అన్నపురెడ్డిపల్లి, జనవరి 3, ప్రజా జ్యోతి :అన్నపురెడ్డిపల్లి మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబా పూలే వెనుకబడిన తరగతుల బాలుర డిగ్రీ మరియు జూనియర్ కళాశాలలో శుక్రవారం చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతిని వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే. బురాన్ మాట్లాడుతూ స్త్రీ విద్య, మహిళా సాధికారత కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు సమాజానికి చిరస్మరణీయమని తెలిపారు. నేటి సమాజంలో మహిళ అబల కాదని, సబలగా అన్ని రంగాల్లో ముందంజలో ఉందని పేర్కొన్నారు. చదువు వల్లే మహిళల జీవితాల్లో మార్పు వచ్చిందని, సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని వివరించారు.మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని కళాశాలలో సేవలందిస్తున్న మహిళా అధ్యాపకులు మరియు అధ్యాపకేతర సిబ్బందికి ఈ సందర్భంగా ఘనంగా సన్మానం చేశారు. వారి సేవలను ప్రశంసిస్తూ విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని స్పష్టం చేశారు.అదేవిధంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన స్పెషల్ ఆఫీసర్ విద్యార్థుల భవిష్యత్తు కార్యాచరణపై విలువైన సలహాలు, సూచనలు అందించారు. లక్ష్య నిర్ధారణతో కష్టపడి చదువుకుంటే జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవచ్చని విద్యార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ ఎస్.కే. బురాన్తో పాటు ఏటీపీ శ్రీకాంత్, డిప్యూటీ వార్డెన్ మధు, పీడీ డాక్టర్ రఘు వరణ్, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమం స్ఫూర్తిదాయకంగా, శాంతియుతంగా ముగిసింది.

## శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు

- విద్యార్థులకు పెన్నులు, పెన్సిళ్లు, నోటు పుస్తకాలు పంపిణీ








తల్లాడ, జనవరి 3 ( ప్రజా జ్యోతి న్యూస్): తల్లాడ మండలంలోని రామానుజవరం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శీలం కోటారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ పాఠశాల ఆవరణలో పండ్ల మొక్కలను నాటి, పండ్లు,స్వీట్లు, బిస్కెట్ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు,నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర సామాగ్రిని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటారెడ్డి మాట్లాడుతూ సేవా కార్యక్రమాల్లోను, రాజకీయాల్లోనూ రాణిస్తున్న ఆయన ఎంతోమందికి చేయూతగా ఉన్నారని అన్నారు. ఇటువంటి జన్మదిన వేడుకలను మరెన్నో జరుపుకోవాలని, ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కిన్నెర వెంకట కృష్ణవేణి, ఉపసర్పంచ్ కోదూరు సత్యనారాయణ, వార్డు మెంబర్లు పసుపులేటి రత్తయ్య,శీలం అంజి రెడ్డి,బొగ్గుల లక్ష్మి, నంధ్యాల జమున,కనపర్తి వెంకటరత్నం, కిన్నెర తిరుపతమ్మ, జంగం రామాస్వామీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేత రాయల రాము ఆధ్వర్యంలో తల్లాడలో భారీ ర్యాలీ

- మట్టా దయానంద్ జన్మదిన వేడుకలు







తల్లాడ, జనవరి 3 (ప్రజా జ్యోతి న్యూస్): కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం తల్లాడలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు రాయల రాము ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం తల్లాడ పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహించారు. యువకులు పెద్ద ఎత్తున హాజరు కావడంతో పట్టణంలో పట్టణంలో పండుగ వాతావరణం నెలకొంది. అనంతరం రాము మాట్లాడుతూ దయానంద్ ఎంతోమంది పేదలకు వైద్యం అందించి, అనేక సేవా కార్యక్రమాలు చేపట్టారని గుర్తు చేశారు. తన కుటుంబ సభ్యులందరూ పేదలకు అండగా సేవా సంస్థను స్థాపించి పదవిలో ఉన్నా, లేకపోయినా అనేక కార్యక్రమాలు చేశారని గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఆయన మంచి ఉన్నత పదవులను అధిరోహించాలని, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, పస్తం మద్దిరామయ్య, దగ్గుల శ్రీనివాసరెడ్డి, హరీష్ రెడ్డి, జానీ పాషా, తదితరులు యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సావిత్రి భాయి పూలే జయంతి వేడుకలు



ముదిగొండ జనవరి 3(ప్రజా జ్యోతి) ముదిగొండ మండల పరిధిలోని న్యూ లక్ష్మీపురం గ్రామ పంచాయతీలో సర్పంచ్ సలీమా ఖాసీం కార్యదర్శి సురేష్ సావిత్రిబాయి పూలే జన్మదినం సందర్భంగా సావిత్రి బాయి చిత్రపటానికి పూలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ సావిత్రి భాయ్ సంఘ సంస్కర్తగా, రచయిత్రిగా భారతదేశ మొట్ట మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా సేవలు అందించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి నాయకులు సమాజ సేవకులు మహమ్మద్ ఖాసీం బాబు తదితరులు పాల్గొన్నారు.

## నవతెలంగాణ క్యాలెండర్ ఆవిష్కరణ



ముదిగొండ జనవరి 03(ప్రజా జ్యోతి) ముదిగొండ గ్రామపంచాయతీకార్యాలయంలో లాంఛనీయంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బట్టు పురుషోత్తం,మేజర్ పంచాయతీ సర్పంచ్ కట్టకూరి ఉపేందర్,చిరుమర్రి సర్పంచ్ సామినేని రాంబాబు, సువర్ణాపురం పంచాయతీ సర్పంచ్ పసుపులేటి నాసరయ్య.ముదిగొండ ఉపసర్పంచ్ చెరుకూరి పార్వతి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి బండి పద్మ, మండల అధ్యక్ష కార్యదర్శి కోలేటి అరుణ,రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శి కందుల భాస్కరరావు,కోలేటి ఉపేందర్ రావు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బంక మల్లయ్య,సిపిఐ మండల కార్యదర్శి రావులపాటి శ్రీనివాసరావు,,పంచాయతీ వార్డు సభ్యులు,పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు

మొదటిపేజీ తరువాయి..

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): గత బిఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లకు చెల్లించిన బిల్లులలో అవకతవకలు జరిగినట్లు ఆరోపణలు వచ్చాయని, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లపై అసెంబ్లీలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ అన్నారు. ప్రస్తుతం విచారణ జరుగుతోందని, విచారణ పూర్తయిన తర్వాత పెండింగ్ బిల్లులను చెల్లిస్తామని మంత్రి పొంగులేటి పేర్కొన్నారు.ఇందిరమ్మ ఇళ్ల సమస్యలపై కాంగ్రెస్ ఎమ్మెల్యేలు అసెంబ్లీలో విమర్శలు చేశారు. తమ నియోజకవర్గాల్లో బిల్లులు అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లించాలని, టెక్నికల్ సమస్యలతో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం



ఇస్తున్న ఇండ్లతో పాటు అదనపు ఇండ్లు మంజూరు చేయాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కోరారు.రాష్ట్రంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పేరుతో మోసం చేసిందని.. తమ ప్రభుత్వంలో భేషజాలకు వెళ్లకుండా అర్హులందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నామని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 20 లక్షల మంది లబ్దిదారులను గుర్తించామని.. ఆగిపోయిన ఇళ్లకు నిధులిచ్చి పూర్తీ చేస్తున్నామని అన్నారు మంత్రి పొంగులేటి.గత పాలకులు పదేళ్ల కమిషన్ల కోసమే పనిచేశారని.. పదేళ్లలో ఇళ్ళు పూర్తీ చేసి ఉంటే పేదలకు ఇబ్బంది ఉండేది కాదని అన్నారు పొంగులేటి.పదేళ్లు కమిషన్లు తీసుకొని అరకొర ఇళ్ళు ఇచ్చారని అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక చెంచులందరికీ మొదటి విడతలోనే ఇళ్ళు మంజూరు చేశామని అన్నారు పొంగులేటి. గ్రామాల్లో ఎక్కడికి వెళ్లినా ఇందిరమ్మ ఇండ్లే కనిపిస్తున్నాయని అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం స్థలాలు గుర్తిస్తున్నామని అన్నారు.పేదల ఆత్మగౌరవానికి సంబంధించిన ఇండ్ల నిర్మాణంలో రాజీపడం అని.. అర్హులందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని అన్నారు పొంగులేటి.

## ఆనాడు విపక్షంలో అన్నదేమి.. ఇప్పుడు చేస్తున్నదేమిటి?

### పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌కు హాజరు కామనలేదా?

### నాటి ఉత్తమ్ లేఖను బయటపెట్టిన హరీష్ రావు

హైదరాబాద్,జనవరి3 (ప్రజాజ్యోతి): మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఆడియో, వీడియో ప్రజెంటేషన్ నిర్వహిస్తే సభకు హాజరుకాబోమని ప్రతిపక్షంలో ఉన్నప్పుడు రాసిన లేఖ గుర్తుందా అని ప్రశ్నించారు. టీపీసీసీ అధ్యక్షుడిగా 30-03-2016 న మీరు స్పీకర్‌కు రాసి సంతకం పెట్టిన ఉత్తరం గుర్తుందా? అని నిలదీశారు. అసెంబ్లీలో ఆడియో-విజువల్ ప్రెజెంటేషన్ నిర్వహిస్తే, అది భారత దేశ పార్లమెంట్ సంప్రదాయాలకు విరుద్ధం. అందుకే మేము సభకు హాజరుకాబోమని నాడు టీపీసీసీ అధ్యక్షుడిగా లేఖ రాసి.. నేడు మంత్రి హోదాలో అసెంబ్లీ హాలులో ప్రజెంటేషన్‌కు సిద్ధపడటం.. మీ రాజకీయ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ఆ ఉత్తరంపై నేటి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పద్మావతి సంతకాలు చేశారని హరీశ్‌రావు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అనైతికత, ద్వంద్వ ప్రమాణాలను ఈ ఒక్క ఉత్తరం బట్టబయలు చేస్తుందని విమర్శించారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు విలువలు, రాజ్యాంగం, పార్లమెంట్ స్ఫూర్తి వంటి మాటలు వల్లెవేస్తారని.. అధికారంలోకి రాగానే అదే విలువలకు తిలోదకాలు ఇస్తారని మండిపడ్డారు. ఇదే కాంగ్రెస్ పార్టీ అసలు నైజమని వ్యాఖ్యానించారు. అధికార పక్షానికి ప్రజెంటేషన్‌కు అనుమతినిస్తే.. బీఆర్ఎస్‌కూ అదేవిధంగా అనుమతి ఇవ్వాలని బీఏసీ సమావేశంలో, ఉత్తరం ద్వారా స్పీకర్‌ను కోరామని హరీశ్‌రావు తెలిపారు. అయినప్పటికీ ఆ అభ్యర్థనను స్పీకర్ తిరస్కరించారని పేర్కొన్నారు. ఇదే కాంగ్రెస్ పార్టీకి, బీఆర్ఎస్ పార్టీకి మధ్య ఉన్న అసలు తేడా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక.. కాంగ్రెస్ అన్ని సంప్రదాయాలు, పద్ధతులు, మర్యాదలకు భంగం కలిగిస్తూ.. రాజ్యాంగానికే తూట్లు పొడవడాన్ని తన మార్పుగా చూపిస్తోందని ఎద్దేవా చేశారు. ఆ మార్పు అసలు అర్థం ఏమిటో ప్రజలు ఇప్పుడు స్పష్టంగా అర్థం చేసుకుంటున్నారని వ్యాఖ్యానించారు.

## కూనంనేనివి దివాళాకోరు రాజకీయం

### మోడీపై వ్యక్తిగత విమర్శలపై మండిపాటు

### ఎక్స్ వేదికగా కిషన్ రెడ్డి విమర్శలు

హైదరాబాద్,జనవరి3(ప్రజాజ్యోతి): మోదీపై ఎమ్మెల్యే కూనంనేని వ్యాఖ్యలు రాజకీయ దివాళాకోరుతనాన్ని బయటపెట్టాయని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. రాజకీయాల్లో



హుందాతనం, పరిణతి అవసరమని చెప్పుకొచ్చారు. అంతేకానీ ప్రధానమంత్రిపై వ్యక్తిగత ధూషణలు, అర్థంలేని ఆరోపణలు చేయడం దురదృష్టకరమని పేర్కొన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై సీపీఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చేసిన వ్యాఖ్యలు హేయమైనవని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికై, దేశాభివృద్ధికి అహోరాత్రులు కష్టపడుతూ, అంతర్జాతీయ స్థాయిలో భారతదేశ గౌరవాన్ని దార్శనిక నాయకుడు మోదీ పెంచుతున్నారని అన్నారు. అలాంటి వ్యక్తిపై ప్రజాప్రతినిధి అయిన కూనంనేని.. అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని పేర్కొన్నారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ పెట్టారు కిషన్‌రెడ్డి. ప్రజలు అన్నింటినీ గమనిస్తుంటారనే విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. ఇలాంటి వ్యాఖ్యలతో వారికి ప్రజాస్వామ్య విలువలపై, రాజకీయ వ్యవస్థపై ఏవగింపు కలుగుతోందని తెలిపారు. మోదీపై వ్యాఖ్యలకు గానూ కూనంనేని సాంబశివరావు బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఈ విషయంపై వెంటనే జోక్యం చేసుకుని మరెవరూ.. ఇలాంటి అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేయకుండా, సభా మర్యాదలు పాటించేలా చొరవ తీసుకోవాలని కిషన్‌రెడ్డి కోరారు.

# కొండగట్టు అంజన్న.. నా ప్రాణదాత

మొదటిపేజీ తరువాయి..

కష్టకాలాల్లో ఆధ్యాత్మిక బలం తనకు అండగా నిలిచిందని అన్నారు. ఓటమికి భయపడకుండా పోటీ చేసే మనస్తత్వం జనసేనలో పెరగాలని సూచించారు. పోటీ పడినప్పుడే అనుభవం వస్తుందని, ప్రజల మధ్య ఉండగలమని తెలిపారు. వ్యక్తిగతంగా ఎవ్వరూ తనకు శత్రువులు కాదని స్పష్టం చేసిన పవన్ కళ్యాణ్, తమ పోరాటం వ్యక్తులపై కాదని, పాలసీ



ప్రకారమే జరుగుతుందని అన్నారు. ప్రజా ప్రయోజనాల కోసం, సరైన విధానాల కోసం మాత్రమే తాము రాజకీయాల్లో పోరాటం చేస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం జనసైనికులు ముందుండాలని పిలుపునిచ్చారు. ప్రజల మధ్య ఉండి వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి కృషి చేయాల్సిన బాధ్యత ప్రతి జనసైనికుడిపై ఉందని అన్నారు. చివరగా వంద మైళ్ల ప్రయాణం కూడా ఒక్క అడుగుతోనే ప్రారంభమవుతుందని పేర్కొన్న పవన్ కళ్యాణ్, జనసేన ప్రయాణం ఇప్పుడు బలంగా మొదలైందని, ముందున్న లక్ష్యాన్ని సాధించేందుకు అందరూ కలిసి పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కొండగట్టు అంజన్న దయ వల్లనే తాను ప్రాణాలతో బయటపడ్డానని, ఆయనంటే తనకు ఎన్నలేని భక్తి విశ్వాసాలని ఏపీ ఉపముఖ్యమంత్రి, జనసేన పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు పవన్ కల్యాణ్ అన్నారు. జగిత్యాల జిల్లా కొండగట్టు ఆంజనేయస్వామిని శనివారం పవన్ దర్శించుకున్నారు.

# అసెంబ్లీలో స్పీకర్ పక్షపాత వైఖరి


మొదటిపేజీ తరువాయి..

స్పీకర్ అడ్డు చెప్పకుండా.. ప్రతిపక్షాలకు అవకాశం కల్పించకుండా చేయడం అన్యాయమని అన్నారు. ప్రతిపక్షానికి కనీసం మాట్లాడటానికి అవకాశం ఇవ్వడం లేదని తెలిపారు. ముఖ్యమంత్రి తప్పులను ఎత్తిచూపేందుకు మైక్ ఇవ్వడం లేదని అన్నారు. తెలిపారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వడం శాసనసభ నిబంధనలకు విరుద్ధం అని కాంగ్రెస్ ప్రతిపక్షంగా ఉన్నప్పుడు స్వయంగా ఉత్తమ్ కుమార్ రెడ్డి, భట్టి విక్రమార్క స్పీకర్ కు ఉత్తరం రాసి, సంతకాలు చేశారని పేర్కొన్నారు. కానీ ఇప్పుడు వాళ్లే ప్రజెంటేషన్ ఇస్తున్నారని.. ఇది కాంగ్రెస్ ద్వంద్వనీతికి



ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వను అని స్వయంగా స్పీకర్ చెప్పడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. మాకు మైక్ ఇవ్వనప్పుడు అసెంబ్లీకి వెళ్లి ఏం లాభమని ప్రశ్నించారు. బీఆర్ఎస్ సభ్యులకు మాట్లాడేందుకు కనీసం అవకాశం కల్పించడం లేదని.. అందుకే బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీ సమావేశాలను బహిష్కరించిందని స్పష్టం చేశారు. ఈ విషయాన్ని తెలంగాణ సమాజం అర్థం చేసుకోవాలని కోరారు. తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016లో శాసనసభలో కాళేశ్వరం, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టులపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చారని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తుచేశారు. అప్పుడు కాంగ్రెస్ సభ్యులు శాసనసభను బహిష్కరించారని నిదర్శనమని ఆరోపించారు. అప్పుడు టీడీపీలో ఉన్న రేవంత్ రెడ్డి కూడా పీపీటీని వ్యతిరేకించారని.. ప్రస్తుతం కాంగ్రెస్ మళ్లీ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు సిద్ధమైందని అన్నారు. బీఆర్ఎస్ కు కూడా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు అవకాశం కల్పించాలని స్పీకర్ కు ఉత్తరం రాశామని తెలిపారు. బీఆర్ఎస్‌కు పీపీటీ అవకాశం కల్పిస్తే సభకు వెళ్తామని స్పష్టం చేశారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా అసెంబ్లీలో ఇన్ని అవమానాలు జరగలేదని వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. తెలంగాణ వాదాన్ని కూడా అసెంబ్లీలో గట్టిగా చెప్పామని తెలిపారు. గతంలో శాసనసభకు కాలిన మోటార్లు, ఎండిన వరి పైరులు తీసుకెళ్లామని గుర్తుచేశారు.

# వెనెజులాపై అమెరికా దాడి



మొదటిపేజీ తరువాయి..

శనివారం రాత్రి ఫ్లోరిడాలోని తన మార్-ఎ-లాగో నివాసంలో మీడియా సమావేశం నిర్వహించనున్నట్లు ట్రంప్ ప్రకటించారు. శనివారం తెల్లవారుజామున వెనెజులా రాజధాని కరాకస్ లో భారీ పేలుళ్లు సంభవించాయి. అమెరికా దళాలు ఆ దేశంలోని కీలక సైనిక కేంద్రాలు, ప్రభుత్వ భవనాలపై మెరుపు దాడులు నిర్వహించాయి. ఈ ఆపరేషన్ లో మదురో దంపతులను పట్టుకుని, వారిని విమానంలో వెనెజులా నుంచి తరలించినట్లు ట్రంప్ తన సోషల్ మీడియా ప్లాట్ ఫారమ్ 'ట్రూత్ సోషల్' వేదికగా ధృవీకరించారు. 1989లో పనామా పాలకుడు మాన్యుయెల్ నోరియెగాను అమెరికా బంధించిన తర్వాత, ఒక దేశాధినేతను అమెరికా దళాలు వారి సొంత భూమిపై అరెస్ట్ చేయడం ఇదే మొదటిసారి. చాలా కాలంగా మదురో ప్రభుత్వంపై అమెరికా తీవ్ర అసంతృప్తితో ఉంది. ముఖ్యంగా మదురో డ్రగ్స్ స్మగ్లింగ్ కు పాల్పడుతున్నారని, తన అధికారాన్ని నిలుపుకోవడానికి అక్రమ మార్గాలను అనుసరిస్తున్నారని అమెరికా గతంలోనే అభియోగాలు మోపింది. మదురో పట్టిచ్చిన వారికి ట్రంప్ ప్రభుత్వం గత ఏడాది 50 మిలియన్ డాలర్ల భారీ రివార్డును కూడా ప్రకటించింది. అమెరికా దాడుల నేపథ్యంలో వెనెజులా ప్రభుత్వం దేశంలో జాతీయ ఎమర్జెన్సీని ప్రకటించింది. తమ దేశంపై అమెరికా దురాక్రమణకు పాల్పడుతోందని, సహజ వనరుల కోసమే ఈ దాడులు చేస్తోందని మదురో మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. దాడుల కారణంగా కరాకస్ నగరంలో విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో పాటు ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.

మదురో దంపతులను ఎక్కడికి తరలించారు? వారిపై ఎలాంటి చట్టపరమైన చర్యలు తీసుకోబోతున్నారు? అనే విషయాలను ట్రంప్ ప్రకటించే అవకాశం ఉంది. ఈ పరిణామం అంతర్జాతీయ రాజకీయాల్లో పెను సంచలనంగా మారింది. లాటిన్ అమెరికా దేశాలపై అమెరికా పట్టును పెంచుకోవడానికి ఇది ఒక వ్యూహాత్మక విజయమని కొందరు విశ్లేషిస్తుండగా, ఇతర దేశాల సార్వభౌమాధికారంలో జోక్యం చేసుకోవడంపై విమర్శలు కూడా వస్తున్నాయి. మరోవైపు నిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించడం వెనుక దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న రాజకీయ, ఆర్థిక, దౌత్యపరమైన వివాదాలు ఉన్నాయి. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణ అని అమెరికా వాదిస్తుంటే, మరోవైపు వెనిజులాలోని అపారమైన చమురు నిల్వల కోసమే అగ్రరాజ్యం ఈ కుట్రకు పాల్పడిందనే బలమైన విమర్శలు కూడా ఉన్నాయి. వెనిజులా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా దళాలు బంధించడం వెనుక దశాబ్దాల కాలంగా కొనసాగుతున్న రాజకీయ, ఆర్థిక, దౌత్యపరమైన వివాదాలు ఉన్నాయి. ఒకవైపు ప్రజాస్వామ్య పరిరక్షణ అని అమెరికా వాదిస్తుంటే, మరోవైపు వెనిజులాలోని అపారమైన చమురు నిల్వల కోసమే అగ్రరాజ్యం ఈ కుట్రకు పాల్పడిందనే బలమైన విమర్శలు కూడా ఉన్నాయి. వెనిజులాలో చాలా కాలంగా నికోలస్ మదులో అధికారాన్ని చెలాయిస్తున్నారు. మదురో తన అధికారాన్ని నిలబెట్టుకోవడానికి రాజ్యాంగాన్ని తుంగలో తొక్కి, ఎన్నికల్లో అక్రమాలకు పాల్పడ్డారని అమెరికా ఆరోపిస్తోంది. ప్రతిపక్ష నేతలను జైలులో పెట్టడం, మీడియాను అణచివేయడం వంటి చర్యల ద్వారా వెనిజులాలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారని అమెరికా ఎాదన. మదురోను అధ్యక్షుడిగా గుర్తించడానికి అమెరికా గతంలోనే నిరాకరించింది.

మదురో ప్రభుత్వం అమెరికాలోకి టన్నుల కొద్దీ కొకైన్ ను సరఫరా చేస్తోందని, డ్రగ్ కార్టెల్స్ తో చేతులు కలిపి నార్కో-టెర్రరిజం కు పాల్పడుతోందని అమెరికా న్యాయశాఖ అధికారికంగా అభియోగాలు మోపింది. మదురో తలపై 50 మిలియన్ డాలర్ల రివార్డు ప్రకటించడానికి ఇది ఒక ప్రధాన కారణం. అదే సమయంలో అమెరికాకు బద్ధశత్రువులైన రష్యా, చైనా, మరియు ఇరాన్ లతో మదురో సన్నిహిత సంబంధాలు కలిగి ఉన్నారు. అమెరికా గుమ్మం వద్దే అంటే లాటిన్ అమెరికాలో రష్యా తన ప్రభావాన్ని పెంచుకోవడానికి మదురో సహకరిస్తున్నారని, ఇది తమ జాతీయ భద్రతకు ముప్పు అని అమెరికా భావిస్తోంది. అయితే ట్రంప్ మదురోను టార్గెట్ చేయడం వెనుక అసలు కారణం చమురు అనే విమర్శ అంతర్జాతీయ స్థాయిలో బలంగా వినిపిస్తోంది. దీనికి బలమైన కారణాలు ఉన్నాయి. సౌదీ అరేబియా కంటే ఎక్కువగా ప్రపంచంలోనే అత్యధిక చమురు నిల్వలు ఉన్న దేశం వెనిజులా. ఈ నిల్వలపై పట్టు సాధిస్తే ప్రపంచ ఇంధన మార్కెట్ ను శాసించవచ్చని అమెరికా భావిస్తున్నట్లు విశ్లేషకులు చెబుతుంటారు. గతంలో ప్యాగో చావెజ్, ఆ తర్వాత మదురో అక్కడి చమురు బావులను జాతీయీకరించారు. దీనివల్ల అమెరికాకు చెందిన ఎక్సాన్ మొబిల్ వంటి దిగ్గజ సంస్థలు భారీగా నష్టపోయాయి. అక్కడ తమకు అనుకూలమైన ప్రభుత్వాన్ని కూర్చోబెడితే, మళ్లీ అమెరికా కంపెనీలు వెనిజులా చమురును నియంత్రించవచ్చనే కుట్రతోనే మదురోను బంధించారని అంటున్నారు. అమెరికా విధించిన కఠినమైన ఆర్థిక ఆంక్షల వల్ల వెనిజులా చమురును అమ్ముకోలేక ఆర్థికంగా కుప్పకూలిపోయింది. ప్రజల్లో అసంతృప్తి పెంచి, ప్రభుత్వాన్ని పడగొట్టడానికి అమెరికా ఈ ఆకలి యుద్ధం చేసిందని మానవ హక్కుల సంఘాలు ఆరోపిస్తున్నాయి. అమెరికా ఈ చర్యను ప్రజాస్వామ్య పునరుద్ధరణగా అభివర్ణిస్తుండగా, మదురో మద్దతుదారులు దీనిని ఆయిల్ కోసం ఆక్రమణ అని పిలుస్తున్నారు. ట్రంప్ హయాంలో జరిగిన ఈ మెరుపు దాడి, భవిష్యత్తులో లాటిన్ అమెరికా రాజకీయాలను, ప్రపంచ చమురు ధరలను ఎలా ప్రభావితం చేస్తుందనేది ఇప్పుడు అత్యంత ఆసక్తికరంగా మారింది. ఈ చర్యను రష్యా, ఇరాన్, క్యూబాతో సహా పలు దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఇది వెనెజులా సార్వభౌమాధికారాన్ని, ప్రాదేశిక సమగ్రతను దారుణంగా ఉల్లంఘించడమేనని మండిపడ్డాయి. అమెరికా చర్య తీవ్ర ఆందోళన కలిగిస్తోందని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని రష్యా విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. "ఇలాంటి చర్యలను సమర్థించుకోవడానికి ఉపయోగించే సాకులు నిలకడలేనివి. కేవలం సైద్ధాంతిక శత్రుత్వం వల్లే ఈ దాడి జరిగింది. లాటిన్ అమెరికా శాంతి క్షేత్రంగానే ఉండాలి. వెనెజులా తన భవిష్యత్తును తానే నిర్ణయించుకునే హక్కుకు హామీ ఇవ్వాలి. వెనెజులా ప్రజలకు మా సంఘీభావం ఉంటుంది" అని రష్యా స్పష్టం చేసింది. ఈ అంశంపై తక్షణమే ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి సమావేశం ఏర్పాటు చేయాలన్న వెనెజులా డిమాండ్ కు రష్యా మద్దతు ప్రకటించింది. మరోవైపు, క్యూబా అధ్యక్షుడు మిగ్యూల్ డియాజ్-కెనెల్ ఈ దాడిని 'నేరపూరిత చర్య'గా అభివర్ణించారు. ఇది వెనెజులా ధైర్యవంతులైన ప్రజలపై జరుగుతున్న 'అగ్రరాజ్య ఉగ్రవాదం' అని ఆయన సోషల్ మీడియాలో పేర్కొన్నారు. క్యూబా విదేశాంగ మంత్రి బ్రూనో రోడ్రిగ్జ్ కూడా అమెరికా చర్యను పిరికిపంద చర్యగా ఖండించారు.

## ఉమ్మడి ఎపిలో కూడా ఇలా జరగలేదు

హైదరాబాద్,జనవరి3 (ప్రజాజ్యోతి): ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇన్ని అవమానాలు ఎదుర్కోలేదని మాజీ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. కిరణ్‌కుమార్ రెడ్డి అప్పట్లో స్పీకర్‌గా ఉండే అని.. ఆ తర్వాత మనోహర్ అయ్యారని.. అయినా ఉద్యమ సమయంలో ఇలాంటి అవమానాలు జరగలేదని పేర్కొన్నారు. ఇక్కడ ఉన్న సభ్యులు అందరికీ సమాన హక్కులు ఉంటాయని అప్పటి స్పీకర్ మనోహర్ తమకు సమయం ఇచ్చేదని గుర్తుచేశారు. కానీ నిన్న అసెంబ్లీలో స్పీకర్ తీరు బాధాకరమని అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కూడా ఇలా నిర్బంధం చేయలేదని.. మా గొంతు నొక్కలేదని గంగుల కమలాకర్ అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో కాలిపోయిన మోటార్లు, ఎండిపోయిన పంటలను అసెంబ్లీకి తీసుకొనిపోయామని గుర్తుచేశారు. పక్షపాత వైఖరితో ఉండకండి అని స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు హితవు పలికారు. మీ వ్యవహార శైలిని మార్చుకోవాలని సూచించారు. ముఖ్యమంత్రికి ఎలాంటి హక్కు ఉంటుందో అందే అందరు సభ్యులకు ఉంటుందని తెలిపారు. మా హక్కుల కోసమే మాట్లాడామని చెప్పారు. నిన్న అసెంబ్లీలో గిల్లికజ్జాలు పెట్టుకోవాలని సీఎం రేవంత్ రెడ్డి చూశాడని గంగుల కమలాకర్ అన్నారు. మమ్మల్ని తిట్టేందుకే సభకు వచ్చాడని, కడుపునిండా తిట్టి వెళ్లాడని విమర్శించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ముఖ్యమంత్రి రెండు గంటలు మాట్లాడతాడా అని ప్రశ్నించారు. అసెంబ్లీలో ఎజెండా కూడా పొద్దున రెండుగంటలకు ఇస్తారా అని మండిపడ్డారు. ఉపాధి హామీ పథకంపై మాట్లాడటానికి నేను, జగదీశ్ రెడ్డి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రిని విమర్శిస్తే మైక్ ఇవ్వమని చెప్పడమేంటని స్పీకర్‌పై గంగుల కమలాకర్ మండిపడ్డారు.

## ఛత్తీస్‌గడ్‌లో మరో భారీ ఎన్‌కౌంటర్

మొదటిపేజీ తరువాయి..

ఆయుధాలను భద్రతా బలగాలు స్వాధీనం చేసుకున్నాయి. మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మృతి చెందారు. మావోయిస్టుల ఏరివేతలో భాగంగా కిష్టారం పోలీసు స్టేషన్ పరిధిలో శుక్రవారం సాయంత్రం సుక్మా జిల్లా రిజర్వ్ గార్డ్ సెర్చ్ ఆపరేషన్‌ను ప్రారంభించింది. ఈ క్రమంలో పామ్లూరు గ్రామం సమీపంలో ఇరువర్గాల మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఘటనలో మొత్తం 12 మంది మావోయిస్టులు ప్రాణాలు కోల్పోగా.. మంగడు మినహా మిగతా వారి వివరాలు వెల్లడికావాల్సి ఉంది. మరోవైపు.. బీజాపుర్ జిల్లాలో జరిగిన మరో ఎన్‌కౌంటర్‌లో ఇద్దరు మావోయిస్టులు చనిపోయారు. ఈ ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని అధికారులు వెల్లడించారు. కాగా.. గత ఏడాది జరిగిన వేర్వేరు ఎన్‌కౌంటర్లలో 285 మందికిపైగా మావోయిస్టులు మృతి చెందారు ఛత్తీస్‌గఢ్‌లో శనివారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో 12 మంది నక్సల్స్ మృతి చెందినట్టు తెలుస్తోంది. సుక్మా జిల్లాలో తెల్లవారుజామున ఈ ఎన్‌కౌంటర్ జరిగింది. ఆ



ప్రాంతంలో భద్రతా దళాలు భారీ స్థాయిలో ఆయుధాలను కూడా స్వాధీనం చేసుకున్నాయి. నక్సలైట్ల సంచారం ఉన్నట్టు సమాచారం అందడటంతో జిల్లాకు చెందిన రిజర్వ్ గార్డ్ పోలీసుల బృందం ఈ తెల్లవారుజామున రంగంలోకి దిగింది. ఈ క్రమంలోనే నక్సల్స్, పోలీసుల మధ్య ఎదురుకాల్పులు చోటుచేసుకున్నాయి. జాతీయ మీడియా కథనాల ప్రకారం, ప్రస్తుతం ఆ ప్రాంతంలో కాల్పులు కొనసాగుతున్నాయి

## డ్రగ్స్ తీసుకున్న ఎమ్మెల్యే కుమారుడు

మొదటిపేజీ తరువాయి..

సుధీర్‌రెడ్డికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. వెంటనే ఆయనని అరెస్ట్ చేసి, డీ-అడిక్షన్ సెంటర్‌కి తరలించారు. సుధీర్‌రెడ్డితో పాటు మరో వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకున్నారు. ప్రస్తుతం సుధీర్‌రెడ్డిని పోలీసులు విచారిస్తున్నట్లు సమాచారం. ఆయనకు డ్రగ్స్ ఎక్కడి నుంచి వచ్చాయి, ఎవరు సరఫరా చేశారనే కోణంలో పోలీసులు విచారిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసును పోలీసులు సీరియస్‌గా తీసుకొని దర్యాప్తు చేస్తున్నారు. సుధీర్‌రెడ్డి డ్రగ్స్ కేసు ఇప్పుడు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.






Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industria Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967